

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక


17వ వసంతంలోకి దిగ్విజయంగా..


**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :8341110143 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 219 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, నవంబర్, 12 , 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## సమాజాన్ని విభజించేందుకు ప్రతిపక్షాల కుట్ర: మోదీ



**న్యూఢిల్లీ,నవంబర్ 11:** కులం, మతం, భాష, లింగం ప్రాతిపదికన సమాజాన్ని విభజించేందుకు ప్రతిపక్షాలు కుట్ర పన్నుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆగ్రహం వ్యక్తంచేశారు. శ్రీ స్వామినా రాయణ ఆలయం 200వ వార్షికోత్సవం సందర్భంగా గుజరాత్‌లోని వడ్తాల్‌లో నిర్వహించిన సభలో ప్రధాని ప్రసంగించారు. కులగణనను నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న ప్రతిపక్షాలను దుయ్యబడుతూ తమ స్వార్థ ప్రయోజనాల కోసం సమాజాన్ని విభజించాలని చూసే వారి ఆలోచనలను ప్రజలు గుర్తించి, తగిన బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. దేశ వ్యతిరేకులు పన్నే కుట్రలను దేశప్రజలంతా కలసికట్టుగా ఎదుర్కోవాలని మోదీ పిలుపునిచ్చారు. షెడ్యూల్డ్ కులాలు, తెగలు, ఇతర వెనకబ డిన తరగతులు అభివృద్ధి చెందడాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపో తుందని ప్రధాని మోదీ అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఓబీసీ రిజర్వేష న్లను వ్యతిరేకించారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ నేతలు ఓబీసీలలోని కులాలను విభజించడా నికి చూస్తున్నారని మండిపడ్డారు. దేశం వేగంగా అభివృద్ధి చెందడానికి బలమైన, సమర్థులైన, విద్యావంతులైన యువతను తయారు చేయాలని పిలుపునిచ్చారు.

## నా అంత్యక్రియలకు అందరూ రండి

- నా ఫోన్ కాల్ డేటా మాత్రం చూడవద్దు - సూసైడ్ నోట్ లో స్వాతి రాసుకొచ్చిన మాటలివి..
- ఇంతకీ బాసర ట్రిబుల్ ఐటీ లో ఏం జరిగింది..!!?



2లో..

## సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణం

**న్యూఢిల్లీ,నవంబర్ 11:** ఎన్నికల బాండ్లు, అధికరణం 370 తదితర కేసుల్లో కీలక తీర్పులిచ్చిన జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం భారతదేశ 51వ ప్రధాన న్యాయ మూర్తి(సీజేఐ)గా ప్రమాణం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్ర మంలో జస్టిస్ సంజీవ్ ఖన్నాతో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోదీ, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సహా తదితరులు హాజరయ్యారు. సీజేఐగా జస్టిస్ డి.వై.చంద్రచూడ్ పదవీకాలం ఆదివారంతో ముగిసింది. ఆయన స్థానంలో కొత్త సీజేఐ బాధ్యతలు స్వీకరించారు. వచ్చే ఏడాది మే 13 వరకు ఈయన పదవిలో కొనసాగనున్నారు. 2019 జనవరి నుంచి సుప్రీంకోర్టులో న్యాయమూర్తి గా ఉన్న జస్టిస్ సంజీవ్ ఖన్నా ఈ ఆరేళ్లలో 117 తీర్పులు ఇచ్చారు. 456 తీర్పుల్లో సభ్యుడిగా



భాగస్వాములయ్యారు. ఈవీఎంల నిబద్ధతను సమర్థిస్తూ కీల కమైన తీర్పు వెలువరించారపథకం రద్దు, అధికరణం 370 రద్దును సమర్థిస్తూ తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో భాగస్వామిగా ఉన్నారు. మద్యం కుంభకోణంలో దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరుచేశారు.



2లో..

## మైనర్ బాలిక కిడ్నాప్ ఆపై అత్యాచారం

ఇంత జరుగుతున్న పోలీసులు చర్యలు తీసుకోలేదని తల్లిదండ్రుల ఆవేదన

## కాలుష్యాన్ని ఏ మతమూ ప్రోత్సహించదు: సుప్రీం



**న్యూఢిల్లీ,నవంబర్ 11:** బాణసంచా కాల్చడంపై నిషేధం (ఉన్నప్పటికీ.. దీపావళి వేళ దిల్లీలో ప్రజ లు టపాసులు కాల్చడంతో కాలుష్యపొగ కమ్మేసింది. దీనిపై ఇప్పటికే తీవ్రంగా స్పందించిన సుప్రీంకోర్టు తాజాగా మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఏ మతమూ కాలుష్యాన్ని ప్రోత్సహించదని వ్యాఖ్యానించింది. టపాసు లు అమ్మకాలు, వాటిని కాల్చడాన్ని అరికట్టేందుకు దిల్లీ పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించిం ది."కాలుష్యాన్ని సృష్టించే చర్యలను ఏ మతమూ ప్రోత్సహించదు.

## ఫార్మా కంపెనీపై అభిప్రాయ సేకరణ
## వికారాబాద్ కలెక్టర్‌పై దాడి..
### రాళ్లు, కర్రలతో తరిమికొట్టిన ప్రజలు



**వికారాబాద్,నవంబర్ 11:** ఫార్మా పరిశ్రమ ఏర్పాటు కోసం ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన జిల్లా కలెక్టర్, అధికారులకు బాధిత రైతుల నుంచి ప్రతిఘటన ఎదురైంది. కలెక్టర్, అధికారుల కార్లపై రాళ్లు, కర్రలతో దాడి చేశారు. వికారాబాద్ జిల్లా దుద్యాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఫార్మా సంస్థ ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ కోసం దుద్యాల మం డలం లగచర్ల గ్రామానికి చెందిన రైతులతో ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోంది. ఫార్మా సంస్థ ఏర్పాటును రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈక్రమంలో దుద్యాల శివారులో నేడు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కొడంగల్ అర్బన్ డెవల ప్మెంట్ అథారిటీ (కడా) వచ్చారు.

## హిందూ, ముస్లింలు తెలంగాణ సర్కార్‌కు రెండు కళ్లలాంటి వారు : రేవంత్
### దేశంలో ఒకటి మోడీ వర్గం.. రెండోది గాంధీ వర్గం



**హైదరాబాద్,నవంబర్,11,తెలంగాణ పత్రిక** హిందూ, ముస్లింలు తెలంగాణ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో నిర్వహించిన జాతీయ విద్యాదినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పా ల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. దేశంలో ఉన్నవి రెండే పరివార్లు అని.. ఒకటి మోదీ పరివార్ అయితే.. మరొకటి గాంధీ పరివార్ అని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మోదీ పరివార్ ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు పనిచేస్తోందని దుయ్యబట్టిన రేవంత్.. గాంధీ పరివార్ దేశ సమైక్యతకు కృషి చేస్తోందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొచ్చేందుకు మైనార్టీలు కృషి చేశారని కొనియాడారు. ముస్లింలను తాము కేవలం ఓటర్లుగానే చూడటం లేదని, సోదరులు, కుటుంబ సభ్యులుగా భావిస్తున్నా మని తెలిపారు. అందరూ అండగా ఉంటే.. విద్య, వైద్యం, ఉపాధి విషయంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించుకుందామని తెలిపారు. నాడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ ప్రజలకు మెరుగైన విద్యను అందించేందుకు ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొచ్చారని తెలిపారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ఒక్క మైనార్టీ ఎమ్మెల్యేను కూడా గెలిపించుకోలేకపో యినందునే ఒక్క మైనార్టీ నేతకు కూడా మంత్రి పదవి ఇవ్వలేదని సీఎం వివరించారు. కానీ.. షబ్బీర్ అలీని ప్రభుత్వ సలహాదారులుగా, అమీర్ అలీఖాన్ కు ఎమ్మెల్సీ పదవులు ఇవ్వడంతో పాటు కార్పొరేషన్లలోనూ అవకాశాలిచ్చామన్నా రు. వైఎస్సార్ తర్వాత గడిచిన పదేళ్ల కాలంలో ఇప్పటి వరకూ ఎకాంగ్రెస్ పార్టీ దేశంలో మైనార్టీలకు ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా అవకాశం కల్పించిందని తెలిపారు. మైనార్టీలో మోదీ పరివార్‌తో ఉండాలో, గాంధీ పరివార్‌తో నడవాలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. మహా రా ష్ట్రలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకొచ్చేందుకు మైనారిటీలు కృషి చేయాలని సూచించారు.

## బీజేపీకి బీటీమ్ బీఆర్ఎస్..
### - మంత్రి సీతక్క



**హైదరాబాద్,నవంబర్,11,తెలంగాణ పత్రిక :** బీజేపీకి బీ టీంగా బీఆర్ఎస్ పనిచేస్తోందని మంత్రి సీతక్క ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నాటి నుంచి పక్కా ప్రణాళికతో విష ప్రచారం చేస్తుందని ఫైర్అయ్యారు. కేసుల నుంచి తప్పించుకునేం దుకు కాషాయ పార్టీతో అంటకాగుతోంద న్నారు. సెక్రటేరియట్?లో మంత్రి సీతక్క మాట్లాడుతూ 'మహారాష్ట్రలో బీజేపీకి లబ్ధి చేకూర్చేందుకు బీఆర్ఎస్ కుట్ర పూరితంగా వ్యవహరిస్తోంది. పదే పదే తప్పుడు పబ్లిసిటీ చేస్తూ ప్రజా ప్రభుత్వంపై విషం చిమ్ముతోంది. అందులో భాగంగా ఫ్రీ బస్ జర్నీ స్కీంపై దుష్ప్రచారం చేస్తోంది. కోట్లాదిమంది మహిళలకు అన్యాయం చేసేలా కుట్రలుల పన్నుతోంది. పంట రుణమాఫీని చేయని బీఆర్ఎస్ ఇప్పుడు రైతుల ప్రేమ కురిపించడం విడ్డూరంగా ఉంది.

## కులగణన, ధాన్యం సేకరణ పూర్తయ్యాక...
## తెల్లరేషన్ కార్డుల జారీపై నిర్ణయం
### - పౌరసరఫరాల శాఖ మంత్రిఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్,11,తెలంగాణ పత్రిక** లక్షలాది మంది ఎదురు చూస్తున్న కొత్త రేషన్ కార్డు(%చీవష =ఘ్అశీఅ ఝుతీసం%) లపై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కులగణన, ధాన్యం సేకరణ పూర్తయ్యాక తెల్లరేషన్ కార్డుల జారీపై నిర్ణయం తీసుకుంటామన్నారు. తాజాగా ఓ మీడియా చానల్ తో మాట్లాడిన ఉత్తమ్.. గడిచిన 10 ఏళ్ల బీఆర్ఎస్ అనాలోచిత నిర్ణయాల వల్ల సివిల్ సప్లై శాఖ నిర్వీర్యం అయిందని ధ్వజమెత్తారు. మేము అధికారంలోకి వచ్చాక ఈ శాఖలో రూ.55 వేల కోట్ల అప్పుని రూ.11 వేల కోట్లకు తగ్గించామన్నారు. ధాన్యం సేకరణ విషయంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో కాన్ఫరెన్స్ నిర్వహించారని, ప్రతి ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక అధికారులతో పర్యావేక్షన పెట్టామన్నారు. ఏ కొనుగోలు కేంద్రంలోనైనా ధాన్యం సక్రమంగా కొనుగోలు చేయకపోతే వెంటనే తాము జోక్యం చేసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామ న్నారు. బీఆర్ఎస్ పాలనలో రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేశాక రెండు నెలలైనా ధాన్యం డబ్బులు పడలేదన్నారు. ప్రస్తుతం మేము ధాన్యం సేకరించిన రెండు మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామన్నారు. కొన్ని చోట్ల మిల్లర్లు సహాయనిరాకరణ చేస్తున్నారని.. మరి కొన్ని చోట్ల జరుగుతున్న చిన్న చిన్న సంఘటనలపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు.



## ఆరాంఘర్‌లో భారీ అగ్ని ప్రమాదం



**హైదరాబాద్,నవంబర్,11,తెలంగాణ పత్రిక** నగరంలోని ఆరాంఘర్‌లో సోమవారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. మహీంద్రా షోరూమ్ వెనుక ప్రాంతంలో మంటలు చెలరేగాయి. ఆ ప్రాంతంలో దట్టమైన పొగలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది 2 ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలు అదుపు చేస్తున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు సమాచారం. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంఎం పహాడీలోనూ అగ్ని ప్రమాదం సంభవించింది. ఎంఎం పహాడీలోని స్క్రాప్ గోదాంలో మంటలు చెలరేగాయి. మంటలను గమనించిన స్థానికులు అక్కడినుంచి పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని.. 2 ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు.

# నా అంత్యక్రియలకు అందరూ రండి

**- నా ఫోన్ కాల్ డేటా మాత్రం చూడవద్దు - సూసైడ్ నోట్ లో స్వాతి రాసుకొచ్చిన మాటలివి.. - ఇంతకీ బాసర ట్రిబుల్ ఐటీ లో ఏం జరిగింది..!!?**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-11**
**తెలంగాణ పత్రిక : మొదటి పేజీ తరువాయి**

*తెలంగాణలో ఉన్న ఒక్కగానొక్క బాసర ట్రిబుల్ ఐటీ ఎప్పుడు ఏదో ఒక రూపంలో వార్తల్లోకి వస్తూనే ఉంటుంది. తాజాగా ఆదివారం అర్ధరాత్రి బాసర ట్రిబుల్ ఐటీలో పియుసి రెండవ సంవ త్సరం చదువుతున్న స్వాతి ప్రియ (18) ఉ రివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పెద్ద దుమారమే రేపుతోంది. ఆత్మహత్యకి గల కారణాలను తెలుసుకునేందుకు విద్యార్థి సంఘ నాయకులు మరోవైపు ఏబీవీపీ నాయకులు బాసర ట్రిబుల్ ఐటీ ప్రధాన ద్వారం వద్ద ఆందోళన కార్యక్రమం చేయడంతో అక్కడున్న ట్రిబుల్ ఐటీ సెక్యూరిటీ సిబ్బంది వారిపై లాఠీచార్జి చేయడం వల్ల ఏబీవీపీ నాయకుల్లో ఒకరికి గాయాలైనట్లు తెలిసింది. లాఠీఛార్జ్ చేసేంత ఆందోళన అక్కడ ఎందుకు చేయాల్సి వచ్చింది అనే కోణంలో ఆలోచిస్తే అర్ధరాత్రి ఆత్మహత్యకు పాల్పడిన స్వాతి ప్రియ విషయంలో ట్రిబుల్ ఐటీ యాజమాన్యం స్పందించిన తీరు సరిగా లేదని చెబుతున్నారు. మరోవైపు హాస్టల్ గదిలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న స్వాతి ప్రియ మృతదేహాన్ని నిర్మల్ జిల్లా భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఇంతకీ స్వాతి ప్రియ ఆత్మహత్యకి గల కారణాలు ఏమై ఉండవచ్చు అనే కోణంలో ఆలోచిస్తే వ్యక్తిగత కారణాలే అని ట్రిబుల్ ఐటీ యాజమాన్యం చెప్పుకొచ్చింది. ఆ తర్వాత స్వాతి ప్రియా ఆత్మహత్యకు ముందు రాసిన సూసైడ్ నోట్ బయట పెట్టిన యాజమాన్యం అందులో స్వాతి ప్రియ రాసిన 6 పేజీల లేఖను పరిశీలిస్తే నిజంగానే వ్యక్తిగత కారణాలు ఉన్నాయని నమ్మేలా సూసైడ్ నోట్ కనిపించింది.*

**నిజానికి అందులో ఏముంది..!?**

నా చావుకి ఎవరు కారణం కాదంటూ ఆ లేఖ సారాంశం అయినప్పటికీ..తను ఆత్మహత్య చేసుకునే సమయానికి ముందు తను ఆలోచించిన తీరు,తను రాసిన పలు అంశాలను చదువుతుంటే ప్రతి ఒక్కరికి కన్నీళ్లు ఆగలేదు. స్వాతి ప్రియ నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పెర్కిట్ ఏరియకి చెందిన తిరుమల కాలనీకి చెందిన పూరి రవీందర్ ఉజ్వల దంపతుల కూతురు అని తెలుస్తోంది.

**నన్ను క్షమించండి-నా ఫోన్ ని చూడకండి**

స్వాతిప్రియ రాసినసూసైడ్ నోట్‌లో ఈ విధంగా ఉంది. అమ్మ నాన్న నన్ను క్షమించండి ఆత్మహత్య చేసుకునేందుకు భయంగా ఉంది. తమ్ముడిని బాగా చూసుకోండి. బంధువులందరూ అమ్మ నాన్నలతో కలిసి ఉండండి. నా ఆత్మహత్యకు కారకులు ఎవరు కాదు. నా అంత్యక్రియలకు నా స్నేహితులంతా రావాలి.

నా అవయవయాలను ఎవరికైనా దానం చేయండి. నా ఫోన్ లో ఉన్న డాటాని మాత్రం ఎవరు చూడవద్దు. కాల్ లిస్ట్ ఎవరు పరిశీలించకూడదు. అందరూ బాగుండండి. అంటూ 6 పేజీల లేఖను స్వాతి ప్రియ రాసుకొచ్చింది. యాజమాన్యం తీరు ట్రిబుల్ ఐటీలో ఆత్మహత్యలకు అడ్డుకట్ట వేయడం కుదరదా..!?

బాసర ట్రిబుల్ ఐటీ తెలంగాణలో ఉన్న ఏకైక యూనివర్సిటీ అందులో నిత్యం ఏదో ఒక సమస్యతో వార్తల్లోకి వస్తూనే ఉంటుంది సోమవారం మాత్రం స్వాతి ప్రియా ఆత్మహత్యతో మరోమారు ట్రిబుల్ ఐటీ యాజమాన్యం అవలంబిస్తున్న ధోరణికి అద్దం పట్టేలా సాతిప్రియ ఆత్మహత్య కనిపిస్తోంది అనడానికి ఏమాత్రం సందేహం లేదు. ఇంత వ్యక్తిగత కారణాలు ఉన్నప్పటికీ విద్యార్థులను ఎప్పటికప్పుడు వారి చదువులతోపాటు సంరక్షణ సైతం యాజమాన్యం చూసుకోవాల్సిన అంశం. వేల మందితో కూడిన బాసర ట్రిబుల్ ఐటీ లో ఒక్కొక్కరి ఆలోచన ఒక్కోరకంగా ఉన్నప్పటికీ ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయి అనే కోణంలో ఆలోచిస్తే మాత్రం ఈ ప్రశ్నకి సమాధానం ఎవరికీ అంత చిక్కనిదిగా కనిపిస్తోంది. స్వాతి ప్రియ ఆత్మహత్యతో ఈ అకాడమిక్ ఇయర్ లోనే ఐదుకు చేరింది అంతకుమునుపు 35 మంది వరకు ట్రిబుల్ ఐటీ లో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఆత్మహత్యలకు అడ్డుకట్ట వేసేలా యాజమాన్యం తీసుకోవాల్సిన చర్యల్లో ముందు భాగం విద్యార్థులకు చదువుతోపాటు ఎప్పటికప్పుడు వారిని సంరక్షిస్తూనే వారిలో ఆత్మస్థైర్యం నింపేలా కౌన్సిలింగ్ ఇవ్వడం ఇందులో ముఖ్యమైన అంశం అని చెప్పవచ్చు. విద్యార్థుల్లో మేమున్నాం అనే ధైర్యాన్నిచ్చేలా కౌన్సిలింగ్ లు చేస్తున్నట్లు ఎక్కడ కనిపించకపోగా అంత పెద్ద ట్రిబుల్ ఐటీ లో విద్యార్థులకి రక్షణ కల్పించే దిశగా మరి కాస్త ముందడుగు వేయాల్సిన పరిస్థితి ఎంతైనా ఉంది అందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఆలోచిస్తే తప్పకుండా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని పలువురు సామాజిక మాధ్యమాలలో మాట్లాడుకుంటున్నారు.

**ప్రైవేట్ సెక్యూరిటీ లాఠీ చార్జ్ ఎలా చేస్తారు: ఏబీవీపీ**

ట్రిబుల్ ఐటీ లో జరుగుతున్న అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు పలు విద్యార్థి సంఘాలతో పాటు ఏబీవీపీ నాయకులు సైతం ముందున్నారని చెబుతున్నారు ఇందులో భాగంగా స్వాతి ప్రియ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలియగానే బాసర ట్రిబుల్ ఐటీ ప్రధాన ద్వారం ముందు ఆందోళన కార్యక్రమం చేస్తున్న సమయంలో సెక్యూరిటీ ఏబీవీపీ నాయకులపై లాఠీ ఛార్జ్ చేయడంతో ఒకరు తీవ్రంగా గాయాల పాలయ్యారు. దీంతో సామాజిక మాధ్యమాలలో పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ పలువురు సోషల్ మీడియాలో మెసేజ్లు చేస్తున్నప్పుడు నిర్మల్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారి జానకి షర్మిల తప్పకుండా అలాంటి వారిపై కేసు నమోదు చేస్తామని అందుకు అందరూ సహకరించవలసిందిగా కోరుతున్నామని సోషల్ మీడియాలో మెసేజ్







చేశారు దీంతో అలా ఎలాప్రైవేట్ వ్యక్తులు లాఠీఛార్జ్‌చేస్తారు అనే ప్రశ్నకిజిల్లా ఎస్పీ బదులిస్తూ ఫిర్యాదు చేయండి తప్పకుండా కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

మొత్తానికి సోమవారం స్వాతి ప్రియఆత్మహత్య ఘటన అటు నిజామాబాద్ జిల్లా నిర్మల్ జిల్లాల ప్రజలను కలిసి వేసేలా సంఘటన జరిగింది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

## భారతీయ జనతా పార్టీ సభ్యత్వం నమోదును విజయవంతం చేయాలి

**- కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు**





**గంగాధర టౌన్, నవంబర్ 11 (తెలంగాణ పత్రిక) :**గంగాధర మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వం కొరకు సోమవారం గంగాధర గ్రామంలో బోయిన్పల్లి ప్రవీణ్ రావు మండల బిజెపి నాయకులు, కార్యకర్తల తో కలసి పర్యటించారు. ప్రజలకు,మహిళలకు యువకులకు, నరేంద్ర మోడీ దేశంలో చేపడుతున్న అనేక కార్యక్రమాలపై వివరిస్తూ బిజెపి పార్టీ సభ్యత నమోదు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా బోయిన్పల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు మహిళలకు, రైతులకు, యువకులకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టడం జరిగిందనిరాబోవు రోజులలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడమే కాకుండా ప్రపంచంలో మూడో స్థానంలో దేశాన్ని నిలపడం కోసం భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని అందుకోసం తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వంలో అందరూ భాగస్వాములై రాబోవు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బిజెపి కోశాధికారి వైద రామానుజన్,మండల బిజెపి అధ్యక్షులు కోల అశోక్, దళిత మూర్చ మండల అధ్యక్షులు తాళ్ల రాజశేఖర్, గంగాధర మండల యువమోర్చా అధ్యక్షులు దయ్యాల ప్రణయ్, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కట్ల శ్రీనివాస్ కట్ల వెంకటేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

**ఆర్ డి ఎం ఏ లో ఫిర్యాదు చేసిన ఎం సి పి ఐ యు నాయకుడు బస్సులేటి వెంకటేష్**




**బెల్లంపల్లి నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)**బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వరంగల్ ఆర్ డి ఎం ఏ లో ఎం సి పి ఐ యు. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పస్సులేటి వెంకటేష్ వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ. అక్రమ నిర్మాణాలపై స్థానిక ఆర్డీవో, తహసిల్దార్, మునిసిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా కూడా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. అక్రమ నిర్మాణాలు వాటికి సహకరించిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. బీదవాడు చిన్న షెడ్డు వేసుకుంటే కుల కొట్టే అధికారులు డబ్బులు ఉన్నవారికి సహకరించడం ఏంటి అని ప్రశ్నించారు బెల్లంపల్లిలో భవన నిర్మాణం చేసుకునేవారు వరంగల్ ఆర్ డి ఎం ఎ నుండి పర్మిషన్ తెచ్చుకున్నాం అనడం చాలా విడ్డూరంగా ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ కట్టడాలను అరికట్టాలని ఎం సి పి ఐ యు పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని వారు తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అబుల్ కలాం ఆజాద్ జయంతి



**జాతీయ విద్యా దినోత్సవం మైనార్టీ వెల్ఫేర్ డే నిర్వహణ ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ నేతృత్వంలో, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అధికారిక కార్యక్రమం**

**బెల్లంపల్లి, నవంబర్ 11 తెలంగాణ పత్రిక** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏటా జాతీయ స్థాయిలో నిర్వహించే విద్యా దినోత్సవాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విధంగా మైనార్టీ వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. స్ఫూర్తిగా తీసుకోవాలిఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ మాట్లాడుతూ, స్వతంత్ర భారతదేశ అభివృద్ధికి తొలి అడుగులు వేయించిన ఘనత అబ్దుల్ కలాం ఆజాద్ కి దక్కుతుందని తెలిపారు. ఇలాంటి మహనీయుల స్ఫూర్తిగా ప్రతి ఒక్కరు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్, మేడ తిరుపతి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు ఎం ఏ రేష్మ, గజెల్లి మోహన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక కిడ్నాప్... ఆపై అత్యాచారం...

**ఇంత జరుగుతున్న పోలీసులు చర్యలు తీసుకోలేదని తల్లిదండ్రుల ఆవేదన**



**మొదటి పేజీ తరువాయి**
**నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-11-తెలంగాణ పత్రిక:**

నిర్మల్ జిల్లాబాసర మండలంలోని ఓ గ్రామంలో మైనర్ బాలికను మాయమాటలు చెప్పి పలుమార్లు అత్యాచారం చేసిన ఘటనలో నాలుగవ నెలలోనే ఆ వ్యక్తిపై స్థానిక బాసర పోలీస్ స్టేషన్ లో ఎఫ్.ఐ.ఆర్ నమోదైనట్లు తల్లిదండ్రులు చెబుతున్నారు. అప్పుడు కేసు నమోదు అయినప్పటికీ అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని దాంతో మళ్లీ ఈనెల నవంబర్ 6వతేదీన అదే ఆ అమ్మాయిని మాయ మాటలు చెప్పి ఎక్కడికో తీసుకెళ్లినట్లు తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఆరవ తేదీ నుండి నేటి వరకు తమ కూతురి ఆచూకీ తెలియడం లేదని నిర్మల్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారికి ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే బాసర మండలం ఓనీ గ్రామానికి చెందిన కదం ఆనంద్ రావు పాటిల్ 38 సం. అనే వ్యక్తికి పెళ్ళై భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నప్పటికీ అదే గ్రామానికి చెందిన 14 సంవత్సరాల మైనర్ బాలికను మాయమాటలు చెప్పి గతంలో పలుమార్లు బయటకు తీసుకెళ్లి అత్యాచారానికి ఒడిగట్టాడని ఇదే విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఎలాంటి శిక్ష లేకుండానే ఆ వ్యక్తి బయట తిరగడం మళ్లీ ఈనెల ఆరవ తేదీన అదే అమ్మాయిని రాత్రికి రాత్రే బలవంతంగా కిడ్నాప్ చేసి ఎక్కడికి తీసుకువెళ్లాడో తెలియడం లేదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తూ సోమవారం నిర్మల్ పట్టణంలోని పోలీస్ ఉన్నతాధికారి కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు చెబుతున్నారు. గతంలోనే తమ కూతురిని ఇలాగే మాయమాటలు చెప్పి అజాయిత్యానికి ఒడిగట్టిన విషయంలో బాసర పోలీస్ స్టేషన్లు తాము ఫిర్యాదు చేశామని అయినా అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మళ్లీ ఈనెల6వ తేదీన తమ కూతురిని తీసుకెళ్లాడు అం టూ తల్లిదండ్రులు మీడియాతో విలపిస్తూ మాట్లాడిన మాటలు ఇవి. అప్పుడేఆవ్యక్తిపై చర్యలు తీసుకొనిఉండి ఉంటే ఈరోజు తమ కూతురిని కాపాడుకునే వాళ్ళమని తల్లిదండ్రులు విలపిస్తున్నారు. కదం ఆనంద్ రావు పటేల్‌కిఅదే గ్రామా నికి చెందిన జగదీష్ పటేల్ సహకరించడంతో పాటు ఈ పద్ధతి బాగోలేదని తాము ఎన్నిసార్లు చెప్పినప్పటికీ పది లక్షలు ఇస్తాం ఈ విషయాన్నిఎవరికీ చెప్పొద్దు, ఎలాంటి కేసులకి వెళ్లొద్దు అంటూ బెదిరిస్తున్నారని తెలిపారు. ఇది అంశాన్ని ఫిర్యాదు పత్రంలో పొందుపరుస్తూ జిల్లా పోలీసు ఉన్నతాధికారి కి అందించినట్లు చెబుతున్నారు

ఇన్ని రోజులుగడుస్తున్న ప్పటికీ తమ కూతురు జాడ కనిపించకపోగా అసలుఏమైందో అనే అనుమానం వస్తుందని వెంటనేస్పందించి తమ కున్యాయంచేయాల్సిందిగా కోరుతూ ఘటనకుపాల్పడిన వ్యక్తిపై ఆయనకు సహకరించిన జగదీష్ పటేల్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు పత్రం ద్వారా సమాచారాన్ని పోలీసు ఉన్నతాధికారి కార్యాలయంలో అందజేసినట్లు తల్లిదండ్రులు తెలిపారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు 10 వేలు అమలు చేయాలి



**తెలంగాణ పత్రిక కోటగిరి. నవంబర్ 11**కోటగిరి మండల కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు మండల స్థాయి సమావేశం నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కాంబ్లే గంగాధర్ కు కార్మికుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయలు అమలు చేస్తామని ఇన్సూరెన్స్ ఈఎస్ఐ సౌకర్యాలను కల్పిస్తామని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడానికి మెనూ చార్జీలు పెంచుతామని ఎన్నికల సందర్భంగా హామీలు అధికారంలో వచ్చి సంవత్సరం అవుతున్నా నేటికీ ఆలోచన చేయకపోవడం విడ్డూరమన్నారు.

డిసెంబర్లో జరిగే రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర ప్రభుత్వ విధానాల పైన కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్య పోరాట కార్యక్రమానికి రూపకల్పన చేయటం జరుగుతుందన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయ భూమి సంతకే చెందాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత

**-ఆలయ పరిరక్షణ సమితి సభ్యులు తదితరులు**





**పెబ్బేరు, నవంబర్ 11( తెలంగాణ పత్రిక)**పెబ్బేరు మున్సిపల్ పట్టణ కేంద్రంలో గత కొంతకాలంగా,సంత గురించి జరుగుతున్న సమస్య ఆలయ భూమినిసోమవారం రోజు, సంత నుంచి ఉపాధి కోల్పోవడం,చిన్న పెద్ద వ్యాపారస్తులు నష్టపోవడం కాక తెలుగు రాష్ట్రాల నుంచి ,ఇతర రాష్ట్రాల వారు వ్యాపారస్తులు ఎగుమతులు దిగుమతులు చేసుకోవడంతో పేరెన్నికైనా, పెబ్బేరు శనివారం సంతను కాపాడుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు వ్యాపారస్తులుఅందరూ కలిసి, తహసిల్దార్ లక్ష్మికి వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం వేణుగోపాలస్వామి ఆలయ పరిరక్షణ సమితి సభ్యులు ,ఆలయ భూమి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల గుండా, రోడ్లపై బైక్ ర్యాలీ నిర్వహించారు.

తెలంగాణ పత్రిక

|| సంపాదకీయం ||

## కార్మిక హక్కుల కోసం...

కేంద్రంలో బిజెపి తిరిగి అధికారం చేపట్టింది. అయితే ఇది సంకీర్ణ ప్రభుత్వమని మరువకూడదు. పార్లమెంట్ ప్రథమ సమావేశాలు ముగిశాయి. కేంద్ర క్యాబినెట్ తయారు చేసిన రాష్ట్రపతి ప్రసంగం, చర్చ జరిగాయి. ఉత్తర భారతదేశంలో కార్మిక-కర్షక పోరాటాల ఫలితంగా బిజెపికి లోక్‌సభలో 63 స్థానాలు తగ్గాయి. అయోధ్య రామ మందిరం ఉన్న పార్లమెంట్ నియోజకవర్గం 'ఫైజాబాద్'లో బిజెపి ఓటమి ప్రతిపక్షాలకు నైతిక విజయం. ఎన్నికల తంతు ఏకపక్షంగా సాగింది. పెట్టుబడిదార్లు ఎన్నికల బాండ్ల పేరుతో బిజెపికి రూ. వేల కోట్లు సమర్పిం చారు. ప్రతిపక్షాల కంటే బిజెపి అనేక రెట్లు ఎక్కువగా డబ్బు ఖర్చు చేసింది. మోడీతో సహా ఎన్నికల్లో విద్వేష ప్రసంగాలు చేసిన బిజెపి నాయకులను ఎన్నికల కమిషన్ అదుపులో పెట్టలేదు. ప్రధాన మీడియా బిజెపికి బాకాగా మారింది. ఈ ఆటంకాలు లేకుంటే బిజెపి గ్యారెంటీగా ప్రతిపక్షంలో ఉండేది. ఏమైనా ఈ ఎన్నికల్లో బిజెపి బలం తగ్గింది. ప్రతిపక్షాల బలం పెరిగింది. బలహీనమైన బిజెపిని ఢకొట్టడానికి ఇది సరైన సమయం. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్ర క్యాబినెట్ మంత్రి కిషన్‌రెడ్డి సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఇప్పుడే లేదని చెప్పడం అంటే తర్వాత తప్పదని అర్థం కాదా? సింగరేణి బొగ్గు గనుల వేలం పాటకు వ్యతిరేకంగా తెలంగాణలో బిజెపి తప్ప మిగిలిన పార్టీలన్నీ పోరాటంలో ఉన్నాయి. జులై 10వ తేదీన దేశవ్యాప్తంగా డిమాండ్స్ డే జరపాలని సిఐటియు పిలుపునిచ్చింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యావత్తు కార్మికవర్గానికి వర్తించే కార్మిక చట్టాలను నాలుగు లేబర్‌కోడ్‌లుగా మార్చింది. సంఘాలు పెట్టకుండా, సమ్మెలు చేయకుండా కార్మికులను బానిసలుగా మార్చి పనులు చేయించాలని లేబర్‌కోడ్‌లు తెచ్చింది. లేబర్‌కోడ్‌లు అమలు చేయాలని ఉత్తర్వులివ్వడానికి ఇప్పటి వరకూ భయపడింది. మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ఉత్తర్వులు ఇవ్వడానికి దస్త్రం దులిపింది. స్కీం వర్కర్లను%ొ%అంగ న్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులను కార్మికులుగా గుర్తించాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ విధానాలు విరమించాలి. విశాఖ స్టీల్‌ను పూర్తి సామర్థ్యం తో నడపాలి. కనీస వేతనం నెలకు రూ. 26 వేలు ఇవ్వాలి. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలనే డిమాండ్లతో దేశవ్యాప్తంగా ర్యాలీలు, సభలు జరుగుతాయి. కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత కార్మికవర్గం మొదటిసారి తమ గళం విప్పుతున్నది. ఫైజాబాద్‌లో బిజెపి ఓటమి ప్రతిపక్షాలకు నైతిక విజయం. ఎన్నికల తంతు ఏకపక్షంగా సాగింది. పెట్టుబడిదార్లు ఎన్నికల బాండ్ల పేరుతో బిజెపికి రూ. వేల కోట్లు సమర్పించారు. ప్రతిపక్షాల కంటే బిజెపి అనేక రెట్లు ఎక్కువగా డబ్బు ఖర్చు చేసింది. మోడీతో సహా ఎన్నికల్లో విద్వేష ప్రసంగాలు చేసిన బిజెపి నాయకులను ఎన్నికల కమిషన్ అదుపులో పెట్టలేదు. ప్రధాన మీడియా బిజెపికి బాకాగా మారింది. ఈ ఆటంకా లు లేకుంటే బిజెపి గ్యారెంటీగా ప్రతిపక్షంలో ఉండేది. ఏమైనా ఈ ఎన్నికల్లో బిజెపి బలం తగ్గింది. ప్రతిపక్షాల బలం పెరిగింది. బలహీనమైన బిజెపిని ఢకొట్టడానికి ఇది సరైన సమయం. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్ర క్యాబినెట్ మంత్రి కిషన్‌రెడ్డి సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఇప్పుడే లేదని చెప్పడం అంటే తర్వాత తప్పదని అర్థం కాదా? సింగరేణి బొగ్గు గనుల వేలం పాటకు వ్యతిరేకంగా తెలంగాణలో బిజెపి తప్ప మిగిలిన పార్టీలన్నీ పోరాటంలో ఉన్నాయి. జులై 10వ తేదీన దేశవ్యాప్తంగా డిమాండ్స్ డే జరపాలని సిఐటియు పిలుపునిచ్చింది. బిజెపికి ప్రజలు బుద్ధి చెప్పినా చింత చచ్చినా పులుపు చావలేదన్నట్లు వ్యవహరిస్తున్నది. 'చార్ సౌపార్' 400 సీట్లు దాటుతాయని ప్రచారం చేసినా ప్రజా సమస్యలపై కార్మిక, కర్షక పోరాటాలు బిజెపిని ఓడించాయి. అయినా బిజెపికి జ్ఞానోదయం కాలేదు. అన్ని రంగాల్లో తమ పాత విధానాల కొనసాగింపే కన్పిస్తున్నది. కార్పొరేట్లకు అనుకూలత, కార్మిక రైతాంగంపై దాడి కొనసాగిస్తున్నది. గత పదేళ్లలో కార్పొరేట్లకు 17.4 లక్షల కోట్ల రాయితీలు కట్టబెట్టింది. జులై 2024-25 కేంద్ర బడ్జెట్‌లో మరెన్ని రాయితీలు కార్పొరేట్లకు బహుమానంగా ప్రకటిస్తారో చూడాలి. గత పదేళ్లలోనూ బడ్జెట్ ముందు కార్మిక సంఘాలు ఇచ్చిన సూచనలన్నింటిని కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఒక్క సలహాను కూడా వినలేదు. పైగా అధికారంలోకి వచ్చిన వారంలోనే గత నెలలో ప్రావిడెంట్ ఫండ్ చెల్లించని యజమానులకు భారీ రాయితీ ప్రకటించింది. ప్రావిడెంట్ ఫండ్ చెల్లించడంలో 6 మాసాలు జాప్యం చేస్తే ఆ యజమానులపై విధించే 25 శాతం జరిమానాను 5 శాతానికి తగ్గించింది. ఇప్పుడు సకాలంలో చెల్లించే యజమానులు కూడా రాబోయే కాలంలో పి.ఎఫ్ చెల్లించరు. దేశమంతటా పెన్షన్ కోల్పోయిన రిటైర్డ్ కార్మికులు తీవ్రంగా పోరాడుతున్నారు. అలాగే రైతులు గిట్టుబాటు ధర కోసం ఆందోళన చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి సంబంధించి తమ ఎన్నికల ప్రణాళిక 'ప్రజా గళం'లో ప్రకటించినవిగాని, ఇతర బిల్డింగ్, ట్రాన్స్‌పోర్ట్, 50లక్షల మంది కనీస వేతనాలుగాని, కాంట్రాక్టు రెగ్యులరైజేషన్‌గాని ఏ ఒక్క విషయాన్ని నేటికీ ప్రకటించలేదు. 'ప్రజా గళం'లో ప్రకటించిన ఎన్నికల వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని కోరుతున్నాం.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ నవంబర్ 11, తెలంగాణ పత్రిక** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు.హొ సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దహేగాం మండలం దేవాజిగూడెం గ్రామానికి చెందిన సిద్ధం శ్రీహరి తన పేరిట ఉన్న భూమి తన ఆధీనంలో ఉండగా ఆన్ లైన్ లో ఇట్టి భూమిని తనకు విక్రయించిన వారి పేరిట చూపుతోందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దహేగాం మండల కేంద్రానికి చెందిన బక్కయ్య తాను అయినం గ్రామ శివారులో కొనుగోలు చేసి రిజిస్టర్ అయిన భూమిని ఆన్ లైన్ లో నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం అంకుశాపూర్ గ్రామానికి చెందిన హివారే సాయికుమార్ నిరుపేద అయిన తనకు ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉపాధి కల్పించి ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చింతల మానేపల్లి మండలం బాబాసాగర్ గ్రామానికి చెందిన ఖోబ్రగడే గంతిదాస్ మండలంలో నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల జిల్లా తాండూరు మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన దుర్గం శాంత తాను కాగజ్ నగర్ లోని ఈ ఎస్ ఐ ఆసుపత్రిలో గత 10 సంవత్సరాలుగా స్టాఫ్ నర్సుగా పని చేశానని, తనను కారణంగా తొలగించినందున తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కెరమెరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న బి. గోపాల్ తనకు పెండింగ్ వేతనం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చింతల మానేపల్లి మండలం డబ్బా గ్రామానికి చెందిన కావుడే భీమయ్య తన పట్టా భూమిని నిషేధిత జాబితా నుండి తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ, కుల సర్వేలో అధికారులు సమన్వయంతో పని చేసి సర్వే ప్రక్రియకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గురుకులాలను సందర్శించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు మాటలతో ప్రజలను మోసం చేయవద్దు. పాదయాత్ర వద్దు

### మీ యాత్ర చూసి సిగ్గు అనే పదమే సిగ్గు పడుతుంది.

**కోరుట్ల తెలంగాణ పత్రిక ప్రతినిధి, నవంబర్ 11.** ప్రజలు అడుగుతున్న ఎనిమిది ప్రశ్నలకు జవాబు చెప్పి పాదయాత్ర చేయండి 1. కోరుట్ల నియోజకవర్గం లోని ముత్యంపేట చెక్కర ఫ్యాక్టరీ ని మీ తండ్రి దగ్గర ఉండి మూయించి. కోరుట్ల నియోజక వర్గం తో పాటు పాటు మరో నాలుగు నియోజకవర్గ చెరుకు రైతుల జీవితాలతో చెలగాటం ఆడినందుకా ? మూసివేసిన ఫ్యాక్టరీ నీ మళ్ళీ తెరిపిస్తా. లేకపోతె ఫ్యాక్టరీ గేటు కు ఉరి వేసుకుంటా అని రైతులను నమ్మించి ఎన్నికల్లో గెలిచినందుకా ? ?ఫ్యాక్టరీ లో పని చేస్తున్న వేల మంది ని వారి కుంటుంబాలను రోడ్డు పాలు చేసినందుకా? 2. మీ ప్రభుత్వ హయంలో ఏ నియోజకవర్గం లో లేని విధానంతో తాలు. తప్ప. తేమ పేరుతో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద క్వింటాలు కు ఎనిమిది కిలోల దోపిడి చేయించి వరి రైతుల పొట్ట కొట్టి వందల కోట్ల దోపిడి చేయించి నందుకా ? ఆ దోపిడీలో మీ వాటా లేదని ప్రమాణం చేసి పాదయాత్ర చేయండి 3. ? గల్ఫ్ కార్మికులను గోదాములల్లో హమాలీ పని చేసుకోవచ్చు. వరి నాట్లకు కైకిల్ పోవచ్చు గల్ఫ్ కు ఎందుకు పోవుదు అని లక్షల మంది గల్ఫ్ కార్మికులను వారి కుటుంబీకులను అవమానించినందుకా ? లేదా గల్ఫ్ మృతుల కుంటుంబాలకు 5 లక్షల పరిహారం ఇస్తానని ఇవ్వకుండా వారి కుటుంబ సభ్యులను పది సంవత్సరాలు ఏడిపించినందుకా ? ఈ పాదయాత్ర 4 కొండ్రికర్ల వాగు మీద వంతెన కట్టక ముందే నిర్మాణం పూర్తైంది అని ఎన్నికలకు నిస్సిగ్గగ అబద్ధం ఆడి ఓట్లు దండుకున్నఎదుకా. ? అదే వంతెన ఇప్పుడు ముఖ్యమంత్రి దయతో. జువ్వాడి నర్సింగరావు , క్రుషితో పూర్తి కావస్తుందని తెలుసుకోగలరు. 5. ఎన్నికలకు ముందు బడుగుల కోసం. సుదూర ప్రాంతం నుండి కోరుట్ల. మెట్పల్లి కి వచ్చే రైతుల కోసం. సంచార వ్యాపారుల కోసం 5 రూపాయలకే మీ జీవిత కాలం బోజనం పెడుతా అని అన్నం మీద ఒట్టు పెట్టి హామీ ఇచ్చి ఒట్లు వేయించుకొని ఎన్నికల తరువాత నియోజకవర్గ ప్రజలను నిస్సిగ్గగ మోసం చేసినందులకా ఈ పాదయాత్ర. 6. గత తొమ్మిదేండ్ల మీ పాలనలో గ్రామ పంచాయతీలకు నిదులు ఇవ్వక. సర్పంచులను అప్పులపాలు చేసి వారి కుటుంబాలను రోడ్డు పాలు చేసి. సర్పంచుల ఆత్మహత్యలకు కారణమైనందుకా. మూల రాంపూర్ సర్పంచ్ సుంచు సంతోష్ మృతి కి మీరు కాదా. సిగ్గు వదిలి పాత సర్పంచుల బిల్లులు కోసం దర్నాలు చేపిస్తారు. తాజా మాజీ సర్పంచ్ లను క్షమాపనలు కోరి పాదయాత్ర చేయండి. 7. కోరుట్ల పట్టణం లో ఫైర్ స్టేషన్ పెట్టిస్తానని పట్టణ ప్రజలకు హామి ఇచ్చి మోసం చేసినందుకా ఈ పాదయాత్ర అని కోరుట్ల నియోజక వర్గ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మీరు కేవలం మీ ఉనికిని కాపాడుకోవడం కోసమే ఈ పాదయాత్ర చేస్తున్నారనేది నిజం. కోరుట్ల పాత మున్సిపాలిటి ముందు మీరు ప్రారంబించిన అన్నపూర్ణ క్యాంటిన్ నద్ద ముక్కు భూమికి రాసి. కోరుట్ల నియోజకవర్గ ప్రదలకు సమాదానం చెప్పి. ప్రజలను క్షమాపనలు కోరి మీరు ఏ యాత్రలైన చేసుకోమని చెన్నమనేని శ్రీనివాస్ రావు కోరుతున్నారు.



# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలి

### - ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య





**నస్పూర్ నవంబర్ 11 తెలంగాణ పత్రిక:** ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్‌రావు, మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ లతో కలిసి మంచిర్యాల మున్సిపల్ పరిధిలోని 5, 27వ వార్డులలో సర్వే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలో భాగంగా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి అయిందని, ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యుల సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా కుటుంబ సభ్యుల వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్‌లలో పూర్తి స్థాయిలో కుటుంబ సభ్యుల వివరాలు నిర్ణీత నమూనాలో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. సర్వే ముందు రోజు ఏ ప్రాంతంలో సర్వే నిర్వహిస్తున్నారో సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని, ఇంటి యజమానులు అవసరమైన పత్రాలతో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పాత్రికేయులు స్థలాలు ఇవ్వండి

# వినతి పత్రం అందజేశారు



**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 11 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ సబ్ కలెక్టర్కు ప్రెస్ క్లబ్ తరపున సోమవారం పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తి లో ఉన్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం లేదని కలెక్టర్కు వివరించడంతో సానుకూలంగా స్పందించారన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రవీందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి పాండురంగ శర్మ ప్రవీణ్ రెడ్డి కాసిం విట్టల్ తదితరులు పాత్రికేయులు పాల్గొన్నారు.

# జోనల్ స్పోర్ట్స్ మీట్ లో,జాతీయ విద్యా దినోత్సవం

### మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జన్మదిన వేడుకలకు తెలంగాణ రాష్ట్ర సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు



బాన్సువాడ ఆర్ సి నవంబర్ 11 తెలంగాణ పత్రికకామారెడ్డి జిల్లా బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలోని పాఠశాలలను సందర్శించి జోనల్ స్పోర్ట్స్ మీట్ లో మరియు జాతీయ విద్యా దినోత్సవం 2024 సంధర్భంగా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి బోర్లం ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో 10వ జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొని ఆటలను ప్రారంభించారు. అనంతరం బోర్లం మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో జాతీయ విద్యా దినోత్సవం 2024 సంధర్భంగా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో బాన్సువాడ పట్టణ మరియు మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

# మహిళా ఆత్మహత్య



**మంగపేట,నవంబర్11(తెలంగాణ పత్రిక)**ములుగు జిల్లా మంగపేట మండలం కేంద్రంలో పద్మశాలి వాడలో నివాసం ఉంటున్నా బత్తుల ఇంద్ర (48) కుటుంబ ఇబ్బందుల వల్లనా తల్లితో గొడవ పడి మిరప నారుకు వాడుదామని తెచ్చుకున్న గడ్డి మందు తాగి శనివారం ఆత్మ హత్య పాల్పడింది. చికిత్స నిమిత్తం వరంగల్ ఏంజిఏం ఆసుపత్రిలో చికిత్స అందిస్తుండగా సోమవారం మృతి చెందింది అని బంధువులు తెలిపారు బంధువుల పిర్యాదు మేరకు పోలీస్ లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలి



**అల్లాదుర్గం నవంబర్ :11 తెలంగాణ పత్రిక** మండల కేంద్రమైన అల్లాదుర్గంలో సోమవారం సామాజిక, ఆర్థిక ,విద్య, ఉపాధి,సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా అల్లాదుర్గం మండల ప్రత్యేక అధికారి కరుణ, ఎంపీడీవో చంద్రశేఖర్, ముస్లాపూర్ ప్రత్యేక అధికారి కే శంకర్ లు ఇంటింటి సర్వేలో భాగంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి కరుణ మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు సమగ్ర కుటుంబ సర్వే ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ముస్లాపూర్ ప్రత్యేక అధికారి కే శంకర్ మాట్లాడుతూ ఈ కుటుంబ సర్వే వలన నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని అర్హులైన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ప్రజలందరూ సామాజిక కుటుంబ సర్వేకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లా పూర్ సూపర్వైజర్ ఇమ్రాన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ప్రభాకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీ వంశీని కలిసిన గ్రంథాలయ చైర్మన్



సుల్తానాబాద్,నవంబర్-11 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను సోమవారం హైదరాబాదులో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. తన ఎన్నికకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సమస్యలపై అన్నయ్య గౌడ్ ఎంపీకి వివరించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సజ్జద్, సుల్తానాబాద్ మార్కెట్ డైరెక్టర్ కందుల పోశాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 11:**ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.అనంతరం జిల్లా అధికారుల సమ్మిళిత సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లా అధికారులే మండలాల ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తుండడం, అలాగే సంబంధిత ఆర్డీవోలు, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ వారి డివిజన్ల పరిధిలోకి వచ్చే ఫిర్యాదులకు సంబంధించిన పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఆయా మండలాల అధికారులతో ఫిర్యాదుల పరిష్కారంపై తగు చర్య తీసుకునే విధంగా ఎప్పటికప్పుడు సమీక్షించాలని చెప్పారు. ప్రతి అధికారి తన పరిధిలో 2 కి మించి ఫిర్యాదులను పెండింగ్ లో ఉండకుండా చూసుకోవాలన్నారు. నామమాత్రంగా ఫిర్యాదులను తీసుకోవద్దని, తప్పనిసరిగా పరిష్కరించాలని అన్నారు.సామాజిక, ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా ప్రతిరోజు వారికి కేటాయించిన ఇండ్లలో కనీసం 10% ఇండ్లను సర్వే చేయాలని, జిల్లా వ్యాప్తంగా సర్వేను వేగవంతం చేయాలని అన్నారు. అలాగే సర్వే ఫారాలను భద్రపరిచేందుకు ట్రంకు బాక్సులు ఇవ్వనున్నామని, ఎలక్షన్ సామాగ్రి పరిచినట్లుగానే ఈ ఫారాలను భద్రపరచాలని చెప్పారు.గ్రామీణ ప్రాంత ప్రజల జీవనోపాదులు పెంపొందించేందుకు గాను జీవనోపాదులు, అటవీ, చేనేత రంగాల కింద యంత్ర పరికరాల ఏర్పాటుపై దృష్టి సారించాలని, ఎంపీ లాడ్స్, ఇతర పథకాల కింద వీటికి నిధులు వచ్చే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖల అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు.మారుమూల గిరిజన ప్రాంతాలలో సరైన వసతులు లేని నివాస ప్రాంతాలలోని గిరిజనులకు రహదారులు, తాగునీరు ,వైద్యం, ఆరోగ్యం, టెలికామ్, విద్యుత్తు, గృహ నిర్మాణం వంటి కనీస సౌకర్యాలు కల్పించేందుకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన "దర్తి ఆభ జన జాతీయ ఉత్కర్ష అభియాన్" అమలుపై దేవరకొండ, మిర్యాలగూడ వంటి గిరిజన ప్రాంతాలలో అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. ముఖ్యంగా ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 5 ఏళ్లలో 750 గిరిజన తెగలకు సంబంధించిన 5.36 కోట్ల గిరిజనులకు లబ్ధి చేకూరనుందని, 26 రాష్ట్రాలు ,4 కేంద్ర పాలిత ప్రాంతాలలో సుమారు 80వేల కోట్ల రూపాయలతో ఈ పథకాన్ని అమలు చేసే ప్రతిపాదన ఉందని, నల్గొండ జిల్లాలో గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న 52 గ్రామపంచాయతీలలో ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు ఆమె తెలిపారు .అందువల్ల సంబంధిత డివిజన్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెనుకబడిన ప్రాంతాల గిరిజనులకు మేలు చేయాలని



అన్నారు. ఈ పథకం కింద నల్గొండ జిల్లా జాతీయ జాబితాలో చేరేందుకు కృషి చేయాల్సిందిగా ఆమె పిలుపునిచ్చారు. అక్టోబర్ 2 న దేశ ప్రధాని ఈ పథకాన్ని ప్రారంభించారని, అయితే ఈ నెల 15న దేవరకొండ బంజారా భవన్లో ప్రధానమంత్రి ఆన్లైన్ లైవ్ టెలికాస్ట్ ప్రోగ్రాం ఉంటుందని, ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొనే విధంగా చూడాలని అన్నారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 17 ,18 వ తేదీలలో నిర్వహించనున్న గ్రూప్ –3 పరీక్షల నిర్వహణ విషయమై కో–ఆర్డినేషన్ మీటింగ్ తో పాటు, శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, ఇందుకు అధికారులు సంసిద్ధులు కావాలని తెలిపారు.సోమవారం ప్రజావాణికి (54) ఫిర్యాదులు వచ్చాయి.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, ఇతర అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## దామర చెరువులో చేప పిల్లలు విడుదల



**తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్ 11** .కోటగిరి మండల కేంద్రంలోని దామర చెరువులో మత్స్యశాఖ అధికారులు మండల అధికారులు చేప పిల్లలు విడుదల చేశారు. 92వేల 780 పిల్లలను చెరువులో వేయడం జరిగిందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ సభ్యుడు దత్తు స్థానిక నాయకులు బర్ల మధు సాయిలు అధికారులు తహసిల్దార్ గంగాధర్ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## "ఖమ్మం నగరంలో మూడో డివిజన్ కార్పొరేటర్ మల్లీద్ జగన్ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న తంబూరు దయాకర్ రెడ్డి"



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 11):–ఖమ్మం నగర కార్పొరేటర్ మల్లీ జగన్ దశదిన కర్మకు హాజరైన పొంగులేటి ప్రధాన అనుచరులు కొప్పెర ఉపేందర్, ఉమ్మనేని కృష్ణ, కరాటే వేణు, చింతమల గురుమూర్తి, అరవపల్లి శివ, రమేషు మొగిలిచర్ల ,సైదులు ఎయిర్టెల్, నరసింహారావు.

# చదువుకు పేదరికం అడ్డం కాదు..

## - పేదింట్లో విరిసిన విద్యా కుసుమం దొడ్డే శ్రీ కావ్య

**హుజురాబాద్ నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)**చదువుకోవాలనే ఆసక్తి సాధించాలనే పట్టుదల ఉంటే ఎంతటి లక్ష్యాన్ని అయినా సులభంగా సాధించవచ్చని నిరూపించింది గ్రామీణ ప్రాంతానికి చెందిన భావి తరానికి రాబోయే యువ శాస్త్రవేత్త దొడ్డ శ్రీ కావ్య. జమ్మికుంట మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన దొడ్డే కుమారస్వామి కూతురు దొడ్డే శ్రీ కావ్య కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి తాను చేరాలనుకున్న గమ్యానికి అడుగులు ముందుకు వేస్తుంది.గ్రామీణ ప్రాంతాల్లో మట్టి లోని మాణిక్యాలు తయారవుతారనేదానికి ఉదాహరణ అక్షరాలా నిజం చేస్తుంది శ్రీ కావ్య. జమ్మికుంట మండలంలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన దొడ్డ కుమారస్వామి పద్మజల కూతురు శ్రీ కావ్య. చిన్నతనం నుండే శాస్త్రవేత్త కావాలనే పట్టుదలతో జమ్మికుంట పట్టణంలోని ఎస్వీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి చదివి ఇంటర్మీడియట్ విద్యను కరీంనగర్లో పూర్తి చేసుకుంది. ఇంటర్మీడియట్ తదుపరి ఎంసెట్ ద్వారా బీఎస్సీ అగ్రికల్చర్ ను ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీలో పూర్తి చేసుకుంది. అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ఐ సి ఏ ఆర్ ఎంఎస్సీ జెఆర్ఎఫ్ ఆల్ ఇండియా లెవెల్ లో పరీక్ష రాయగా 19వ ర్యాంకు సాధించింది. ప్రస్తుతం హర్యానా రాష్ట్రంలోని కర్నాల్ గల ఐ ఏ ఆర్ ఐ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వెయిటెడ్ బార్లీ రీచార్జ్ సెంటర్ లో ఎంఎస్సీ చదువుతుంది. పేదరికంలో ఉన్నప్పటికీ చిన్నతనం నుండి శాస్త్రవేత్త కావాలనే ఆ అమ్మాయి పట్టుదలకు మొక్కవోని ధైర్యాన్ని అందిస్తూ తల్లిదండ్రులు సహాయ సహకారాలను అందించారు. ఈ సందర్భంగా శ్రీ కావ్య "తెలంగాణ పత్రికతో" మాట్లాడుతూ తాను ఈ స్థాయికి రావడానికి కారణం తన తల్లిదండ్రులేనని వారి ప్రోత్సాహం వల్లనే ఈ స్థాయికి నేను వచ్చానని రానున్న రోజుల్లో ఒక మంచి శాస్త్రవేత్తగా ఎదిగి శాస్త్ర సాంకేతిక నైపుణ్యాన్ని కొత్త తరం వంగడాలను నూతన తరానికి అందించడమే లక్ష్యంగా తన ప్రయోగాలు తన ఆలోచనలు ఉంటాయని పేర్కొంది. అంతేకాకుండా నేటి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఒక గమ్యాన్ని ఏర్పరచుకొని ఆ గమ్యాన్ని చేరుకునే విధంగా పట్టుదలతో కృషి చేయాలని సూచించింది. మనకు ప్రోత్సాహాన్ని అందిస్తున్న తల్లిదండ్రుల పరిస్థితులను గుర్తు పెట్టుకొని మంచి భవిష్యత్తు కొరకు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే అనుకున్న గమ్యాన్ని చేరుకోవచ్చని ఆమె తెలిపారు. శ్రీ కావ్య ను గ్రామస్తులతో పాటు ఎస్వీ స్కూల్ యాజమాన్యం అభినందించింది.



# మానవత్వం చాటుకున్న కేంద్రమంత్రి బండి సంజయ్






**హైదరాబాద్ నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)**హుజురాబాద్ నియోజకవర్గం సింగాపూరం సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురైన యువతి.లారీ కింద ఇరుకున్న మానకొండూర్ మండలం ఖిల్లడ గ్రామానికి చెందిన యువతి దివ్య శ్రీ.ములుగు పర్యటనకు వెళ్తు ప్రమాదాన్ని చూసి తన వాహనాన్ని ఆపిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్.అటువైపు వెళుతున్న లారీలను ఆపి జాకీలు, కత్తెర తెప్పించిన బండి సంజయ్.జుట్టు కత్తిరించి యువతి ప్రాణాలను కాపాడిన స్థానికులు.గాయాలపాలైన యువతిని కరీంనగర్లోని లైఫ్ లైన్ ప్రైవేట్ ఆసుపత్రికి పంపి.. చికిత్సకు అయ్యే ఖర్చును తానే చెల్లిస్తానని ఆసుపత్రి వైద్యులకు ఫోన్ ద్వారా బండి సంజయ్ తెలిపారు.

# విద్యార్థులు క్రీడలతో పాటు చదువులోను రాణించాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ నవంబర్ 11, తెలంగాణ పత్రిక** విద్యార్థులు క్రీడలతో పాటు చదువులోను రాణించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో క్రీడ పోటీలలో గెలిచిన విద్యార్థులకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఏకాగ్రతతో చదువులోను రాణించాలని అన్నారు. ఈ నెల 6, 7, 8 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి గిరిజన సంక్షేమ బాలికల క్రీడా పోటీలలో జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ క్రీడా పాఠశాలకు చెందిన 14–17 సంవత్సరాల వయసు గల విద్యార్థినులు ఓవరాల్ ఛాంపియన్షిప్, కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ లో నిర్వహించిన హ్యాండ్ బాల్ పోటీలు, ఉట్నూర్ లో నిర్వహించిన ఖో ఖో పోటీలలో పాల్గొని బంగారు పథకాలు సాధించారని తెలిపారు. విద్యార్థులు క్రీడలతో పాటు విద్యలో



రాణించాలని, సమాజంలో మంచి గుర్తింపును సాధించుకోవాలని అన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగడంతో పాటు స్నేహభావం పెంపొంది, విద్యలో ఏకాగ్రతతో రాణించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, గిరిజన సంక్షేమ క్రీడాధికారి మీనారెడ్డి, ఎ.సి.డబ్ల్యూ.ఓ. ఉద్ధవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగు, శిక్షకులు విద్యాసాగర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇళ్ళకు మంజూరైన బిల్లుల చెక్కులను పంపిణీ చేసిన పోచారం

**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 11 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని నసురుల్లాబాద్ మండల పరిధిలోని మీర్జాపూర్, సంగెం, బొమ్మందేవ్ పల్లి గ్రామాల డబుల్ బెడ్ రూం ఇళ్ళకు మంజూరైన బిల్లుల చెక్కులను 65 మంది లబ్ధిదారులకు అందజేసిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి లబ్ధిదారులకు బాన్సువాడ పట్టణంలోని పోచారం నివాసం వద్ద పంపిణీ చేశారు.మీర్జాపూర్ గ్రామం 40 మందికి 36,03,948 ,సంగెం గ్రామం 20 మందికి 4,08,000,బొమ్మందేవ్ పల్లి గ్రామం 5 గురికి 14,17,737/–మొత్తం : 54,29,685.ఈ కార్యక్రమంలో



నసురుల్లబాద్ మండల నాయకులు పాల్గొన్నారు

# ఎస్సి వర్గీకరణ విషయంలో కుట్రలు జరుగుతున్నాయి పసిగట్టకపోతే ప్రమాదమే

**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 11 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం మాదిగలు,ఉపకులాల ప్రజలు జరుగుతున్న అన్యాయాన్ని గమనించాలి.న్యాయం కోసం,ముప్పై ఏండ్ల దండోరా పోరాట ఫలితాన్ని పొందడం కోసం,మన జాతి భావితరాల బిడ్డల బతుకు కోసం, భవిష్యత్తు కోసం,మోసం చేస్తున్న పాలకులపై యుద్ధానికి సిద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైంది,



జరుగుతున్న నష్టాన్ని గ్రహించి మేల్కొనండి.. జాతి యావత్తును పోరాటానికి సిద్ధం చేయండి. కుట్రలను,కుతంత్రాలను, కుయుక్తులను తిప్పి కొట్టాలి.. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఉన్నత స్థాయి రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు ప్రకారం రాష్ట్రంలో తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలు చేసుకోవాలి, ఆదిశగా రాజకీయాలకు అతీతంగా జాతి భవిష్యత్తు కోసం జరిపే పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలి.

# డాక్టర్ ముత్యాల వెంకట రెడ్డికి ఘనంగా సన్మానం

**మెట్టుపల్లి, నవంబర్ 11, ( తెలంగాణ పత్రిక. )**మెట్పల్లి పట్టణానికి చెందిన డాక్టర్ ముత్యాల వెంకట రెడ్డి అన్నమయ్య హాస్పిటల్ ఐయం ఏ తెలంగాణ స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యులుగా రెండవసారి గెలుపొందిన సందర్భంగాజగిత్యాల, కోరుట్ల మెట్పల్లిపట్టణాలు చెందిన మార్కెటింగ్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ వెంకట్ రెడ్డి ని కలిసి పూల బోకే అందజేసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది మార్కెటింగ్ సభ్యులకు అండగా నిలవాలని సభ్యులు కోరడంతో తప్పకుండా ఏసమస్య వచ్చిన మార్కెటింగ్ సభ్యులకు అండగా ఉంటానని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్,మోర్తాటి శ్రీనివాస్,ఆరే గణేష్, మహమ్మద్ హుస్సేన్, లకావత్



రాజేందర్ నాయక్, అచ్చ ప్రణయ్, సాయి, కురుమ దేవయ్య, పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

**టేక్మాల్ నవంబర్ 11 తెలంగాణ పత్రిక** అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతి చెందిన ఘటన మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని చెరువు ముందరి తండా గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల చెరువు ముందరి తండాకు చెందిన అనిత అనే 28 సంవత్సరాల మహిళ ఆదివారం ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. అయితే ఇంటి ప్రక్క వారితో గొడవ కారణంగా అనితను కొట్టి చంపారని బంధువులు ఆరోపించారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న అల్లాదుర్గం సీఐ రేణుక, టేక్మాల్ ఎస్సై రాజేష్ తో కలిసి ఘటన స్థలానికి చేరుకుని గ్రామంలో ఎలాంటి వాంఛనీయ సంఘటనలు





గొడవలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి భర్త నార్యనాయక్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# 2024 ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న గాజుల అరుణ

**హుజురాబాద్ నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)**భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 75 సంవత్సరముల ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని హైదరాబాదు, దోమలగూడ లో అంగరంగ వైభవంగా 500 మంది స్కౌట్ సైడ్ గైడ్స్ రాష్ట్రవ్యాప్తంగా ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతంగా ముగించుకున్నారు. ఈ సందర్భంగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కి అనేక సేవలు అందించిన పలువురు ప్రముఖులకి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మరియు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం ఐఏఎస్ చేతుల మీదుగా 2024 ఉత్తమ పురస్కారాలు అందించినారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణమునకు చెందిన గాజుల అరుణ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మరియు



తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం ఐఏఎస్ చేతుల మీదుగా 2024 ఉత్తమ సేవా పురస్కారాన్ని అరుదైన గొప్ప పురస్కారం అందుకున్నందుకు మా తార ఆర్ట్స్ అకాడమీ తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# కట్ట రామేశ్వర ఆలయంలో అన్న ప్రసాదం...

**తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి:** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని కట్ట రామేశ్వర ఆలయంలో కార్తీక మాస రెండవ సందర్భంగా పిట్లం మండల కిసాన్ సేల్ ఉపాధ్యక్షులు ఎనుగండ్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి గంగన్న పంతులు, ఆలయ కమిటీ అధ్యక్షులు కోట పుండరీకం ,ఉపాధ్యక్షులు సంతోష్ రెడ్డి, కోశాధికారి వడ్ల సంగమేశ్వర,ముఖ్య సలహాదారులు లోక సంతోష్, గొల్ల లక్ష్మణ్, శ్రీకాంత్,కొండ ప్రభాకర్ ,విజయ్ భాస్కర్ రెడ్డి సభ్యులు పాల్గొన్నారు



## చీదర శ్రీను జ్ఞాపకార్థంగా వాలీబాల్ కిట్ బహుకరణ



చంద్రుగొండ మండలం నవంబర్ 11 తెలంగాణ పత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామం లోనిచీదర నవీన్ మరియు పవన్ వారి యొక్క నాన్న చీదర శ్రీను గారి జ్ఞాపకర్థంగా బెండాలపాడు యూత్ కు వాలీబాల్ కిట్ లో భాగంగా బాల్ మరియు నెట్ నుబహుకరించడం జరిగినది.

## విద్య ద్వారా పేదరికం నుంచి శాశ్వతంగా విముక్తి

**-అదనపు కలెక్టర్ డి.వేణు**
**- మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-11 (తెలంగాణ పత్రిక): విద్య ద్వారానే పేదరికం నుంచి శాశ్వత విముక్తి లభిస్తుందని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చిన తరువాత మొట్ట మొదటి నెహ్రూ నాయకత్వంలోని క్యాబినెట్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు, ఆయన పుట్టినరోజు సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. హిందీ అరబిక్ బెంగాలీ ఇంగ్లీష్ భాషలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పండితుడని, 11 ఆ సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా పని చేశారని, దేశంలోని అన్ని వర్గాల ప్రజలు చదువుకోవాలని ఆశయంతో కులమత బేధాలు లేకుండా పని చేశారని అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను గుర్తించిన ప్రభుత్వం 1992 లో భారతరత్న అవార్డు అందజేసి గౌరవించిందని అదనపు కలెక్టర్ అన్నారు.పేదరికం విద్యతో మాత్రమే దూరమవుతుందని భావించి ప్రతి పేదవాడికి విద్య అందే దిశగా చర్యలు తీసుకున్నారని అన్నారు. వ్యక్తిగతంగా మతపరమైన సంప్రదాయాలు పాటిస్తూ మనమంతా భారతదేశంలో భాగమని తెలిపారని అన్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీ విద్యపై దృష్టి పెడుతూ గురుకులాలను ఏర్పాటు చేసిందని, ప్రత్యేకంగా మైనారిటీ బాలికల విద్య పై దృష్టి సారించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇక్కడ అన్ని కులాలు వర్గాల వారు కలిసి చదువుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతి

**- నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్**







సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్11:స్వాతంత్ర సమర యోధుడు, భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి కలెక్టర్, అదనపు కలెక్టర్ పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో, దేశ విద్యా వ్యవస్థ నిర్మాణంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేములవాడ, సిరిసిల్ల ఆర్డీవోలు రాజేశ్వర్,వెంకట్ ఉపేందర్ రెడ్డి , మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రాధాభాయ్, ఓఎస్డీ సర్వర్ మియా, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడండి సారూ

**- ధర్మ సమాజ పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఆవునూరి సతీష్.**



సుల్తానాబాద్,నవంబర్-11 (తెలంగాణ పత్రిక): సుల్తానాబాద్ మండలం రామునిపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 288లో గల 20 గుంటల ప్రభుత్వ భూమిని తొగర్రాయి గ్రామానికి చెందిన వ్యక్తి, సుల్తానాబాద్ తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి అండదండలతో కబ్జా చేసి చుట్టూ కంచె వేయించినాడని ఆరోపిస్తూ ధర్మ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఆవునూరి సతీష్, జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు కు కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకుని, ఈ 20 గుంటల ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేసినాడని, దీనిపై విచారణ జరిపి, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి పై చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు.

## రాజన్న ఆలయంలో అభిషేకముల నిలుపుదల

**- ఈనెల 13 నుండి 15 వరకు**



వేములవాడ.. నవంబర్ 11తెలంగాణ పత్రిక తెలంగాణలోనే అతి పెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి ఆలయము నందు కార్తీకమాసం సందర్భముగా శ్రీస్వామివారిని దర్శించుకొనుటకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తున్నారు. ఈనెల 13 నుండి 15 వరకు పర్వదినముల సందర్భముగా దేవస్థానము నందు ప్రత్యేక పూజలు ఉన్నందున గర్భాలయంలో భక్తులచే నిర్వహించు అభిషేకములు నిలుపుదల చేయనైనది. అన్నపూజలు యధావిధిగా జరుపబడునని ఆలయ కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రతి కుటుంబం స్వచ్ఛందంగా వివరాలు తెలపాలి సర్వే ఆధారంగా అర్హులకు సంక్షేమ పథకాలు

**-మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 11. తెలంగాణ పత్రికప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సూచన మేరకు,కామారెడ్డి పట్టణంలోని కొనసాగుతున్న సమగ్రకుటుంబ సర్వేపై ప్రజలు ఎలాంటి అపోహలుపెట్టుకోవద్దని, ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా అన్నారు. ప్రతి ఒక్కరూ సర్వేకు సహకరించివివరాలు చెప్పాలని కోరారు. జిల్లా కేంద్రంలోని చైర్ పర్సన్ నివాసంలో స్థానిక సంస్థల జిల్లా అదనపుకలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,టీపీవో గిరిధర్, ఏఈ శంకర్, ఆరో గోపాల్ రెడ్డి,బృందం సోమవారం సమగ్ర సర్వే నిర్వహించగా, మున్సిపల్ చైర్ పర్సన్ పూర్తి వివరాలు అందజేశారుసర్వే ఫారంపై సంతకం చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ,ఈ సందర్భంగా ఇందు ప్రియా మాట్లాడుతూ..సమగ్ర సర్వేపై కొందరు అపోహలు సృష్టిస్తున్నారనిఅన్నారు. ఈ సర్వే ఆధారంగానే భవిష్యత్అర్హులకు పథకాలు అందుతాయన్నారు. ప్రణాళికబద్ధంగా ఇంటింటి సర్వేను నిర్వహించాలని అధి కారులను ఆదేశించారు. సర్వేలో సూపర్వైజర్లు,ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి లయన్స్ క్లబ్





ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్, అయిత పరంజ్యోతి, విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు నర్సింలు, సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు నాగరాజు, లయన్స్ క్లబ్ చేగుంట అధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి రామచంద్రం, కోశాధికారి సతీష్,

నవంబర్ 11 తెలంగాణ పత్రిక చేగుంట మండల కేంద్రంలో సోమవారం నాడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదానం చేసి ప్రాణదాతలుగా ఉండాలని రక్తదానం చేసినట్లయితే ఒక నిండు ప్రాణాన్ని నిలబెట్టిన వారమవుతామని రక్త దానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి అన్నారు, మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని విశ్రాంతి ఉపాధ్యాయ భవనంలో లైన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో ఆయుష్మాన్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు, రక్తదాన శిబిరాన్ని స్థానిక తహసిల్దార్ నారాయణ సందర్శించారు రక్తదానంలో పాల్గొనే రక్తదానం చేసిన జూకంటి రాజా గౌడ్, ఆయుధ రఘువంశిలకు ఆయన పళ్ళ రసం బిస్కెట్లను అందజేశారు, అనంతరం తహసిల్దార్ నారాయణ, సంఘసేవకులు పరంజ్యోతి మాట్లాడుతూ రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఓ వ్యక్తి ఆపదలో ఉన్నప్పుడు డబ్బు ఇవ్వవచ్చు కానీ అత్యవసర సమయంలో రక్తాన్ని ఇవ్వలేమని ఇలాంటి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తే బ్లడ్ బ్యాంక్ ద్వారా రక్తాన్ని అందించే అవకాశం ఉంటుందని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషకరమని వారు అన్నారు, ఇలాంటి కార్యక్రమాలలో యువకులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నారాయణ, రెవెన్యూ

## విలాసాగర్ గ్రామపంచాయతీ లో సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్ర పటాల బహుకరణ



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 11) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామ పంచాయితీ కార్యాలయం లో సోమవారం యూత్ కాంగ్రెస్ నాయకుడు ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, చిత్రపటాలను బహుకరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతు రుణమాఫీ 6 గ్యారెంటీల హామీలను అమలు పరిచారన్నారు,రాష్ట్రాభివృద్ధి ప్రదాతలైన నేతల ఫోటోలను గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సీ మార్కెట్ డైరెక్టర్ కల్లిపెల్లి సతీష్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాగరం కనకయ్య,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జూలపెల్లి సంపత్ రావ్,ఎండీ హుస్సేన్,మ్యాకాల రాజు,పొత్తూరి సుభాష్, దుమాల వెంకటేష్,ద్యావ అజయ్,వెంకటేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## బీద కుటుంబంకు అండగా గామ ఫౌండేషన్



గంగాధర తెలంగాణ పత్రిక అక్టోబర్ 11: కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం నారాయణపూర్ గ్రామంలో ఆహార భద్రత లో భాగంగా గామ ఫౌండేషన్ వారు అందిస్తున్న నిత్యవసర సరుకుల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు పాల్గొని గామ ఫౌండేషన్ వాళ్లు అందిస్తున్న నిత్యవసర సరుకులు పేద ప్రజలకి అందించడం ఆనందదాయకం అని ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న చొప్పదండి నియోజకవర్గం గామ ఫౌండేషన్ సెక్రటరీ పొత్తూరు సురేష్ ఉపాధ్యక్షులు గజ్జల సతీష్ గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వం జనగణన తోపాటు సమగ్ర కుల గనణ నిర్వహించాలి

**- బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ,దండి వెంకట్ డిమాండ్**




కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 11. తెలంగాణ పత్రిక కేంద్ర బిజెపి ప్రభుత్వం 2025లో నిర్వహించే జనగణన తోపాటు"సమగ్ర కుల గనణ" నిర్వహించి జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు అమలు చేయాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బి ఎల్ పి వర్కింగ్ ప్రెసిడెంట్ సోమవారం కామారెడ్డి,బిఎల్ టీయూ, ఆఫీసు లో,బహుజన -లెఫ్ట్ పార్టీ,(బిఎల్ పి )జిల్లా పార్టీ జిల్లా కమిటి సమావేశం,సందర్భంగా,విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న "సమగ్ర కుల గనణ"లో బిసి కులాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సిద్ధి రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గనణలో బిసి కులాల ప్రజలు తమ తమ కులాల జనాభా లెక్కల వివరాలను ఇంటింటికీ వచ్చు ఎన్యుమరేటర్లకు ఇవ్వాలని కోరారు.ఎస్సీ, ఎస్టీల జనాభా లెక్కలను ఎప్పటికప్పుడు తీయడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న బడ్జెట్ లలో నిధుల కేటాయింపులు జరుగుతున్నాయనన్నారు.. సమగ్ర కుల గనణ జరిగితేనే బిసి కులాల జనాభా లెక్కల వివరాలను బట్టి బిసి కులాల ఆర్థిక, సామాజిక అంతరాలపై రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన ఉంటుందని చెప్పారు.ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తే కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా బిసి కులాలు తమ జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్ పి, రాష్ట్ర కమిటి సభ్యులు ఎం.అంజనేయులు, సయ్యద్,గంగా మణి,కామారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ,గంగాధర్, శంతా బాయి,బాల్ కిషన్,లక్ష్మి, కిష్టమ్మ, తదితరులు ఉన్నారు...

## ఇంటింటి సమగ్ర సర్వే పక్కాగా, ఏ ఒక్క ఇళ్లు కూడా తప్పకుండా పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 11. తెలంగాణ పత్రికసోమవారం పట్టణంలోని వార్డ్ నెంబర్ 44 ముష్రంభాగ్ ( స్టేషన్ రోడ్డు) లోని సమగ్ర సర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే లను ప్రభుత్వం జారీచేసిన ప్రశ్నావళి మేరకు మొత్తం సమాచారాన్ని ఆయా కుటుంబాల్లోని ప్రతీ వ్యక్తి సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. ఎన్యుమరేటర్ లు పక్కగా నిర్వహించాలని, ఎలాంటి తప్పులులేకుండా సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. ప్రతీ ఎన్యూమరేటర్ రోజుకు 15 నుండి 20 ఇళ్లల్లో సమాచారాన్ని సేకరించి విధంగా వేగవంతంగా నిర్వహించాలని తెలిపారు. సూపర్వైజర్ లు ఎన్యుమరేటర్ లకు తగు సలహాలు, సూచనలు, సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్ జనార్ధన్, ఇన్చార్జి మున్సిపల్ కమీషనర్ వేణు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చర్యలు చేపట్టాలి



**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 11. తెలంగాణ పత్రిక సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారు నుండి పలు సమస్యల పై దరఖాస్తులు స్వీకరించారు. భూ సంబంధ మైన అర్జీలు, ఋణాలు మంజూరు, వ్యక్తిగత సమస్యల పై అర్జీలను స్వీకరించి, వాటి పరిష్కారానికై సంబంధిత అధికారులకు అందజేశారు. ఆయా అర్జీలను పరిశీలించి అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ రోజు (69) అర్జీలను స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



రాయికల్ నవంబర్ 11(తెలంగాణ ప్రతిక): రాయికల్ మండలములోని ఆలూరు గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారా అని కలెక్టర్ స్వయంగా సర్వే ప్రశ్నపత్యాన్ని వివరాలను నమోదు చేశారు . అయిన ప్రతి ఇంటి గోడ పైన ఖచ్చితంగా స్టిక్కర్ అంటించాలని తెలిపారు. పత్రంలో ఉన్న ప్రశ్నలను సరిగ్గా నింపుతున్నారా లేదా అని ఫామ్ ను తీసుకొని కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ఇంటిలోని మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఓపికతో ప్రతి కుటుంబం నుండి స్పష్టత కలిగిన సమాధానాలను సేకరించాలని, సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని వారికి అర్థం అయ్యే విధంగా తెలియజేయాలని సూచించారు. నింపిన షెడ్యూల్ ఫారంలోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో,ఆర్డీవో మధు సుధన్, డిఆర్డిఓ , రఘు వరుణ్,తహసిల్దారర్ ఖయ్యూం ,ఎంపీవో సుష్మా ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



**- కలాం కృషితోనే విద్య వ్యవస్థ ప్రతిష్టం...ఆర్డిఓ అశోక్ రెడ్డి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 11:భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యారంగానికి చేసిన సేవలు మరువలేనివని నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి అన్నారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం ఎస్ ఎల్ బి సి లో ఉన్న తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో ఏర్పాటుచేసిన "అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ దినోత్సవానికి"ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసిన అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ.... మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ప్రభుత్వము ప్రతి సంవత్సరం నవంబర్ 11న "మైనార్టీ సంక్షేమ దినోత్సవంగా నిర్వహిస్తున్నదని అన్నారు.దేశంలో విద్యా వ్యవస్థ పటిష్ఠతకు ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు తదితరులు హాజరయ్యారు.

# అసమానతలను తొలగించడమే సర్వే లక్ష్యం: మంత్రి పొన్నం



వేములవాడ, తెలంగాణ పత్రిక నవంబర్ 11: సమాజంలోని అసమానతలను తొలగించి, అందరికీ సమాన న్యాయం చేయాలనే లక్ష్యంతోనే సర్వే జరుగుతుంది అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ప్రకారం రాష్ట్రంలో సమగ్ర కుటుంబ ఆర్థిక, సామాజిక సర్వే చేస్తున్నాం తప్పితే ఎలాంటి స్వార్థ ప్రయోజనాల కోసం కాదని తెలిపారు. సోమవారం ఉదయం ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మాజీ మంత్రి కనుమూరి బాపిరాజులతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని కోడేను కట్టేసి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు.బీఆర్ఎస్ పార్టీ బీసీ రిజర్వేషన్లకు దెబ్బ కొట్టిందని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బీసీ కమిషన్ వేసిన లెక్కలు తేల్చిన అనంతరమే ఎన్నికలు నిర్వహించాల్సి ఉందని, స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదాకు ఇదే ప్రధాన కారణమని అన్నారు. బీసీలకు సంబంధించిన సమాచారం సేకరణ చేయాలని, ఒకవేళ అలా చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్క శాతం రిజర్వేషన్లు ఉండే అవకాశం లేదని, కేటీఆర్ కు చట్టం తెలియడం లేదని సుప్రీంకోర్టు తీర్పు తో సహా అన్ని పంపిస్తా చదువుకోవాలని కేటీఆర్ మీ హితవు పలికారు. మాజీ ముఖ్యమంత్రి కొడుకుగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కనీస అవగాహనతోనైనా కేటీఆర్ మాట్లాడాలని, ఈ సర్వే ఎన్నికలు, ఓట్ల కోసం చేస్తున్నది కాదని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం జరుగుతున్న ప్రక్రియ అని, చాలా బాధ్యతగా సర్వే చేస్తున్నామని అన్నారు. బీసీలకు న్యాయం జరగడం ఇష్టం లేకపోతే బి.ఆర్.ఎస్ స్టాండ్ ఏంటో చెప్పాలని సవాల్ విసిరారు. రాష్ట్రవ్యాప్తంగా 87 వేల మంది ఎన్యుమరేటర్ ఇంటింటికీ తిరుగుతుంటే కొంతమంది దీనిపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇది అహంకారపూరితమైన చర్యగా అభివర్ణించారు. ప్రభుత్వం ఎక్కడ ఆధార్, పాన్ కార్డు అడగడం లేదని, ఇష్టమైతేనే వివరాలు చెప్పొచ్చని, కులం చెప్పడం ఇష్టం లేకపోతే 999 ఆప్షన్ ఉందని, ప్రభుత్వ జీవో 18 ప్రకారం సర్వే కు వస్తున్న ఎన్యూమరేటర్ల విధులకు ఆటంకం కలిగిస్తే చట్టం తన పని తను చేసుకోపోతుందని హెచ్చరించారు. సమాచారం ఇవ్వడం ఇష్టం లేకపోతే ఇవ్వద్దని ఇది బలవంతమైన సర్వే కాదని, బ్రతుకులు మార్చే సర్వే అని అన్నారు.సమాజంలో ఉన్న అసమానతలు తొలగించడానికి ప్రభుత్వానికి దశ దిశ కోసం చేస్తున్న సర్వే అని, బీఆర్ఎస్ పార్టీలా అవసరం కోసం, రాజకీయం కోసం చేసిన సకల జనుల సర్వే కాదని గుర్తు చేశారు. ఈ సర్వే వివరాలు పబ్లిక్ డొమైన్ లో ఉంచి నిపుణులతో చర్చిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ లోని 25 మంది శాసనసభ్యుల్లో కేటీఆర్, హరీష్ తప్ప ఏ శాసనసభ్యుడు మాట్లాడడం లేదని, బీసీలకు అన్యాయం జరుగుతుంటే మాట్లాడే స్వేచ్ఛ బీఆర్ఎస్ పార్టీలో లేదని మండిపడ్డారు.బీఆర్ఎస్, బీజేపీది ఒకటే డైరెక్షన్ అని, బీజేపీ రాముని పేరు, హిందుత్వాన్ని రెచ్చగొట్టి ఓట్లు అడుగుతుందని, ఈ రెండు పార్టీలు భయంతోనే సర్వేను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. సమగ్ర కుటుంబ సర్వేపై గడిచిన 10ఏండ్లలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి ప్రశించలేదని, గతంలో బి.ఆర్.ఎస్ చేసిన సర్వే డాక్యుమెంట్లు ఎక్కడ ఉన్నాయో తెలియదని, సమగ్ర కుటుంబ సర్వే పై విచారణ జరిపించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. చట్టం తన పని చేసుకుంటూ వెళ్తుందని, ఈ క్రమంలో ఎవరైనా జైలుకు వెళ్లాల్సి వస్తే వెళ్తారని, ఏ ఒక్కరు ఫిర్యాదు చేయకున్న కొన్ని సందర్భాల్లో సుమోటోగా స్వీకరించే అవకాశం ఉందని స్పష్టం చేశారు. వారి వెంట జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహజన్, ఆలయ ఈవో వినోద్ రెడ్డి, పర్యవేక్షకులు తిరుపతి రావు తదితరులు ఉన్నారు.

# అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి

- ప్రజావాణి లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- దివ్యాంగురాలి ఇబ్బంది పై కలెక్టర్ సత్వర స్పందన
- మాన్యువల్ ట్రై సైకిల్ అందజేత
- జిల్లా పాలనాధికారికి దివ్యాంగురాలు కృతజ్ఞతలు
- 123 దరఖాస్తుల రాక

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్11:ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులను కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అర్జీలు తీసుకుని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 45,రెవెన్యూ శాఖకు 34, సిరిసిల్ల మున్సిపల్ కు 5, ఉపాధి కల్పన శాఖ, జిల్లా సంక్షేమ అధికారి, సెస్ కార్యాలయం, తంగళ్లపల్లి ఎంపీడీఓ కార్యాలయానికి నాలుగు చొప్పున, ముస్తాబాద్, గంభీరావుపేట ఎంపీడీఓ కార్యాలయం, వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం, డీఆర్డీఓ, జిల్లా వైద్యాధికారి కార్యాలయానికి రెండు చొప్పున, కోనరావుపేట, వేములవాడ ఎంపీడీఓ కార్యాలయాలు, బీఎస్ఎన్ఎల్, డీపీఆర్ఓ, డీఎం ఆర్టీసీ సిరిసిల్ల, డీపీఓ, ఎక్సైజ్ శాఖ, ఎస్పీ ఆఫీస్, హాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్, డీ సీ ఎస్ ఓ, డీఎం డబ్ల్యూఓకు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. దివ్యాంగురాలి ఇబ్బంది పై కలెక్టర్ సత్వర స్పందనమాన్యువల్ ట్రై సైకిల్ అందజేత జిల్లా పాలనాధికారికి దివ్యాంగురాలు కృతజ్ఞతలు నడవలేక ఇబ్బంది పడుతున్న ఓ దివ్యాంగురాలి సమస్యపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తక్షణం స్పందించారు. ఆమెకు మాన్యువల్ ట్రై సైకిల్ అందజేసి ఆమె ఇబ్బందిని దూరం చేశారు. వేములవాడ పట్టణానికి చెందిన ముక్తి కాంత సరోజన చాలా రోజులుగా నడవలేక ఇబ్బంది పడుతున్నారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణికి వచ్చారు. తన దరఖాస్తును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు అందజేయడంతో ఆయన వెంటనే స్పందించి మాన్యువల్ ట్రైసైకిల్ అందజే యాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించగా, ఆయన సరోజనకు ట్రై సైకిల్ అందజేశారు. తన సమస్యను సత్వరమే పరిష్కరించి మాన్యువల్ ట్రై సైకిల్ అందజేసిన కలెక్టర్ కు దివ్యాంగురాలు కృతజ్ఞతలు తెలిపారు. ఇంత త్వరగా సమస్య పరిష్కారం కావడంతో హర్షం వ్యక్తం చేశారు.ప్రజావాణిలో ఆయా శాఖల ఉన్నతాధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-11 (తెలంగాణ పత్రిక) : అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలనీ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ సమర్పించిన దరఖాస్తులను ఎట్టి పరిస్థితిలోనూ పెండింగ్ లో ఉంచకుండా, సత్వరమే పరిష్కరించాలని వీటిలో రెవిన్యూ (16), ఇతర దరఖాస్తులు (19) మొత్తం (35) స్వీకరించామని అన్నారు.పెద్దపల్లి పట్టణం తెనుగువాడ ప్రాంతానికి చెందిన ఈర్ల రమ తనకు ఈర్ల సాగర్ కు వివాహం జరిగిందని, తనకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, కొడుకు కావాలని భర్త, అత్త నిత్యం వేదించేవారని, తనను కాపాడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ సఖీ కేంద్రం ద్వారా పరిష్కారించాలని కలెక్టర్ సూచించారు.మంథని మండలం సూర్య పల్లి గ్రామానికి చెందిన సురేష్ వారధి సొసైటీ ద్వారా ఉద్యోగ అవకాసం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారిది సొసైటీ కి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్



సూచించారు. గోదావరిఖని విఠల్ నగర్ కు చెందిన వీరారెడ్డి తనకు కంటి చూపు లేదని, సదరం క్యాంప్ నుంచి 100% కంటి చూపు లేనట్లు సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.మంథని మండలం నగరంపల్లి గ్రామానికి చెందిన సుంకరి హరీష్ రెడ్డి మంథని పరిధిలోని డి 83 కెనాల్ క్రింద గల ఎల్8 నుంచి వెళ్లే కాలువను పూర్తిగా కబ్జా



చేయడం జరిగిందని, దీని వల్ల 500 మంది రైతులకు అన్యాయం జరుగుతుందని, దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ నీటిపారుదల శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులను అభ్యసించాలి

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 11. తెలంగాణ పత్రికసోమవారం రోజున స్థానిక తెలంగాణ అల్పసంఖ్యకుల బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల ను సందర్శించారు. తొలుత విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదిన సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థుల డైట్ చార్జీలు పంచడం జరిగిందని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించే విధంగా చదువుకోవాలని అన్నారు. ఐ.ఐ.టీ., ట్రిపుల్ ఐ.టీ. లో సీటు సాధించే విధంగా కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా చదువుతో పాటు, క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదినం ను పురస్కరించుకొని నేడు జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రతీ విద్యార్థి కష్టపడి చదవాలని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ మాట్లాడుతూ, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, కష్టపడి చదివి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. అంతకుముందు స్కావుట్ విద్యార్థులు కలెక్టర్ కు స్వాగతం పలికారు.



ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి దయానంద్, ఆర్.ఎల్.సి. ఆర్. కిరణ్ గౌడ్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సలాం, ప్రిన్సిపాల్ ప్రణిత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాదయాత్రను విజయవంతం చేయాలి కోరుట్ల ఎమ్మెల్యే



మెట్టుపల్లి నవంబర్ 11, ( తెలంగాణ పత్రిక ) కోరుట్ల నుంచి జగిత్యాల వరకు మంగళవారం నిర్వహిస్తున్న పాదయాత్రను విజయవంతం చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరారు. రైతులందరికీ రుణమాఫీ చేయాలని రైతుబంధు ఇవ్వాలని వడ్లకు బోనస్ చెల్లించాలని కోరుతూ పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు.. పాదయాత్రలో పార్టీలకతీతంగా అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని కోరారు..

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అపటిట్యూడ్ రీసరింగ్ ప్రోగ్రాం ప్రారంభం..

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 11: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టాస్క్ అండ్ కెరీర్ గైడ్ అండ్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ జె శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి అధ్యక్షతన కళాశాలలో రెండవ మూడవ సంవత్సరం విద్యార్థులకు అపటిట్యూడ్ మరియు రీసనింగ్ పై రెండూ రోజుల ప్రోగ్రాం నీ ప్రారంభిచారు ఈ ప్రోగ్రాం కి రిసోర్స్ పర్సన్ గా టాస్క్ నుండి నిశాంత్ కుమార్ హాజరయ్యారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతు ప్రతి చిన్న కాంపిటీషన్ ఎక్సమ్ నుండి యూపీఎస్సీ వరకు అన్నీ ఎగ్జామ్స్ లలో అపటిట్యూడ్ మరియు రీసనింగ్ పై క్వశ్చన్స్ వస్తాయి కొద్దిగా కాన్సంట్రేషన్ చేసి ప్రిపేర్ ఐతే జాబ్ గారంటీ అని తెలిపారు.రిసోర్స్ పర్సన్ నిశాంత్ విద్యార్థులకు అపటిట్యూడ్ రీసనింగ్ పై షార్ట్ కట్స్, టెక్నిక్స్ ఎక్సమ్ లో ఎటువంటి ప్రాబ్లమ్ ను విద్యార్థులు తొందరగా చేసే విధంగా తెలియ



చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాక ధర్మపురి, వి. వాణి, డాక్టర్ %ఖ%. వి. బిక్షమయ్య, శ్రీనివాస్, మనోహర్,సుచరణ్,కృష్ణ ప్రసాద్, శైలజ, భార్గవి, దీపిక తదితరులు పాలుగోన్నారు

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయిన ఆర్అండ్ఆర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 11, (తెలంగాణ పత్రిక): ఉమ్మడి మెదక్ జిల్లా తరపున వాలీబాల్ అండర్ 14 బాలికల విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు అక్షిత, పవిత్ర, అండర్ 17 వాలీబాల్ బాల బాలికల విభాగంలో స్వామినాయక్, కావ్య, ఇందు, దీక్షేశ్వరి ఎంపిక చేయబడ్డారు. వీరు శనివారం నాడు జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా క్రీడాకారుల ఎంపికలో భాగంగా చేగుంటలో నిర్వహించిన పోటీల్లో తమ మెరుగైన ప్రతిభను ప్రదర్శించి ఎంపిక చేయబడ్డారు. వీరిని సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరీముద్దిన్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు నీరుడి ఆండాలు అభినందించారు. కాగా రాష్ట్ర స్థాయి పోటీలు మెదక్ జిల్లా చేగుంటలో ఈ నెల 17వ తేది నుండి జరగనున్నాయి.




# సమగ్ర కుటుంబ సర్వే పై సాంస్కృతిక సారథుల కళా ప్రదర్శన

బోయినిపల్లి, తెలంగాణ పత్రిక నవంబర్ 11: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరు వివరాలు అందజేసి సహకరించాలని తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళాబృందం కళా ప్రదర్శన నిర్వహించారు. సోమవారం బోయినిపల్లి మండలం వరదవెల్లి గ్రామంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కుటుంబ సమగ్ర సర్వేపై తెలంగాణ సాంస్కృతిక సారథి ఆ సారథ్యంలో కళా ప్రదర్శన నిర్వహించారు. కుటుంబ ఇంటింటి సర్వే సామాజిక ఆర్థిక,విద్య, ఉపాధి,రాజకీయ, మరియు కుల గణన వివరాల కోసం గ్రామంలో నిర్వహించే సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమం ఇంటింటికి వచ్చే ప్రభుత్వ అధికారులకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని అన్నారు. వివరాలు చెప్పే సమయంలో తప్పులు అసలు లేకుండా సమాచారాన్ని అందించాలి.కుటుంబ సభ్యుల అందరి ఆధార్ కార్డులు,రేషన్ కార్డులు,ఫోన్ నెంబర్లు, ధరిణి పాస్ పుస్తకం చూపించాలి. ప్రజలకు అర్థమయ్యే విధంగా కళాకారులు అవగాహన



కల్పించారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాలపై పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ పోత్తూరి రాజు కళాకారులు గడ్డం దేవయ్య, పూడూరి సంజీవ్, అంతడుపుల ఝాన్సీ,అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హత్యయత్నం కేసులో ఇద్దరికి ఐదెండ్లు కారాగర శిక్ష

బోధన్ నియోజకవర్గం ప్రతి నిధి నవంబర్ 11 ( తెలంగాణ పత్రిక ) బోధన్ పట్టణం నందు 2021 వ సంవత్సరా%శీ% లో జరిగిన హత్య యత్నం కేసు దాడి లో ఇద్దరికి ఐదేండ్లు కారగారా శిక్ష విధించినట్టు పట్టణ సిఐ వెంకట్ నారాయణ తెలిపారు. ఈ కేసు కు సంబంధించిన ఆధారాలు పరిశీలించి సాక్షాలు రుజువు అయినందుకు న్యాయమూర్తి అజయ్ కుమార్ తీర్పు ఇచ్చారని సిఐ వెంకటనారాయణ తెలిపారు.



# కాటంనేని రమేష్ కుమార్తె నిశ్చితార్థ వేడుక లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 11): ఖమ్మం కార్పొరేషన్, మామిళ్లగూడెం నందు అడ్వకేట్ కాటంనేని రమేష్ కుమార్తె మరియు గొంది శివ శంకర్ రావు కుమారుడు ఫణి రామ్ వివాహ నిశ్చితార్థ వేడుక ఆదివారం ఉదయం జరగగా ఈ వేడుకలో బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మోరంపూడి ప్రసాద్ రావు, వట్టికొండ పాపారావు, జాగర్లమూడి రమేష్, మల్లెంపాటి రంజిత్, తన్నీరు రాము, పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణప్రసాద్, తాళ్లూరి హరీష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు



తెలియజేశారు.

# విద్యతోనే సుస్థిరాభివృద్ధి...

## - మున్సిపల్ కమిషనర్ చిరంజీవి...

జగిత్యాల జిల్లా నవంబర్ 11(తెలంగాణ ప్రతిక): జగిత్యాల ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల మున్సిపల్ కమిషనర్ చిరంజీవి పాల్గొన్ని విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "జాతీయ విద్యా దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబరు 11న నిర్వహించబడుతుంది. అని తెలిపారు . స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి అయిన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ పుట్టినరోజు సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు అని అన్నారు. ప్రతి విద్యార్థి ఎంతో కృషి చేయాలని చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలు అధిరోహించాలని కోరారు విద్య తోనే సమున్నత వ్యక్తిత్వం విలువలు అలవరుస్తాయని క్రమశిక్షణతో కూడిన జీవన విధానం అలవర్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి చదువు పట్ల ఆసక్తి పెంచుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అరిగేలా అశోక్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా పనిచేసారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ గౌరవార్థం ఆయన పుట్టినరోజును జాతీయ విద్యా దినోత్సవంగా




జరుపుకోవాలని 2008, సెప్టెంబరు 11న కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రకటించింది అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చదువు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ శ్రీనివాస్, అసోసియేషన్ ప్రొఫెసర్ ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ పి రాజు, డాక్టర్ సాయి మధుకర్, గోవర్ధన్, గ్రంథలయాధికారి కే.సురేందర్, ఎన్ఎస్ఎస్ అధికారి కే శ్రీనివాస్ , బోధనేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో మూడు రోజులపాటు కటింగ్ షాపులు బంద్

**- వేరే వర్గానికి చెందిన వ్యక్తి కార్పొరేట్ స్థాయిలో కటింగ్ షాప్ నెలకొల్పడాన్ని నిరసిస్తూ బంద్**

**- మూడు రోజులపాటు వినుత్న నిరసన కార్యక్రమాలు**

**- కార్పొరేట్ కటింగ్ షాప్ తో తమ కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలోకి వెళ్తాయని ఆవేదన**

వేములవాడ, తెలంగాణ పత్రిక నవంబర్ 11:వేములవాడ పట్టణంలో మూడు రోజులపాటు కటింగ్ షాపులను మూసివేస్తున్నట్లు నాయి బ్రాహ్మణ కులస్తులు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో మంగలి కులానికి చెందిన వ్యక్తి కాకుండా, వేరే కులానికి చెందిన వ్యక్తి కార్పొరేట్ స్థాయిలో కటింగ్ షాపును నెలకొల్పడాన్ని నిరసిస్తూ మూడు రోజులపాటు వివిధ పద్ధతుల్లో నిరసన కార్యక్రమాలు తెలియజేస్తున్నట్లు, కార్పొరేట్ స్థాయిలో కటింగ్ షాప్ నెలకొల్పడంతో మా వ్యాపారాలు దెబ్బ తినే ప్రమాదం ఉందని, ఈ నిరసన కార్యక్రమాల్లో ఈ కార్యక్రమంలో జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు




పాల్గొంటున్నట్లు కులస్తులు తెలిపారు. దీనిపై స్థానిక మున్సిపల్ స్పందించి నాయి బ్రాహ్మణ కులస్తులకు న్యాయం చేయాలని, లేనియెడల న్యాయం జరిగే నిరసన కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధ్యక్షులు గడ్డం నవీన్,ఉపాధ్యక్షులు సారంపల్లి సంతోష్, ఇన్నారం రమేష్,ప్రధాన కార్యదర్శి గంగిపల్లి చిరంజీవి, ఉప కార్యదర్శి అమృతా అనిల్, కో కార్యదర్శి వెలిచాల శ్రీకాంత్, భూమేష్, గడ్డం తిరుపతి, కళ్యాణం లక్ష్మణ్, కోత్వాల్ నరసింహులు, సూత్రం శ్రీనివాస్,గంగిపల్లి రవి, ఇన్నారం మహేష్, గడ్డం రాజు, వెలిచాల శ్రీధర్, కంది సుదర్శన్, తంగడిపల్లి భూమేష్, తంగదపెల్లి శ్రీనివాస్, ఇన్నారం ప్రశాంత్ తదితరులున్నారు..

# తుడుందెబ్బ ఉమ్మడి జిల్లాల సదస్సులను విజయవంతం చేయాలని, తుడుం దెబ్బ పిలుపు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్రములోని ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ ఉద్యమ బలోపేతం, ఆదివాసీల భారత రాజ్యాంగ హక్కుల చట్టాల అమలు కోసం, రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీలను ఉద్యమం లో మమేకం చేసేందుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సదస్సు ఉట్నూర్ లో, ఈ నెల 20న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని, భద్రాద్రి కొత్తగూడెంలో ఈ నెల 30న ఉమ్మడి వరంగల్ లో, డిసెంబర్ మొదటి వారం, హన్మకొండ అంబేద్కర్ భవన్ లో ఉమ్మడి కరీంనగర్, జిల్లా కేంద్రం లో డిసెంబర్ 7న ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కేంద్రం లో, డిసెంబర్ 13 న నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం రాష్ట్ర మహాసభలను రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ రోజు కొత్తగూడ గ్రామ పంచాయితీ ఆవరనంలో, జిల్లాల మహాసభల కరపత్రాలు ఆవిష్కరణ చేయనైనది. ఈ మహా సభల విజయవంతం కోసం ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ, అనుబంధ సంఘాలైన ఆదివాసీ విద్యార్థి సంఘం, ఆదివాసీ ఉద్యోగుల సంఘం, ఆదివాసీ మహిళా సంఘం, ఆదివాసీ రైతు సంఘాల నాయకత్వంతో పాటు, ఆదివాసీ ప్రజా



ఉద్యమ నాయకులు ప్రజా స్వామిక వాదులు కలసి రావాలని, ఈ సదస్సుల ను విజయవంతం కోసం పాటుపడాలని తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు సిద్దబోయిన సంజీవ్, అలెం జంపయ్య, ఈక విజయ్ కుమార్, ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకులు బూర్క పవన్, పులసం శివకృష్ణ, వట్టం కౌశిక్, బొల్లి సుశాంత్, బంగారి చరణ్ లు పాల్గొన్నారు.

# క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుండి వినతులు స్వీకరించిన మంత్రి కొండా సురేఖ

వరంగల్ జిల్లా ప్రతినిధి : నవంబర్ 11 (తెలంగాణ పత్రిక) ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి, అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో సాధ్యమైనంత త్వరలో వారి సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రత్యేక కార్యాచరణను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మాత్యులు కొండా సురేఖ అన్నారు. నేడు వరంగల్ ఓ సిటీలోని క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో మంత్రి సురేఖ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఉదయం క్యాంప్ ఆఫీసుకు చేరుకున్న మంత్రి ఒక్కొక్కరిగా ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు డివిజన్లకు చెందిన ప్రజలు, పార్టీ శ్రేణులు క్యాంప్ ఆఫీసు కార్యాలయానికి చేరుకుని తమ సమస్యలను మంత్రి గారికి వివరించారు. అధికారులతో ఫోన్ లో మాట్లాడి చాలా వరకు సమస్యలను మంత్రి సురేఖ అక్కడిక్కడే పరిష్కరించారు. గతంలో అధికారులకు నివేదించి, పరిష్కారానికి నోచుకోని విజ్ఞప్తుల పై ఆరా తీసిన మంత్రి, సంబంధిత అధాకారులతో ఫోన్ లో మాట్లాడి వెంటనే ప్రజల విజ్ఞప్తులను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. గతంలో వచ్చిన దరఖాస్తులు, వాటిలో పరిష్కారానికి నోచుకున్నవి, పలు కారణాలతో పెండింగ్ లో వున్న దరఖాస్తుల పై మంత్రి సురేఖ ఆరా తీశారు. ఆ యా శాఖల అధికారులతో మాట్లాడి



ప్రాధాన్యత క్రమంలో దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. మంత్రి సురేఖ ఓపిగ్గా తమ సమస్యలను విని పరిష్కారం చూపినందుకు గాను ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రజలే ప్రథమ ప్రాధాన్యమని, ప్రజల సంక్షేమమే పరమావధి అని మంత్రి సురేఖ పునరుద్ఘాటించారు. వరంగల్ తూర్పులోనూ, హైదరాబాద్ లోనూ ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో వుంటానని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ని కలిసిన సంగాల విక్టరీ బాబు



హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం భీమారం గ్రామానికి చెందిన వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు (పూర్వపు రైతు బంధు సమితి జిల్లా సభ్యులు సంగాల విక్టరీ బాబు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత, గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర్ (కేసిఆర్) ను ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని తన ఫామ్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంగాల విక్టరీ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం వర్ధన్నపేట ఇన్చార్జి పదవిలో ఎవరూ లేనందున ఎస్సీ రిజర్వు నియోజక వర్గమైన వర్ధన్నపేట ఇన్చార్జి పదవిని తనకు కేటాయించాలని కేసిఆర్ కు వినతి పత్రం అందజేశారు. తను ఉద్యమం నుండి క్రియాశీలకంగా రాజకీయాలలో ఉన్నానని మరియు తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పని చేసిన వాడిగా గుర్తింపు ఉందని తెలిపాడు. మరియు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను మరియు అభివృద్ధి పనులు ప్రతి ఒక్క ప్రజలకు చెరవేసేందుకు తన వంతుగా చాలా కృషి చేశానని తెలిపారు. సాధారణ మరియు ఉప ఎన్నికల్లో లో ఇన్చార్జి గా వ్యవహరించిన ప్రతీ చోటా విజయానికి తోడ్పడుతూ, ఉంటానని తెలిపారు. దీంతో కేసిఆర్ సానుకూలంగా స్పందించి తొందర్లో నిర్ణయం నిర్ణస్తాము అని తెలిపారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిని కఠినంగా శిక్షించాలి

**- అర్హులైన పేదలకు ఇండ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలి**

**- కోనో కార్పస్ చెట్లను తొలగించాలి**

**- సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం**



కరీంనగర్ ప్రతినిధి, నవంబర్ 11,తెలంగాణ పత్రిక: పేరుకే స్మార్ట్ సిటీగా ఉన్న కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో అనేక సమస్యలు ఉన్నాయని,స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి గుడికందుల సత్యం మాట్లాడుతూ కరీంనగర్ పట్టణంలోని డివైడర్లలో పెట్టిన కోనో కార్పస్ చెట్ల మూలంగా శ్వాసకోశ వ్యాధులు ప్రభలు తాయని, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని జీవశాస్త్ర నిపుణులు హెచ్చరిస్తున్నప్పటికీ చెట్లను తొలగించకపోవడం సిగ్గుచేటు అన్నారు. నగరంలో వీధి కుక్కలు కోతులు పందుల బెడద విపరీతంగా ఉందని పలుమార్లు మున్సిపల్ మేయర్, కమిషనర్ గార్ల దృష్టికి తీసుకెళ్లామని అయినప్పటికీ చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వీధి కుక్కలు, కోతులను నియంత్రించాలని అన్నారు. గత 20 సంవత్సరాల నుండి కరీంనగర్ పట్టణంలో డంపింగ్ యార్డ్ వర్షానికి నాన్నతో నగర ప్రజలకు దుర్వాసన వెదజల్లుతుందని, ఎండాకాలంలో అగ్ని మంటలు లేచి దట్టమైన పొగ విస్తరించడం మూలంగా నగర ప్రజలు శ్వాస పీల్చుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే డంపింగ్ యార్డ్ ను ఇతర ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ చుట్టుపక్క ప్రాంతాలలోని ప్రభుత్వ శిఖం భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు యదేచ్ఛగా కబ్జాలు చేసి ఆక్రమించుకుంటున్నారని అన్నారు. స్థానిక బొమ్మకల్ శివారులోని గోపాల్ చెరువు శికం భూమి కల్వర్టును కుదించి పర్మినెంట్ కట్టడాలు నిర్మించారని వాటి పైన రెవెన్యూ అధికారులు వెంటనే సర్వే జరిపించి అక్రమార్కులను కఠినంగా శిక్షించే ప్రభుత్వ భూములను రక్షించాలని అన్నారు. వామపక్షాల ఆధ్వర్యంలో పేదలకు ఇంటి స్థలాలు కావాలని గతంలో గోపాల్ చెరువు లో గుడిసెలు వేస్తే అక్రమ కేసులు బనాయించిన రెవెన్యూ అధికారులు పోలీసులకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసి నిర్మించిన ఇండ్లు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నగరంలో రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి సమస్య ఉందని వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. నగర సుందరీకరణ పేరుతో హైలాండ్స్ ను సరైన ప్రణాళిక లేకుండా ఒకసారి కుదించడం, మరోసారి వెడల్పు చేయడం మూలంగా ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని అన్నారు. సుందరీకరణ చేసిన హైలాండ్స్ (కూడలిలా) చుట్టూ రాజకీయ నాయకుల ప్లెక్సీలు కడుతూ వారాల తరబడి ఉంచిన మున్సిపల్ అధికారులు తీయకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా నగర మేయర్ మున్సిపల్ కమిషనర్ స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు అనంతరం మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్ పాయ్ గారికి వినతి పత్రం అందించారు.



ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు గాజుల కనకరాజు, నాయకులు కొంపెల్లి అరవింద్, కండె రాజు, డబిల్కర్ శ్రీకాంత్, రేణిగుంట అవినాష్, రాము శ్రీనివాస్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫల పుష్పాలంకరణ వేడుకకు హాజరై ఆశీర్వదించిన బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బడే నాగజ్యోతి

తెలంగాణ పత్రిక, నవంబర్ 11,(ములుగు జిల్లా ప్రతినిధి )తాడ్వాయి మండలం మేడారం గ్రామానికి చెందిన కొక్కెర రమేష్ -మల్లేశ్వరి కూతురు అయినా లిఖిత కు ఫలపుష్పాలంకరణ వేడుకకు హాజరై ఆశీర్వదించిన బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బడేనాగజ్యోతిఈకార్యక్రమంలో తాడ్వాయి మండల పార్టీ అధ్యక్షులు దండుగుల మల్లయ్య,జిల్లా నాయకులు జగదీష్ , శ్రీనివాస్ రెడ్డి, కొత్తగూడ మండల పార్టీ అధ్యక్షులు వేణు, గోవిందారావు మండల పార్టీ అధ్యక్షుడునర్సింహానాయక్,,మాజీ సర్పంచులు చీడెం బాబురావు, శ్రీధర్,యం డి రఫిక్, ,మహిళా నాయకురాలు పూర్రి స్వరూప, మాజీ ఎంపీటీసీ లింగన్న యాదవ్, కొత్తగూడ మండల అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్ ,పార్టీ నాయకులు సిద్దబోయిన



వసంతరావు, కోట సురేష్ తదితరులు పాలుగోన్నారు,

## బెల్లంపల్లిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

**- ఆర్ డి ఎం ఏ లో ఫిర్యాదు చేసిన ఎం సి పి ఐ యు నాయకుడు బస్సులేటి వెంకటేష్**

బెల్లంపల్లి నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వరంగల్ ఆర్ డి ఎం ఏ లో ఎం సి పి ఐ యు. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పస్సులేటి వెంకటేష్ వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ... అక్రమ నిర్మాణాలపై స్థానిక ఆర్డీవో, తహసిల్దార్, మునిసిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా కూడా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. అక్రమ నిర్మాణాలు వాటికి సహకరించిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. బీదవాడు చిన్న షెడ్డు వేసుకుంటే కుల కొట్టే అధికారులు డబ్బులు ఉన్నవారికి సహకరించడం ఏంటి అని ప్రశ్నించారు బెల్లంపల్లిలో భవన నిర్మాణం చేసుకునేవారు వరంగల్ ఆర్ డి ఎం ఎ నుండి పర్మిషన్ తెచ్చుకున్నాం అనడం చాలా



విడ్డూరంగా ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ కట్టడాలను అరికట్టాలని ఎం సి పి ఐ యు పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని వారు తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన, వ్యవసాయ అధికారులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి12 మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండలం పరిధిలోని కూచూరు గ్రామపంచాయతీ ఆవరణలో పిఎసిఎస్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ శంకరమ్మ సీఈఓ హనుమంతు గ్రామ పంచాయతీ సెక్రెటరీ విజయలక్ష్మి మరియు గ్రామ ప్రజాప్రతినిధులు ప్రారంభించారు.,రైతుల వరి ధాన్యం చివరి గింజ వరకు కోంటామని ప్రభుత్వ అధికారులు,రైతులకుతెలియజేశారు రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. రైతుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా తూకం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు కూచూరు గ్రామ ప్రజాప్రతినిధులుపాల్గొన్నారు.

## థర్డ్ క్లాస్ అబ్బాయిలతో డబ్బులు వసూళ్లు

హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 11(తెలంగాణ పత్రిక)నిన్నటి నుండి ఎల్.ఎల్.బి ఎగ్జామ్స్ జరుగుతున్న సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ విభాగంలో సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఫోన్స్ మరియు బ్యాగులు డిపాజిట్ చేయడానికి డబ్బులు వసూలు చేస్తూ సిబ్బంది ఆయమ్మ లను థర్డ్ క్లాస్ అబ్బాయిలతో కౌంటర్లు పెట్టి డబ్బులు తీసుకొని విద్యార్థి యొక్క బిలాంగ్స్ కి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ సంఘటన తో విద్యా వ్యవస్థకి ఏం నేర్పించదలచుకున్నారో చెప్పాల్సిన అవసరం ఉంది ఒక విద్యార్థి ఎగ్జామ్స్ సెంటర్ కి రావడానికి గూగుల్ మ్యాప్ ద్వారా లొకేషన్ తో రావడం జరుగుతుంది. ఇంకా ఏదైనా సమస్యల గురించి తన మొబైల్ గానీ తను చదువుకునే పుస్తకాలు గానీ పట్టుకొని వస్తే వాటిని భద్ర పరిచేందుకు ఎగ్జామ్స్ సెంటర్ యాజమాన్యం కనీస సదుపాయాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. తక్షణమే కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ రిజిస్టర్ మరియు విద్యాశాఖ, కలెక్టర్ దీనిపై తక్షణమే సంబంధిత



అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందని తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్ పత్రికకు సమాచారం ఇవ్వడం జరిగింది.

## నూతన వధూవరులకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 11): ఖమ్మం కార్పొరేషన్ గుట్టల బజార్ వాస్తవ్యులు రావూరి శ్రీనివాస రావు-అరుణ దంపతుల కుమారుడు నిఖిల్ వివాహం, ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం వాస్తవ్యులు యండపల్లి వీరయ్య కుమార్తె మౌనికతో ఆదివారం ఖమ్మం కార్పొరేషన్ జూబ్లీపుర లోని స్వర్ణ భారతి కళ్యాణ మండపం లో వైభవంగా జరిగింది. ఈ వేడుకకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, వారి సతీమణి చిన్నమ్మ మరియు నామ కుటుంబ సభ్యులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలో ఆయన వెంట వైరా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, వాకదాని కోటేశ్వర రావు, నామ సేవ సమితి నుంచి



పాల్వంచ రాజేష్, తాళ్లూరి హరీష్, రేగళ్ళ కృష్ణ ప్రసాద్, సింగవరపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల చదువు సమాజానికి వెలుగు

**-మైనార్టీ వెల్ఫేర్ డే వేడుకల్లోపాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)బాలికల చదువు సమాజానికి, కుటుంబానికి వెలుగు అని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు అన్నారు. సోమవారం మహనీయుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, మొట్ట మొదటి విద్యా శాఖ మంత్రి, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ లో నిర్వహించిన మైనార్టీ వెల్ఫేర్ డే వేడుకల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మైనారిటీ విద్యార్థుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. గురుకుల విద్యాలయాలను అధునాతనంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రతి నియోజక వర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను నెలకొల్ప బోతుందని పేర్కొన్నారు. గతంలో విద్యాశాఖ మంత్రిగా తాను ఉన్నప్పుడు మైనార్టీ గురుకుల పాఠశాలలో ఏర్పాటు కృషి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రంలో 1000 కి పైగా గురుకులాలు ఉన్నాయని, ఇందులో చదువుతున్న ఒక్కో విద్యార్థిపై రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి 1,25,000 ఖర్చు చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని, భవిష్యత్తులో సమాజ అభివృద్ధిలో భాగం కావాలని విద్యార్థినులకు సూచించారు. ఆడవారికి అవకాశం ఇస్తే ఆకాశమే






హద్దుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని స్పష్టం చేశారు. బాలికలు విద్యను సాధనంగా చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. బాగా చదువుకుని తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు.

## కజకిస్తాన్ పై భారత్-“కార్తికేయ”విజయం..

**- వరల్డ్ కరాటే లో'స్వర్ణం'కైవసం- పలువురి ప్రశంస..**

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 11: గోవా పెండెం స్టేడియం లో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీలలో కజకిస్తాన్ ను భారత్ చిత్తు చేసింది. ఇండియా నుంచి తెలంగాణ రాష్ట్రం మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన ఆకుతోట కార్తికేయ కజకిస్తాన్ తో హోరాహోరీగా తలపడి జయకేతనం ఎగురవేసి స్వర్ణ పథకం సాధించాడు. ఈనెల7-10 వరకు గోవాలో జరిగిన వరల్డ్ కరాటే పోటీల లో ఆకుతోట సంతోష్ బాబు -శైలజ దంపతుల కుమారుడు కార్తికేయ దేశం తరఫున కరాటే పోటీలలో పాల్గొన్నాడు. కటఆఫ్ విభాగంలో గోల్డ్ మెడల్ గెలుచుకున్నాడు. దీంతో కార్తికేయకు ఆదివారం నిర్వాహకులు బంగారు పతకం ప్రధానం చేసి సత్కరించి గౌరవించారు. కాగా కార్తికేయ హనుమకొండలోని తేజస్వి పబ్లిక్ స్కూల్లో 5వ,తరగతి చదువుతూ,పి.ఎస్.పి కళానిలయంలో కోచ్ యాకూబ్ పాషా సారధ్యంలో శిక్షణ పొంది రాటు తేలాడు. మెడల్



సాధించడంతో ఆయన తాత ఆకు తోట సోమ నరసయ్య తో పాటు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం ప్రశంసించింది. మారుమూల గ్రామంలో పుట్టి అంతర్జాతీయ స్థాయిలో రామన్నగూడెం తో పాటు మహబూబాబాద్ జిల్లాకీర్తిని చాటడం పట్ల కార్తికేయను గ్రామస్తులు,మండల ప్రజలు అభినందిస్తూ,హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గోకుల్ సేన ఆధ్వర్యంలో ఘనంగా సదర్ ఉత్సవం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 11. తెలంగాణ పత్రిక యాదవ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ ఆదివారం రాత్రి ఘనంగా సదర్ సమ్మేళనం నిర్వహించడం జరిగింది.సదర్ ను రాష్ట్ర పండగగా జరపాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కాగా యాదవ సామాజిక వర్గం అత్యంత వైభవంగా నిర్వహించే పండుగల్లో సదర్ ఉత్సవం ఒకటి గతంలో ఈ ఉత్సవాన్ని వివిధ యాదవ రాజ వంశీయులు ఘనంగా నిర్వహించారు ప్రస్తుతం ఈ పండుగను ఆయా ప్రాంతాలకు అనుగుణంగా కొన్ని మార్పులు చేర్పులు చేస్తూ జరుపుకుంటున్నారు మధ్యప్రదేశ్ మరియు మహారాష్ట్రలలో పోలా అని కర్ణాటక రాష్ట్రంలో కంబాల అని నేపాల్ లో మాల్ని అని ఇక తెలంగాణ విషయానికొస్తే దీన్ని సదర్ గా పిలుస్తున్నారు సదర్ అనేది ఒక ఉర్దూ పదం విజయానికి ఆత్మవిశ్వాసానికి ప్రతికగా నిలిచేది ఈ సదర్ యొక్క అర్థం కామారెడ్డి జిల్లా కేంద్రంలో గోకుల్ సేన ఆధ్వర్యంలో ఘనంగా సదర్ పండగను జరుపుకోవడం జరిగింది. పట్టణంలో పలు కూడలిల వద్ద ఊరేగింపుతో కొనసాగడం జరిగింది ఈ కార్యక్రమంలో యువజన విభాగ నాయకులు కుంభాల లక్ష్మణ్ యాదవ్, కన్నెబోయిన వెంకట్ యాదవ్, కుంభాల రమేష్, కుంభాల రాజు యాదవ్, ప్రభాకర్ యాదవ్, శేఖర్ యాదవ్, ప్రకాష్ యాదవ్, రాకేష్ యాదవ్, రాజేష్ యాదవ్, మదన్ యాదవ్, కుంభాల చందు యాదవ్, సాయి యాదవ్, వంశి యాదవ్ కిరణ్ యాదవ్ మురళి యాదవ్, మొదలగు వారు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు చేపట్టాలి

### -రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారంలో అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, 15 రోజుల్లో పరిష్కరించి వాటి నివేదిక అందజేయాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో భూ, అట్రాసిటీ సమస్యలపై రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ, ఇతర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కాన్ఫరెన్స్ హాలులో దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలను చల్లి అంజలి ఘటించారు. సమావేశానికి వచ్చిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్తి వెంకటయ్య కు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ కమిషనరేట్ పరిధిలో నమోదైన అట్రాసిటీ కేసులు, వాటి పురోగతి వివరాలను డిసిపిలు రవీందర్, సలీమా, ఏసీపీలు తిరుమల్, దేవేందర్ రెడ్డి, తిరుపతి, కిషోర్ కుమార్, కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన పలు భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల గురించిన వివరాలను కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల పరి ష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు చైర్మన్ ను కోరారు. ఈ సందర్భంగా భూ వివాదాలకు సంబంధించిన కేసులు, అట్రాసిటీ కేసుల పరిష్కారం ఎన్ని రోజుల్లో జరుగుతుందని హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, పోలీస్ అధికారులను చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఎంతమంది బాధితులకు పరిహారం అందిందని వివరాలను జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శ్రీలతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.. ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. త్వరిత గతిన కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. హసన్ పర్తి మండలం మునిపల్లి లో దళితుల భూమి సమస్యకు సంబంధించి వారం రోజుల్లో నివేదిక ను తమకు అందజేయాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే తప్పకుండా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు సూచించారు. గ్రామాలలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కు అన్ని కులాలు హాజరయ్యేలా అధికారులు చూడాలన్నారు. సివిల్ రైట్స్ డే నిర్వహణ కు సంబంధించి సంవత్సర కాలానికి తహసీల్దార్, ఎస్సై కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. సివిల్ రైట్స్ డే అవగాహన కార్యక్రమాల్లో భాగంగా భూ సమస్యలు, మూఢనమ్మకాలు, తదితర సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సివిల్ రైట్స్ డే ను నిర్వహించకపోతే చర్యలు ఉంటాయన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల బాధితులకు పరిహారం అందే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. భూముల సమస్యలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలన్నారు. బాధిత ఎస్సీ ఎస్టీలకు కమిషన్ అండగా నిలుస్తుందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం అందరికీ అండగా ఉంటుందన్నారు. అదేవిధంగా వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్స్ లో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. మెస్ చార్జీలు పెంచనందుకు ముఖ్యమంత్రికు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ ఎస్టీ కేసులు పెండింగ్ లో ఉండకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 18వ తేదీన ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి ఎస్సీ ఎస్టీ కేసుల విషయంపై మాట్లాడనున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ రాజ్యాంగబద్ధ కమీషన్ అని పేర్కొన్నారు. వివిధ సమస్యలపై పోలీస్ స్టేషన్లకు వచ్చే ఎస్సీ ఎస్టీల సమస్యలను పోలీసులు ఓపికగా వినాలన్నారు. రాష్ట్రంలో . ప్రభుత్వము, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్నేహపూర్వక పోలీసింగ్ ను అమలు చేస్తున్నారని అన్నారు. అట్రాసిటీ కేసులు పెండింగ్లో ఉండకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో కేసు తీవ్రతను బట్టి స్టేషన్ బెయిల్ ఇవ్వాలని పోలీసు శాఖకు సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలతోనే ఎస్సి, ఎస్టి లకు సంబంధించిన భూ వివాద సమస్యలు, అట్రాసిటీ కేసులకు పరిష్కారం లభిస్తుందని ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ.. జిల్లాలో నమోదైన మొత్తం 21 కేసులపై తహసీల్దారుల నుండి ప్రాథమిక నివేదికలు అందాయని, వాటిపై 15 రోజులలో సమగ్ర నివేదికను కమిషన్ కు అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నునావత్ రాంబాబు నాయక్, రేణికుంట్ల ప్రవీణ్ కుమార్, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, జవహర్ లాల్ నాయక్, చుంచు రాజేందర్, రడపాక పరంజ్యోతి, సింగారపు రవి ప్రసాద్, వివిధ శాఖల అధికారులు,తహసీల్దార్లు, ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీలో నూతన టీచర్లను, నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలి

### - ఏ బి ఎస్ ఎఫ్, బిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి పత్రం



హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 11(తెలంగాణ పత్రిక)ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ బీఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజేందర్ మాట్లాడుతూ.... వరంగల్ జిల్లాలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులను, నాన్ టీచింగ్ సిబ్బంది లేకపోవడం వలన కస్తూరిబా గాంధీ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులకు సకాలంలో సిలబస్ పూర్తి కాలేకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతూ విద్యను కొనసాగించే పరిస్థితి నెలకొందని అన్నారు, అదేవిధంగా గురుకుల పాఠశాలలో నాన్ టీచింగ్ సిబ్బంది లేకపోవడం వలన తరగతి గదులు పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం వలన విద్యార్థులు అనారోగ్యనికి గురై పరిస్థితి నెలకొందని అన్నారు. కలెక్టర్ తక్షణమే స్పందించి వరంగల్ జిల్లా పరిధిలోని ఉన్న నూతన ఉపాధ్యాయులతో పాటు నాన్ టీచింగ్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్ రఘు శ్రవణ్ ప్రమోద్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ్స్ ఎస్టి హెూదాను కావాలనుకోవడం రాజ్యాంగ విరుద్ధం

### - జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి



వెంకటాపురం,(తెలంగాణ పత్రిక)న్యూస్ నవంబర్ 11 గిరిజనేతరులైన గౌడ్స ఏజెన్సీ ప్రాంతాల్లో ఎస్టీ హెూదా కావాలనుకోవడం విడ్డూరమని గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ఎద్దేవా చేశారు.సోమవారం వెంకటాపురం మండల వ్యాప్తంగా ఆదివాసీ గ్రామాలను విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా కమ్మరిగూడెం గ్రామంలో ఆదివాసి పెద్దలతో యువతతో సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా పూనెం సాయి ప్రసంగిస్తూ, గిరిజనేతరులు (నాన్ ట్రైబ్)అయిన గౌడ్స ఎస్టీలుగా గుర్తించమని అడగడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన మండిపడ్డారు,1950 జనవరి 26న రాష్ట్రపతి షెడ్యూల్ ఆదిమ తెగలను గుర్తించి రాజ్యాంగంలో ఆదిమా తెగల కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించారని ఆయన గుర్తు చేశారు.ఏజెన్సీలోకి వలస వచ్చిన గౌడ్స కులస్తులను కుల గణన నమోదులో బిసి,బీ గానే నమోదు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో జీవించే నైతిక హక్కు వలస గిరిజనేతరులకు ఏమాత్రం లేదని ఆయన అన్నారు. ఆదివాసి ప్రాంతానికి బతుకుదెరువు కోసం ఏజెన్సీలోకి వలస వచ్చిన గౌడులను తిరిగి మైదాన ప్రాంతానికి తరలించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం తన స్వార్థం కోసం 1976 సంవత్సరంలో బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చి ఆదివాసులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని ఇప్పుడు మరల గౌడులను ఎస్టీలలో కలపాలని ఈ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన మండిపడ్డారు. గిరిజన పాలకిమండలి ఆమోదం లేకుండా ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకోకూడదని ఆయన గుర్తు చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతం గిరిజన చట్టాలను నిర్వీర్యం చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టుతుందని, ఆదివాసి సమాజం మేలుకొలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన గుర్తు చేశారు.మన చట్టాలు మన జీవోలు కాపాడుకునే దిశగా యువత ఉద్యమాల్లో ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో పర్శిక మోహనరావు, పూనెం రవి,పర్శిక సూరి బాబు,గణపతి ఉన్నారు,

## బంధన్ హాస్పిటల్ పై డీఎంహెచ్ఓ కు ఫిర్యాదు






### - విచారణ జరిపి న్యాయం చేస్తా
### - డీఎంహెచ్ఓ అప్పయ్య హామీ

హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 11(తెలంగాణ పత్రిక)హనుమకొండలో హనుమాన్ టెంపుల్ దగ్గర ఉన్న "బంధన్ హాస్పిటల్" లో తనకు జరిగిన అన్యాయంపై హన్మకొండ డీఎంహెచ్ఓ అప్పయ్యకు జర్నలిస్టు కృష్ణ సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ అప్పయ్య మాట్లాడుతూ జర్నలిస్టు కృష్ణ ఇచ్చిన "బంధన్ హాస్పిటల్" ఫిర్యాదుపై పూర్తి స్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విచారణలో హాస్పటల్ యాజమాన్యం తప్పు చేసినట్టు రుజువైతే హాస్పటల్ లైసెన్స్ సైతం రద్దు చేస్తామని పేర్కొన్నారు. కాగా వినతి పత్రం ఇచ్చిన వారిలో వరంగల్ తూర్పు జర్నలిస్టులు బండి రవి, అజయ్, భాగ్యరాజ్, పెరుమాండ్ల మధు, రవితేజ, గంగరాజు, అశోక్, అమీర్, హరి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెటింగ్, సిసిఐ, పత్తి కొనుగోలు యధాతధం

### - రైతులు ఆందోళన చెందవద్దు, మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- రైతుల సంక్షేమం ప్రాధాన్యతల దృష్ట్యా, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకుల ఆధ్వర్యంలో, సిసిఐసిఎండి. లలిత్ కుమార్ గుప్త, రాష్ట్ర కాటన్ జిన్నింగ్ మిల్లుల సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఇతర సభ్యులతో మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశాల మేరకు, సమావేశం ఏర్పాటు చేసి చర్చలు జరిపారు. ఈ సమావేశంలో సిసిఐ ద్వారా కనీస మద్దతు ధరకు కొనుగోలు పై, జిన్నింగ్ మిల్లర్ల అభ్యంతరాలను పరిష్కరించారు. ప్రధానంగా రాష్ట్రంలో పత్తి మార్కెట్లో, సీసీఐ. కొనుగోలు కేంద్రాల వద్ద యధాతదంగా కొనుగోళ్లు జరుగుతాయన్నారు. కావున రైతు సోదరులు ఆందోళన చెందనవసరం లేదని అన్నారు. రైతులు వారికి అందుబాటులో ఉన్న సిసిఐ. కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ ల వద్ద తమ పత్తి పంటను నేరుగా అమ్ముకోవచ్చని, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది.

## డిజిటల్ డెంటల్ అవగాహన కార్యక్రమం ఆవిష్కరణ






### -టీడిఎస్ఏ అధ్యక్షులు బాలుసాని మణిదిప్.

సుల్తానాబాద్,నవంబర్-11 (తెలంగాణ పత్రిక):తెలంగాణ డెంటల్ స్టుడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టీడిఎస్ఏ డిజిటల్ డెంటల్ అవేర్నెస్ కార్యక్రమాన్ని సోమవారం సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల, శ్రీవాణి డిగ్రి, పీ.జి కళాశాలలో ఆవిష్కరించారు.టీడిఎస్ఏ అధ్యక్షుడు బాలుసాని మణిదిప్ శ్రీవాణి కళాశాలలో ప్రోజెక్టర్ ద్వారా అవగాహన కార్యక్రమం ప్రిన్సిపల్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం మణిదీప్ దంత సమస్యల పైన అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మణిదీప్ మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో పల్లెలో అవగాహన కల్పించిడానికి పల్లె దంత సేవ ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ సంజీవ్ కుమార్,కృష్ణప్రియ, శ్రీవాణి కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మోషన్ కాలేజీలో కెరీర్ గైడెన్స్ పైన అవగాహన సదస్సు

### - విద్యార్థులు ప్రణాళికతో చదవాలి
### - విద్యార్థులు మారకద్రవ్యాలకు, సైబర్ క్రైమ్ కు దూరంగా ఉండాలి
### -హనుమకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్



హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 11 (తెలంగాణ పత్రపత్రికవిద్యార్థులు మారక ద్రవ్యాలకు, సైబర్ క్రైమ్ లకు దూరంగా ఉండాలని హనుమకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండ నయీమ్ నగర్ లోని మోషన్ కాలేజీలో విద్యార్థులకు కెరియర్ గైడన్స్ పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. నేటి రోజుల్లో యువత సెల్ ఫోన్ పట్ల అప్రమత్తంగా ఉంటూ, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. నగరంలోని విద్యార్థులు ఎక్కువగా డ్రగ్స్ కు, గంజాయి వాటికీ బానిసలుగా మారుతున్నారని, దీని వలన విద్యార్థుల జీవితాలు వారి కుటుంబాలు నాశనం అవుతాయి అని అన్నారు. విద్యార్థులు తమతో తామే పోటీ పడుతు గతం కంటే ఇంకా మంచి మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని కోరారు. సమయం అనేది చాలా విలువైనదని, దానిని వృధా చేయకుండా విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం కష్టపడి చదివి కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, ప్రిన్సిపాల్ ముత్యాల సురేష్, ఏవో మురళి తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో సీనియర్ జర్నలిస్టు మృతి

తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి: కామారెడ్డి జిల్లాపిట్లం మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు దుద్దుపూడి చిరంజీవి సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. పత్రిక రంగాన్ని పిట్లం మండలంలో పరిచయం చేసిన వ్యక్తి చిరంజీవికి మంచి పేరు గుర్తింపు ఉన్నాయని పలువురు పాత్రికేయులుఅన్నారు. చిరంజీవితోనే పత్రిక ద్వారా కథలు స్టోరీలు క్రైమ్ న్యూస్ లు ఎలా రాయాలో ప్రతి ఒక్కరికి నేర్పించారు. అలాగే వృత్తి ధర్మమైన ఫోటోగ్రఫీ పిట్లం మండలానికి వన్నెతెచ్చారు. పిట్లంలో 1980 నుండి ఫోటోగ్రఫీ పరిచయం చేశారు. పిట్లం మండల కేంద్రంలో ఫోటో స్టూడియోలు ఉన్నాయంటే ఆయన వలన గుర్తు చేశారు. సోమవారం నాడు ఆయన చిత్రపటానికి మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు,జర్నలిస్టులు పాల్గొన్నారు.



# రైతాంగ సమస్యల పరిష్కారాలకై పాదయాత్రను విజయవంతం చేద్దాం

## - భారాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్.



కొడిమ్యాల ప్రతినిధి నవంబర్11. (తెలంగాణ పత్రిక) కొడిమ్యాల మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పులి వెంకటేశ్ కార్యకర్తల సమావేశం లో మాట్లాడుతూ మండలం ప్రతిగ్రామంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రైతాంగ సమస్యల పరిష్కారాలకై పాదయాత్రను విజయవంతం చేద్దాం తెలంగాణ రాష్ట్ర రైతాంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని,అధికార పార్టీ పై ఒత్తిడి తెచ్చేందుకై కోరుట్ల నుండి జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయం వరకు కోరుట్ల శాసనసభ సభ్యులు కల్వకుంట్ల సంజయ్ తలపెట్టిన పాదయాత్ర ఈనెల 12వ తేదీ మంగళవారం ఉదయం కోరుట్ల నుండి ప్రారంభం అవుతుండగా చల్ గల్ గ్రామం వద్దనుండి మాజీమంత్రులు కల్రకుంట్ల తారకరామారావు,తన్నీరు హరీష్ రావు, ఎల్.రమణ,రాజేశం గౌడ్, చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్,జిల్లా ముఖ్య నాయకులు పాదయాత్రలో పాల్గొంటారు.అనంతరం జగిత్యాల కొత్త బస్టాండు సమీపం సభలో రైతులనుద్దేశించి మాజీ మంత్రులు మాట్లాడే ఈ కార్యక్రమానికి కొడిమ్యాల మండల గ్రామ అధ్యక్షులు రైతుబంధు సమితి అధ్యక్షులు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని భా రా స కొడిమ్యాల మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# మార్కండేయ దేవాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

సుల్తానాబాద్, నవంబర్-11 (తెలంగాణ పత్రిక): పవిత్ర కార్తీక మాసం సందర్భంగా మండల కేంద్రంలోని పూసాల లోని భక్త మార్కండేయ దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్తీక సోమవారం పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానము ఆధ్వర్యంలో వ్రతములో కూర్చున్న దంపతులకు దాదాపు 50 జంటలకు సత్యనారాయణ స్వామి వారి ప్రతిమలను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వలస నీలయ్య,నల్ల శంకర్, వలస భాస్కర్, పెగడ కిషన్,వలస రాజమౌళి, అడిగొప్పుల లింగమూర్తి, నల్ల వెంకన్న, నల్ల రవి లతోపాటు పూజారులు సుంపటం కార్తికేయ ఆచార్యులు,దత్తాత్రేయ ఆచార్యులు,బోనాల కార్తీక్, ఆచార్యులు,రజనీకాంత్ ఆచార్యులు,రాజేష్ ఆచార్యులతోపాటు పెద్ద



సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే కు సహకరించుదాం..

ముస్తాబాద్ నవంబర్ 11 (తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యములో ముస్తాబాద్ మండలం లోని పోతుగల్ గ్రామం లో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీదర్ రెడ్డి కళా బృందం కళా ప్రదర్శన ఇవ్వడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయా మరియు కుల గణన వివరాల కోసం మన గ్రామం లో జరిగే సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో ఇంటింటికీ వచ్చే ప్రభుత్వ అధికారులకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని కుటుంబ వివరాలు చెప్పే టప్పుడు ఏవిధమైన తప్పులు లేకుండా సమాచారాన్ని అందించాలని కుటుంబ సభ్యులందరి ఆధార్ కార్డులు రేషన్ కార్డు పోన్ నెంబర్ ధరణి పాసు పుస్తకం అందుబాటు లో పెట్టుకోవాలని ఏ విధమైన పత్రాల జీరాక్స్ లు పోటోలు ఇవ్వ వలసిన అవసరంలేదు కుటుంబ సభ్యులందరు ఇంటిలో ఉండాలని లేదు కుటుంబ యాజమాని ఒక్కరూ సమాచారం అందించితే చాలు అదికారుల సమయాన్నివృధా చేయకుండ సమయానుకూలంగా తప్పులు పొరపాట్లు రాకుండ పూర్తి కుటుంబ సమాచారం సర్వే చేసే అధికారులకు సహకరించాలని గ్రామ ప్రజలకు అర్థమయ్యే విధంగా



అవగాహణ కల్పిస్తూ మరియు తెలంగాణ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ పాటల ద్వారా అవగాహనా కల్పించడం జరిగింది. కార్యక్రమములో సాంస్కృతిక సారథి జిల్లా టీమ్ లీడర్ ఎడమల శ్రీదర్ రెడ్డి, కళా కారులు శ్రీరాముల రామచంద్రం ,గడ్డం శ్రీనివాస్, గుగ్గిల్ల పర్శ రాములు,వంతడుపుల గణేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే దేశిని చిన్న మల్లయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

## - 7వ వర్ధంతి వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి పొన్నం మంజుల..

## - బొమ్మనపల్లిలో దేశిని చిన్నమల్లయ్య వర్ధంతి వేడుకలు..

చిగురుమామిడి,నవంబర్ 11(తెలంగాణ పత్రిక):మాజీ ఎమ్మెల్యే దేశిని చిన్న మల్లయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి పొన్న మంజుల తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే దేశిని చిన్నమల్లయ్య 7వ వర్ధంతి వేడుకలకు పొన్నం మంజుల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దేశిని చిన్నమల్లయ్య విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి వారు చేసిన సేవలను గుర్తు చేశారు.నాలుగు సార్లు ఇందుర్తి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా బీసీ బిడ్డగా గెలుపొందారని పేర్కొన్నారు.సర్పంచ్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది పేద బడుగు బలహీన వర్గాల వ్యక్తిగా వారి జీవితం ఎందరికో ఆదర్శం అని అన్నారు.గీత కార్మికుల కోసం,బీసీల కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని పలువురు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో దేశిని చిన్న మల్లయ్య భార్య రాజేశ్వరి,దేశీ నీ లక్ష్మణ్,విప్లవ్ కుమార్,చెప్యాల



సదానందం,అరుణ,శ్యామల, పచ్చిమట్ల ఎల్లవ్వ,పొన్నం అమరేందర్,ధనలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి,మార్క అనిల్ గౌడ్, దాసరి ప్రవీణ్ కుమార్ నేత,మిట్టపల్లి మల్లేశం,వీరగొని విజ్జగిరి,తాళ్లపల్లి రాయమల్లు,మాచమల్ల రమణయ్య, పైడిమల్ల తిరుపతి గౌడ్,పూదరి వేణుగోపాల్ గౌడ్,శ్రీమూర్తి రమేష్ ,దేశిని రాజయ్య,కానుగంటి సత్యం రెడ్డి, షాబుద్దీన్, ఎనగందుల లక్ష్మణ్, పచ్చిమట్ల జగన్,మిట్టపల్లి ఆదర్శ్,కానవేని శివకుమార్, బుర్ర పరశురాములు గౌడ్,గౌడ సంఘం మండల అధ్యక్షుడు బొమ్మగాని వెంకటేశం గౌడ్, ఓరుగంటి భారతీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు

కొడిమ్యాల ప్రతినిధి నవంబర్ 11. (తెలంగాణ పత్రిక) కోడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం రోజున ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా ఇంచార్జి ప్రిన్సిపాల్ కె. వేణు అధ్యాపకులతో కలిసి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్రోద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించాడని,భారత తొలి విద్యాశాఖ మంత్రిగా అన్ని వర్గాల వారికి నాణ్యమైన,సమాన విద్యను అందించుటకు కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి. తిరుపతి, అధ్యాపకులు జైపాల్ రెడ్డి, ప్రమోద్



కుమార్, బాలకృష్ణారెడ్డి, జయశీల, అనిల్ కుమార్, భాస్కర్, ప్రవీణ్ కుమార్, దీక్షిత, ఆఫీస్ సిబ్బంది, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి





## - న్యాయ విజ్ఞాన సదస్సుల్లో సీనియర్ సివిల్ జడ్జి వెంకటేష్..

చిగురుమామిడి,నవంబర్ 11(తెలంగాణ పత్రిక):చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ,సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేష్ తెలిపారు. సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో,చిన్న ముల్కనూర్ లోని మోడల్ స్కూల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సులను ఏర్పాటు చేశారు.ఈ న్యాయవిజ్ఞాన సదస్సు కార్యక్రమానికి జడ్జి వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు సైబర్ క్రైమ్,డ్రగ్స్, చిన్నపిల్లలపై అఘాత్యాలు,ఫోక్సో చట్టం,బడికి వెళ్లాల్సిన పిల్లలను పనిలో పెడితే పెట్టె కేసులపై విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు చెప్పిన మార్గాలను అనుసరించి ముందుకు సాగాలన్నారు.చిన్న వయసులోనే లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని నిరంతరం వాటి కోసం కృషి చేయాలని చెప్పారు.సాంఘిక మద్యమాలకు దూరంగా వుండాలని,వాటిని ఉపయోగించడం వల్ల జీవితంలో విలువైన సమయం వృధా అయిపోతుందని, గృహహింస, వరకట్నం,ఆన్లైన్ నేరాలపైన అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్,పాఠశాల ప్రిన్సిపాల్ తాళ్లపల్లి సుజాత,న్యాయవాది మహేష్,పి ఎల్ వి విశాలి, తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ సేవలు అభినందనీయం

## -పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్

సుల్తానాబాద్,నవంబర్-11 (తెలంగాణ పత్రిక):బెస్ట్ రన్నర్ ఆర్గనైజేషన్ సమస్త సభ్యుల సేవలు అభినందనీయమని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. సోమవారం సుల్తానాబాద్ పట్టణంలోని హైస్కూల్లో విద్యార్థులకు రూ.1,50,000 విలువగల స్కూల్ బ్యాగ్స్, భోజన ప్లేట్లు, లైబ్రరీ పుస్తకాలు, రెండు డెస్క్ టాప్ కంప్యూటర్లు, ఒక జిరాక్స్ ప్రింటర్, సైన్స్ విద్య కోసం ఒక సూక్ష్మదర్శిని తో పాటు విద్యార్థులకు రెండు అల్మారాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కోలేటి దామోదర్ మాట్లాడుతూ, బెస్ట్ ఆర్గనైజేషన్ ఫౌండర్ కోలేటి సతీష్ ఇంత మంచి సామాజిక సేవా కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో సంతోషమని అన్నారు. పేద విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులు అందజేసిన సతీష్ తో పాటు బెస్ట్ రన్నర్ ఆర్గనైజేషన్ వారికి కోలేటి దామోదర్ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి కోలేటి దామోదర్ తో పాటు అతిథులను కోలేటి సతీష్ కుమార్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోలేటి సతీష్ కుమార్, మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ అయిల రమేష్,పెద్దపెల్లి జిల్లా ఆర్యవైశ్య



సంఘం ప్రధాన కార్యదర్శి అల్లంకి లింగమూర్తి, సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, వాసవి క్లబ్ రీజియన్ సెక్రెటరీ బాదం వాని, వాసవి వనిత క్వీన్స్ క్లబ్ అధ్యక్షురాలు జైశెట్టి సుమ, ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ సభ్యులు, బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ సభ్యులు పెగడ చందు, శెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఇమ్మడి అశోక్

పాలకుర్తి,నవంబర్11(తెలంగాణ పత్రిక):తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్( టి పి టి ఎఫ్) జనగామ జిల్లా కౌన్సిల్ సమావేశం నవంబర్ 10 2024 ఆదివారం రోజున జిల్లా కార్యాలయము ఉమాపతి భవనము నందు నిర్వహించబడినది.అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. శ్రీనివాస్ ఎన్నికల అధికారిగా వ్యవహరించగా జిల్లా కమిటీ ఎన్నిక కాబడింది. ఈ కమిటీ నందు జిల్లా ఉపాధ్యక్షుడిగా ఈ.అశోక్,ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ఎస్. శేషగిరిరావు ఎన్నిక కావడం జరిగింది.ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేకు ఉపాధ్యాయులను కేటాయించే సందర్భంగా నిబంధనలు పాటించకుండా కొన్ని పాఠశాలల్లో ప్రధానో పాధ్యాయుని మినహాయించి మిగతా ఉపాధ్యాయులందరికీ డ్యూటీలు వేయడం, కొన్ని పాఠశాలల్లో ఒక్క ఉపాధ్యా యునికి కూడా విధులు కేటాయించ బడక పోవడం వల్ల పాఠశాల నిర్వహణ ఇబ్బందిగా మారింది. దీని వలన విద్యార్థుల బోధన అభ్యసన ప్రక్రియ ఇబ్బందిగా మారింది. అలాగే సర్వేలో నియమించ బడిన ఉపాధ్యాయులు సాయంత్రం ఏడు గంటల వరకు మరియు సెలవు దినాలలో విధులు నిర్వహించడం వల్ల ఇబ్బందులు





ఎదుర్కొంటు న్నారు. మధ్యాహ్నం వేళలో ఉపాధ్యాయులు సర్వేకు వెళ్ళిన సందర్భంలో ప్రజలు పనులకు వెళ్లడం వల్ల సర్వే సకాలంలో పూర్తి కావడం లేదు. కాబట్టి ఉదయం వేళలో సర్వే కొనసాగించుటకు అవకాశం ఇవ్వాలి. సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులు ఎదుర్కొం టున్న ఇబ్బందులను తొలగించాలి.

# సీఎం రిలీఫ్ ఫండ్ 50వేల చెక్కులను అందజేత

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- గూడూరు మండల కేంద్రంలో, మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ మురళి నాయక్ ఆదేశాల మేరకు, గూడూరు వడ్డెర గూడెం కి చెందిన సూర వెంకన్న, చంద్రుగూడెం కి చెందిన, దుర్గాల పావని లకు సుమారు 50 వేల రూపాయల, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డిలు అందజేశారు. వారితో పాటు గూడూరు కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, మహబూబాబాద్ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి. రసూల్, గూడూరు మండల కార్యదర్శి సూర గంగయ్య, గూడూరు టౌన్ కార్యదర్శి సూర శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాసమల్ల రాములు, రూపురెడ్డి వెంకటరెడ్డి, దొడ్డ వెంకటరెడ్డి, సూర గంగయ్య, సూర శ్రీను, టౌన్ యూత్ కాంగ్రెస్



అధ్యక్షుడు వల్లెపు నాగరాజు, జీలుగుల వెంకన్న, హుస్సేన్, మండల సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక కిడ్నాప్ ఆపై అత్యాచారం

## ఇంత జరుగుతున్న పోలీసులు చర్యలు తీసుకోలేదని తల్లిదండ్రుల ఆవేదన



నిర్మల్ జిల్లా ప్రతినిధి–నవంబర్–11–తెలంగాణ పత్రిక:– నిర్మల్ జిల్లా బాసర మండలంలోని ఓ గ్రామంలో మైనర్ బాలికను మాయమాటలు చెప్పి పలుమార్లు అత్యాచారం చేసిన ఘటనలో నాలుగవ నెలలోనే ఆ వ్యక్తిపై స్థానిక బాసర పోలీస్ స్టేషన్ లో ఎఫ్.ఐ.ఆర్ నమోదైనట్లు తల్లిదండ్రులు చెబుతున్నారు. అప్పుడు కేసు నమోదు అయినప్పటికీ అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని దాంతో మళ్లీ ఈనెల నవంబర్ 6వ తేదీన అదే ఆ అమ్మాయిని మాయ మాటలు చెప్పి ఎక్కడికో తీసుకెళ్లినట్లు తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఆరవ తేదీ నుండి నేటి వరకు తమ కూతురి ఆచూకీ తెలియడం లేదని నిర్మల్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారికి ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే బాసర మండలం ఓనీ గ్రామానికి చెందిన కదం ఆనంద్ రావు పాటిల్ 38 సం. అనే వ్యక్తికి పెళ్ళై భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నప్పటికీ అదే గ్రామానికి చెందిన 14 సంవత్సరాల మైనర్ బాలికను మాయమాటలు చెప్పి గతంలో పలుమార్లు బయటకు తీసుకెళ్లి అత్యాచారానికి ఒడిగట్టాడని ఇదే విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఎలాంటి శిక్ష లేకుండానే ఆ వ్యక్తి బయట తిరగడం మళ్లీ ఈనెల ఆరవ తేదీన అదే అమ్మాయిని రాత్రికి రాత్రే బలవంతంగా కిడ్నాప్ చేసి ఎక్కడికి తీసుకువెళ్లాడో తెలియడం లేదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తూ సోమవారం నిర్మల్ పట్టణంలోని పోలీస్ ఉన్నతాధికారి కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు చెబుతున్నారు. గతంలోనే తమ కూతురిని ఇలాగే మాయమాటలు చెప్పి అజాయిత్యానికి ఒడిగట్టిన విషయంలో బాసర పోలీస్ స్టేషన్లు తాము ఫిర్యాదు చేశామని అయినా అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మళ్లీ ఈనెల 6వ తేదీన తమ కూతురిని తీసుకెళ్లాడు అంటూ తల్లిదండ్రులు మీడియాతో విలపిస్తూ మాట్లాడిన మాటలు ఇవి . అప్పుడే ఆ వ్యక్తిపై చర్యలు తీసుకొని ఉండి ఉంటే ఈరోజు తమ కూతురిని కాపాడుకునే వాళ్ళమని తల్లిదండ్రులు విలపిస్తున్నారు. కదం ఆనంద్ రావు పటేల్ కి అదే గ్రామానికి చెందిన జగదీష్ పటేల్ సహకరించడంతో పాటు ఈ పద్ధతి బాగోలేదని తాము ఎన్నిసార్లు చెప్పినప్పటికీ పది లక్షలు ఇస్తాం ఈ విషయాన్ని ఎవరికీ చెప్పొద్దు, ఎలాంటి కేసులకి వెళ్లొద్దు అంటూ బెదిరిస్తున్నారని తెలిపారు. ఇది అంశాన్ని ఫిర్యాదు పత్రంలో పొందుపరుస్తూ జిల్లా పోలీసు ఉన్నతాధికారి కి అందించినట్లు చెబుతున్నారు ఇన్ని రోజులు గడుస్తున్నప్పటికీ తమ కూతురు జాడ కనిపించకపోగా అసలు ఏమైందో అనే అనుమానం వస్తుందని వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాల్సిందిగా కోరుతూ ఘటనకు పాల్పడిన వ్యక్తిపై ఆయనకు సహకరించిన జగదీష్ పటేల్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు పత్రం ద్వారా సమాచారాన్ని పోలీసు ఉన్నతాధికారి కార్యాలయంలో అందజేసినట్లు తల్లిదండ్రులు తెలిపారు.

# పల్వట్ల దొంగతనం నిందితుడిని రిమాండ్ కు తరలించిన పోలీసులు

తెలంగాణ పత్రిక నవంబర్ (11) వట్టిపల్లి సంగారెడ్డి:–దొంగతనం కేసులో ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు జోగిపేట సిఐ అనిల్ కుమార్ తెలిపారు సోమవారం జోగిపేట పోలీస్ స్టేషన్ లోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు గత నెల 21వ తేదీన వట్టిపల్లి మండలం పల్వట్ల గ్రామంలో అర్ధరాత్రి జరిగిన దొంగతనం కేసులో ఒకరిని అరెస్టు చేశామని మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు సిఐ తెలిపారు వెంకట్ రెడ్డి వ్యాపార నిమిత్తం బీదర్ లో స్థిరపడ్డారు అప్పుడప్పుడు గ్రామానికి వస్తుండేవాడు తనతోపాటు కార్ డ్రైవర్ మహిపాల్ రెడ్డిని వెంట తీసుకొని వచ్చేవాడు గ్రామంలో వెంకట్ రెడ్డి తల్లి ఒక్కరే ఉండడాన్ని గమనించిన డ్రైవర్ దొంగతనం చేయాలని ప్లాన్ చేసుకున్నాడు అక్టోబర్ 21వ తేదీన గతంలో దొంగతనం కేసులో మహిపాల్ రెడ్డిని పరిచయమైన మోసిన్ సోహెల్ తో కలిసి పల్వట్లకు అర్ధరాత్రి సమయంలో చేరుకున్నారు. రాత్రిపూట వెంకటరెడ్డి తల్లి సునంద రెడ్డిని నిద్రలేపి ఇంట్లోకి ప్రవేశించి అదును చూసి ఆమె నోట్లో గుడ్డలు కుకీ కాళ్లు కట్టేశారు ఆమె మెడలో ఉన్న నాలుగు తులాల పుస్తెలతాడు బంగారు మాటీలు చెవి రింగులు ఎత్తుకెళ్లారు. సంఘటన పై బాధితులు కుటుంబ సభ్యులు వట్టిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి డ్రైవర్ మహిపాల్ రెడ్డిని సోమవారం బీదర్ ప్రాంతంలో అరెస్టు చేసి విచారించేగా నేరం ఒప్పుకోవడంతో నిందితుడిని రిమాండ్కు పంపుతున్నట్లు తెలిపారు. మరో ఇద్దరు నిందితులు ఉన్నారని అన్నారు. నిందితుడి వద్ద నుంచి పుస్తెలతాడు దొంగతనానికి ఉపయోగించిన బైకు స్వాధీనం చేసుకున్నట్లు సి ఐ అనిల్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో వట్టిపల్లి ఎస్సై విటల్, హెడ్ కానిస్టేబుల్ సుందర్ రాజులు ఉన్నారు

# పండ్ల మార్కెట్ లో రైతులకు ఇబ్బంది లేకుండా చేస్తాం

## -వర్తకుల సహకారంతో మార్కెట్ ని మరింత అభివృద్ధి చేస్తాం-

## మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి



అబ్దుల్లాపూర్ మెట్ నవంబర్ 11 (తెలంగాణ పత్రిక):–అబ్దుల్లాపూర్ మెట్ మండలం బాటసింగారం పండ్ల మార్కెట్ లో నడుస్తున్న క్రయ విక్రయాలను మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి సోమవారం రోజు ఉదయం పాలకవర్గం అధికారులతో కలిసి పరిశీలించారు. మార్కెట్ లో ఉన్న ప్రతి వర్తకుడి అమ్మకాలను తనిఖీ చేసి కొనుగోలు దారులకు రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన పాలకవర్గం. ఈ సందర్భంగా గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన నిర్వాహకం వలన వ్యాపారులు రోడ్డున పడ్డారని, వ్యాపారం సరిగ్గా లేక వర్తకులు చాలా నష్టపోయారని అన్నారు. గౌరవ ప్రజా ప్రభుత్వంలో రైతులకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని కొహెడ లో నూతన మార్కెట్ నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. నూతన పాలకవర్గం సహకారంతో రైతులకు న్యాయం చేస్తామని వచ్చే మామిడి సీజన్లో రైతులకు అధికారులతో మాట్లాడి ఒక ప్రణాళిక తో ముందుకు వెళ్తామని అన్నారు. ఎక్కువ కమిషన్ తీసుకునే వర్తకులపై చర్యలు తప్పవని అన్నారు. రైతు శ్రేయాస్సే మాకు ముఖ్యమని అన్నారు. అధి కారులు, వర్తకులు, కొనుగోలుదారులు, రైతులు పాలకవర్గంతో సమన్వ యం చేసుకొని ముందుకు వెళ్తామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బాస్కర చారి, మార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి, అంజయ్య, మేకం లక్ష్మి, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్, నరసింహ, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గుప్తా, ఇబ్రహీం మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఊరికి దూరంగా.... నిరుపయోగంగా..

## -వసతులు లేవు...పరికరాలు రావు-బోర్డులకే పరిమితమైన క్రీడా ప్రాంగణాలు



తెలంగాణ పత్రిక, కన్నాయిగూడెం నవంబర్ 11:– గత ప్రభుత్వం పప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు ఊరికి దూరంగా... నిరుపయోగంగా మారాయి. కేవలం బోర్డులకే పరిమితమైన క్రీడా ప్రాంగణాలు గ్రామీణ క్రీడాకారులకు ఎలాంటి ప్రోత్సాహం లేకుండా పోయింది. గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులను తీర్చిద్దాలని ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలలో కనీస వసతులు, పరికరాలు లేక పట్టించుకోని పరిస్థితి నెలకొంది. అధికారులు నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ లక్ష్యం నిరుగారితుంది. ఉపాధిహామీ పథకం కింద లక్షలు రూపాయలు ఖర్చు చేసిన వాటి సరైన వసతులు కల్పించకపోవడంతో క్రీడా ప్రాంగణాలు ఎందుకు పనికి రాకుండా పోయాయి. మరికొన్ని మైదానాలు ఊరికి దూరంగా ఏర్పాటు చేయడంతో క్రీడాకారులు అటు వైపు ఇప్పటివరకు కూడా కన్నెత్తి చూడని పరిస్థితి ఉంది. ప్రస్తుతం క్రీడా ప్రాంగణాలలో చెట్లు గడ్డి పేరుక పోయి అస్తవ్యస్తంగా తయారయ్యాయి. మండలంలోని పలు గ్రామపంచా యతీలలో క్రీడా మైదానాల ఏర్పాటుకు అధికారులు ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటికి కేటాయించారు. మైదానాల అభివృద్ధికి ఎన్ఆర్ఈజీఎస్ నుంచి ఏర్పాటు చేసిన క్రీడా మైదానాలు ఆటలు ఆడేందుకు వీలు లేని ఉన్నాయి. గ్రామా ల్లో చాలా చోట్ల ఊరికి దూరంగా, చెరువు శిఖములలో, ఎత్తు వంపులు స్థలాలలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయ డంతో నిరుపయోగంగా మారాయి. ఇప్పటికైనా సంబంధిత అధికా రులు క్రీడా ప్రాణంగాలను వినియోగంలోకి తీసుకువచ్చి గ్రామీణ క్రీడాకా రులను ప్రోత్సహించాలని పలువురు క్రీడాకా రులు కోరుతున్నారు.

# కోటగిరి టిజీ.ఎంఆర్ఎస్. పాఠశాలలో ఘనంగా జాతీయ దినోత్సవం

తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్ 11. కోటగిరి మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో అబ్దుల్ కలాం ఆజాద్ 136వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి మైనార్టీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు మహమ్మద్ ఖాలీక్ తోపాటు ఉపాధ్యాయులు పూలమాల లేసి నివాళులు అర్పించారు. కార్యక్రమం సందర్భంగా మహమ్మద్ ఖాలిక్ మాట్లాడుతూ... ఏపీజే అబ్దుల్ కలాం చేసిన సేవలను మరువలేమని గుర్తు చేశారు. జాతీయ విద్య దినోత్సవం, జాతీయ మైనార్టీ దినోత్సవాలను ఘనంగా జరుపుకుంటు న్నామన్నారు. విశ్వవిద్యాలయాల స్థాపనకు విశేష కృషి చేశారని కొనియాడారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు



మహమ్మద్ ఖాలీక్ డిప్యూటీ వార్డెన్ ఆయాజ్ పాఠశాల ఉపాధ్యాయుల బృందం పీటీ పత్తి సాయికుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా... మక్కువతో చదవాలి

## -డాక్టర్ పడాల తిరుపతి అసిస్టెంట్ ప్రొఫెసర్.



రాయికల్ నవంబర్ 11(తెలంగాణ ప్రతిక): రాయికల్ పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం రోజు 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ పడాల తిరుపతి మాట్లాడుతూ... విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా, మంచి లక్ష్యాన్ని ఏర్పరచుకొని మక్కువతో చదివి ఉన్నతమైనటువంటి విద్యాభ్యాసం కొనసాగించాలని, ర్యాంకులే ప్రామాణికం కాదని నాణ్య మైన విద్య అవసరమని, జీవితకాలం ఉపయోగపడే విద్య అవసరమ ని, మంచి నైపుణ్యాలతో కూడిన విద్య కావాలని, దీనికి ఏకాగ్రతతో కూడిన చక్కటి సమయసారిణి అవసరమని పేర్కొన్నారు. మంచి నైపుణ్యము మరియు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం మన పాఠశాలలో ఉన్నారని, వారి యొక్క సేవలను వినియోగించుకొని అత్యు న్నత లక్ష్యాలు ఇప్పటినుంచి ఏర్పరచుకొని వాటిని చేరుకునే దిశగా విద్యార్థులు నిరంతరం కృషి సల్పాలని, నైపుణ్యాలు లేని విద్య కంటే వైఫల్యాలతో కూడిన విద్య మీ జీవితాన్ని మరింత దృఢంగా ఉంచుతూ, మీలోని అంతర్గత శక్తి సామర్థ్యాలు బయటకు వచ్చేలా చేస్తుందని అ లాంటి విద్యను మన గురువులు అందిస్తున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులను అనునిత్యం పూజించాలని, గౌరవించాలని, గురువుల పట్ల వినయ విధేయతలతో ఉండాలని, మంచి వ్యక్తిత్వం కలిగిన పౌరులు ఈ సమాజానికి అవసరమని, సమాజానికి మనం భవిష్యత్తులో దిశా నిర్దేశం చేయాలని, అది మన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయికల్ నుండే ఆరంభం కావాలని, ఈ భూమి మీద పనికిరాని వస్తువంటూ ఏదీ లేదని, అలాగే పనికిరాని వ్యక్తి ఎవరు ఉండరని మిమ్మల్ని విద్యార్థి దశ నుండే సమాజం పూజించే దిశగా ఒక గొప్పనైన దైవత్వంతో కూడిన శిల్పంగా మలిచే నైపుణ్యం కలిగిన శిల్పులు మన పాఠశాల ఉపాధ్యాయులని పేర్కొన్నారు. చిన్న విషయాలకే, చిన్న లోపాలకి, చిన్న వైఫల్యాలకే కృంగిపోకూడదని, తొందరపాటు నిర్ణయా లు తీసుకోకూడదని, సంయమనంతో, సమన్వయంతో కూడిన ఆలోచనలు మిమ్మల్ని సన్మార్గంలో నడిపించి ఉన్నతమైన శిఖరాలను చేరుస్తాయని, అలాంటి ఆలోచనలు రేకెత్తించే ఉపాధ్యాయులకు మీరుఎప్పుడు కృతజ్ఞతతో ఉండాలని వారు సూచించే సూచనలు అనుసరించాలని పాఠశాలకి గ్రామ మనకు మంచి పేరు తీసుకొచ్చి, రానున్న పరీక్షల్లో విజయ దుందుభి మోగించాలని ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ కళాశాలలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని ప్రభుత్వాలు ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నాయని, ప్రభుత్వ విద్యను కొనసాగిం చాలని పేర్కొన్నారు. అనంతరం ముఖ్య వక్తగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ పడాల తిరుపతిని పాఠశాల ప్రధానాచార్యులు రాయికల్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు పొన్నం రమేష్, ఘనంగా సన్మానించా రు. ఈ కార్యక్రమంలో శివానందం, పారిపెల్లి గంగాధర్, శ్రీకాంత్, సత్యనారాయణ, మల్లేశం, నాగరాజు మరియు తెలుగు భాషా పండి తులు తదితర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట మండలానికి ఉదయం సాయంత్రం నాలుగు ట్రిప్పులు కోరుట్ల డిపో బస్సు




ఎల్లారెడ్డి పేట , తెలంగాణ పత్రిక నవంబర్ 11 :టి జి ఎస్ ఆర్ టి సి కోరుట్ల డిపో కు చెందిన బస్సు మనాల గర్జనపల్లి గ్రామాల మీదుగా వీర్నపల్లి మండల కేంద్రం మీదుగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి ఉదయం రెండు ట్రిప్పులు సాయంత్రం రెండు ట్రిప్పుల చొప్పున సోమవారం బస్సు ను ఆర్టీసీ అధికారులు ప్రారంభించారు, ప్రతిరోజు ఉదయం 6–30 గంటలకు కోరుట్ల డిపో నుండి బయలుదేరి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం లోని బస్టాండు 9 45 నిమిషాలకు చేరుకుంటుందితిరిగి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం నుండి కోరుట్ల కు చేరుకుంటుంది కోరుట్ల బస్టాండ్ నుండి మధ్యాహ్నం మూడు ఎగంటలకు బయలుదేరి సాయంత్రం 6:35 గంటలకు కు ఎల్లారెడ్డిపేట బస్టాండ్ చేరుకుంటుంది, పుల్లారెడ్డిపేట బస్టాండ్ నుండి తిరిగి కోరుట్ల డిపోకు రాత్రి చేరుకుంటుంది, కోరుట్ల డిపో నుండి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి ప్రతిరోజు నాలుగు ట్రిప్పులు బస్సు నడుపుతున్నందుకు కోరుట్ల డిపో మేనేజర్ కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య పార్టీ నాయకులు తదితరులు ఈ యొక్క క్రమంలో పాల్గొన్నారు

# చిన్ననాగారం చిన్నారి- వరల్డ్ సిల్వర్ విజేత..

## ప్రపంచ కరాటె-"లౌక్య శ్రీ గౌడ్"కు వెండి పథకం..




( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 11: వరల్డ్ జూనియర్ కరాటే పోటీలు గోవాలో ని పెండెం స్టేడియంలో ఈనెల 7–10 వరకు జరిగాయి. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన కురిమెల దేవేందర్–కవిత దంపతుల చిన్న కుమార్తె లౌక్య శ్రీ గౌడ్ కరాటే పోటీలకు వెళ్లింది. చిన్నారి చిచ్చర పిడుగు వలె చెలరేగి వెండి పతకాన్ని కైవసం చేసుకుంది. బాలికకు నిర్వాహకులు సిల్వర్ పథకాన్ని మెడలో వేసి సన్మానించి గౌరవించారు. 4వ, తరగతి చదువుతున్న వయసులోనే అసాధారణ ప్రతిభ కనపరచి సిల్వర్ పతకం సాధించడం పట్ల ఆమె తల్లిదండ్రులతోపాటు, మేనమామ బొమ్మెర సతీష్ గౌడ్, గ్రామస్తులు, స్కూల్ టీచర్స్ చిన్నారిని ప్రశంసిస్తూ అభినందించారు. కాగా బాలిక వరంగల్ లోని లిటిల్ మాస్టర్ స్కూల్లో చదువుతోంది. కోచ్ మాస్టర్ పరమేశ్వర వద్ద లౌక్య శ్రీ కరాటే లో శిక్షణ పొందుతోంది.

# ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కులగణన ఇంటింటి సర్వే పరిశీలించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి



బాన్సువాడ ఆర్సి నవంబర్11 తెలంగాణ పత్రిక:కామారెడ్డి జిల్లా బాన్సు వాడ గ్రామీణ మండలం బోర్లం క్యాంప్ దుర్గమ్మ కాలని లో నిర్మాణంలో ఉన్న రెండు పడకల గదులను మరియు డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి స్థానికులు కాలనిలో పలు సమస్యలను పోచారం గారి దృష్టికి తీసుకురాగా అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించా లని ఆదేశించారు. అనంతరం సమాజంలో అందరికీ సమాన అవకాశా లు దక్కాలనే సదుద్దేశంతో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కులగణన ఇంటింటి సర్వే కార్యక్రమంలో బోర్లం గ్రామం లో పాల్గొన్నారు. కులగణన సామాజిక వ్యవస్థలో ప్రస్తుతం ఉన్న అంతరాయా లను తొలగించే ప్రక్రియ, ఇది ఒక గొప్ప నిర్ణయం, ఈ నిర్ణయం దేశానికే దిక్సూచి కాబోతున్నది అని పోచారం తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు

# ఇంటి అద్దె కట్టలేదని యువతీపై కత్తితో దాడి

శంషాబాద్ ప్రతినిధి, నవంబర్ 11, తెలంగాణ పత్రిక.. ఇంట్లో అద్దెకు ఉన్న వారు అద్దె కట్టకపోవడంతో మాటకు మాట పెరిగి కత్తి తో దాడి చేసిన ఘటన అత్తాపూర్ హసన్నగర్లో చోటుచేసుకుంది. ఇంటి యజమాని తన ఇంట్లో అద్దెకు ఉన్న ఓ యువతిపై కత్తితో దాడి చేశాడు. ఇంటి అద్దె కట్టలేదని తీవ్ర ఆగ్రహానికి గురై యువతి చేతికి, తలకు కత్తి పోట్లు పొడిచాడు. తీవ్ర గాయాల పాలైన యువతిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు . ఓ కుటుంబం గత కొన్ని రోజులుగా ఇంటి అద్దె చెల్లించనందువలన ఈ ఘటన చోటు చేసుకుందని స్థానికులు తెలియజేశారు. ఇంటి అద్దె చెల్లించాలని యజమాని అడిగితే అద్దె చెల్లించకపోవడంతో పాటు యజమాని పై దురుసుగ ప్రవర్తించినందుకు ఇంటి యజమాని కరెంటు కట్ చేయడంతో ఇద్దరి మధ్య ఘర్షణ పెరిగిపోయింది. యజమాని పై అద్దెకు ఉంటున్న కుటుంబం దాడికి



ప్రయత్నించడంతో తీవ్రకోపంతో అద్దెకు ఉంటున్న కుటుంబ పై ఇంటి యజమాని కత్తి తో దాడి చేశాడు. సంఘటన స్థలానికి స్థానిక అత్తాపూర్ పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# వరుణ్ తేజ్ మాస్ ఫీస్ట్..
## మట్కా రన్ టైం ఎంతో తెలుసా..?



పీరియాడిక్ బ్యాక్ డ్రాప్‌లో టాలీవుడ్ యాక్టర్ వరుణ్ తేజ్‌హీరోగా నటిస్తోన్న చిత్రం మట్కా. పలాస 1978 ఫేం డైరెక్టర్ కరుణకుమార్ కాంపౌండ్ నుంచి వస్తోన్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. పాన్ ఇండియా కథాంశంతో వస్తోన్న ఈ మూవీకి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. మట్కా తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో నవంబర్ 14న గ్రాండ్‌గా విడుదలవుతోంది. ఈ నేపథ్యంలో వరుణ్ తేజ్ టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో సెన్సార్ అప్‌డేట్ వచ్చేసింది. సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి క్లీన్ యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. టైటిల్స్‌తో కలిపి సినిమా పూర్తి నిడివి 2 గంటల 39 నిమిషాలు. తాజా సమాచారం ప్రకారం మాస్ ఫీస్ట్‌లా సినిమా ఉండబోతుందట. వరుణ్ తేజ్ వన్ ఆఫ్ ది బెస్ట్ యాక్టింగ్‌తో.. అద్భుతమైన స్క్రీన్ ప్రజెంటేషన్‌తో సాగేలా ఉండనుందని ఇన్‌సైడ్ టాక్. సహాయక పాత్రల్లో నటిస్తున్న మీనాక్షిచౌదరి, నోరా ఫతేహి పాత్రలు సినిమాపై ప్రభావం చూపించేలా సాగనున్నాయట. అజయ్ ఘోష్, బొమ్మాళి రవిశంకర్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మట్కా యాక్షన్, ఎమోషన్స్, అద్భుతమైన పర్‌ఫార్మెన్స్‌ల కలయికతో సాగే ఇంటెన్స్ గ్యాంగ్ స్టర్ డ్రామా అని ఇప్పటికే జీవి ప్రకాశ్ కుమార్ క్లారిటీ ఇచ్చేశాడని తెలిసిందే. ఈ చిత్రాన్ని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు.

# సైలెంట్‌గా డైరెక్టర్ క్రిష్ వెడ్డింగ్..

టాలీవుడ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి డైరెక్టర్ ఇంట వెడ్డింగ్ బెల్స్ మోగనున్నాయంటూ నెట్టింట వార్తలు హల్ చల్ చేస్తున్న విషయం తెలిసిందే. క్రిష్ హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ ప్రీతి చల్లాను త్వరలోనే పెండ్లి చేసుకోబోతున్నట్టు వార్తలు తెరపైకి వచ్చాయి. అయితే ఎవరూ ఊహించని విధంగా సైలెంట్‌గా పెండ్లి పీటలెక్కేశాడు క్రిష్. హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ ప్రీతి చల్లాను వివాహం చేసుకున్నాడు క్రిష్. పెండ్లికి సంబంధించిన ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇవాళ మనం డాక్టర్ ప్రీతి చల్లా జీవితంలో ఒక అందమైన కొత్త అధ్యాయాన్ని జరుపుకుంటున్నాము. కొత్త జీవితంలోకి అడుగుపెడుతున్న తరుణంలో ఆమె ప్రయాణంలో అంతులేని ఆనందం, నవ్వుల కలయిక ఉండాలని కోరుకుంటున్నామని ప్రీతి చల్లా టీం సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని అందరితో పంచుకుంది. క్రిష్‌కు ఇది రెండో పెండ్లి. మొదటి భార్య కూడా డాక్టర్ కాగా క్రిష్ ఆమెకు విడాకులిచ్చిన విషయం తెలిసిందే. గమ్యం, వేదం, కంచె లాంటి సినిమాలతో డైరెక్టర్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు క్రిష్. ప్రస్తుతం పవన్ కల్యాణ్ నటిస్తోన్న హరిహరవీమల్లుపై వర్క్ చేస్తున్నాడు. ఈ సినిమాకు జ్యోతికృష్ణ కూడా డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. క్రిష్ మరోవైపు అనుష్కా శెట్టితో ఘాటి సినిమా తెరకెక్కిస్తున్నాడు.



# మరోసారి థియేటర్లలో ప్రభాస్ కల్కి 2898 ఏడీ..!



ప్రభాస్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం కల్కి 2898 ఏడీ. సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించాడు. ఈ మూవీని వైజయంతీ మూవీస్ తెరకెక్కించింది. ప్రపంచవ్యాప్తంగా జూన్ 27న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ. 1100 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. ఇప్పటికే ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లు రాబట్టిన ఈ చిత్రం త్వరలో జపాన్‌లో కూడా సందడి చేయబోఉతంది. తాజా సమాచారం ప్రకారం జనవరి 3 2025న జపాన్‌లో గ్రాండ్‌గా విడుదల కానుంది. కల్కి 2898 ఏడీ రికార్డ్ బ్రేకింగ్ సక్సెస్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి. మరి జపాన్‌లో ఈ సైన్స్ ఫిక్షన్ ప్రాజెక్ట్‌ను ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం కల్కి 2898 ఏడీ హిందీ వెర్షన్ నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుండగా.. అమెజాన్ ప్రైమ్ వీడియోలో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ భామలు దీపికా పదుకొనే, దిశా పటానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. లెజెండరీ యాక్టర్లు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశుపతి ఇతర కీలక పాత్రలు పోషించగా.. బెంగాలీ నటుడు శాశ్వత ఛటర్జీ విలన్‌గా నటించాడు.

# విజయ్ దేవరకొండ ప్రైవేట్ ఆల్బమ్ 'సాహిబా' ప్రోమో రిలీజ్

రౌడీ హీరో విజయ్ దేవరకొండ బాలీవుడ్‌లో ప్రైవేట్ ఆల్బమ్ చేస్తున్న విషయం తెలిసిందే. హీరియే పాటతో క్రేజ్ తెచ్చుకున్న బాలీవుడ్ సెన్సేషనల్ సింగర్ జాస్లీన్ రాయల్ విజయ్‌తో ఈ ఆల్బమ్ చేస్తుంది. 'సాహిబా' అంటూ ఈ ఆల్బమ్ రానుండగా.. ఇందులో విజయ్ సరసన రాధిక మోహన్ నటిస్తుంది. ఇప్పటికే రాధికా-జస్లీన్ రాయల్ కాంబినేషన్‌లో వచ్చిన 'నైజానా' సాంగ్ సూపర్ సెన్సేషనల్ హిట్‌గా నిలిచింది. దీంతో ఈ సాంగ్ ఎలా ఉండబోతుందని ప్రేక్షకుల ఎదురుచూస్తున్నారు. ఈఆల్బమ్‌కి సంబంధించి ఇప్పటికే ఫస్ట్ లుక్‌లు విడుదల చేయగా.. ఆకట్టుకుంటున్నాయి. ఈ సాంగ్‌ను నవంబర్ 15న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా 'సాహిబా' ఆల్బమ్ నుంచి ప్రోమోను విడుదల చేసింది. ప్రోమో చూస్తుంటే ఇందులో విజయ్ ఫొటోగ్రాఫర్‌గా కనిపించబోతున్నాడు.




# ఫౌజి హీరోయిన్ పై ముందే కన్నేశారు కానీ..?

రెబల్ స్టార్ ప్రభాస్ లీడ్ రోల్ లో సీతారామం డైరెక్టర్ హను రాఘవపుడి డైరెక్షన్ లో ఒక సినిమా రాబోతుంది. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మించనున్నారు. సినిమాలో హీరోయిన్ గా కొత్త అమ్మాయి ఇమాన్విని తీసుకున్నారు. సోషల్ మీడియాలో తన డ్యాన్స్ తో క్రేజీ ఫాలోవర్స్ ని ఏర్పరచుకున్న ఇమాన్వి ప్రభాస్ తో లక్కీ ఛాన్స్ అందుకుంది. ఐతే ఇమాన్వి ప్రభాస్ సినిమా ఆఫర్ రావడానికి ముందే టాలీవుడ్ నుంచి మరో ఆఫర్ అనుకున్నారట. బుల్లితెర మీద జబర్దస్త్ కామెడీతో సూపర్ క్రేజ్ తెచ్చుకున్న సుడిగాలి సుధీర్ ఇప్పుడు హీరోగా మారి సినిమాలు చేస్తున్నాడు. సాఫ్ట్ వేర్ సుధీర్ నుంచి సుధీర్ లీడ్ రోల్ లో సినిమాలు వస్తున్నాయి. ఐతే ఈ క్రమంలో సుధీర్ లీడ్ రోల్ లో జి.ఓ.ఏ.టి సినిమా ఒకటి వస్తుంది. సినిమా కొన్నాళ్లుగా సెట్స్ మీద ఉంది. త్వరలో రిలీజ్ కాబోతున్న ఈ సినిమాలో సుధీర్ సరసన దివ్యభారతి హీరోయిన్ గా నటించింది. ఐతే సుధీర్ గోట్ సినిమాలో మొదట హీరోయిన్ గా ఇమాన్విని అనుకున్నారట. సోషల్ మీడియాలో ఆమె డ్యాన్స్ లు చూసి గోట్ సినిమాలో ఆమెను తీసుకోవాలని ట్రై చేశారట.



# మహేశ్, రాజమౌళి ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా బ్రిటిష్ భామ..



దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. %ఖూవీదీ%29 అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పట్టాలెక్కుతుందా అని అటు బాబు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ తెగ ఎదురుచూస్తున్నారు. హాలీవుడ్ సినిమాను తలపించేలా ఈ సినిమా ఉండబోతుందని రాజమౌళి ఈ సినిమా గురించి ఇప్పటికే హింట్ ఇచ్చా డు. దీంతో మూవీ ఎలా ఉండబోతుందని అందరూ ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. మరోవైపు ఈ సినిమాను రూ.1000 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించబోతున్నట్లు సమా చారం. ఇప్పటికే సినిమా షూటింగ్ లోకేషన్స్ కోసం రాజమౌళి కెన్యా అంతా తిరిగి వచ్చాడు. అయితే తాజా గా మూవీలో హీరోయిన్‌కి సంబంధించి ఒక వార్త సోష ల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో ఫిమేల్ లీడ్ రోల్‌లో హాలీవుడ్ హీరోయిన్ భారత సంత తికి చెందిన నవోమి స్కాట్ను తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై నవోమితో రాజమౌళి చర్చలు కూడా జరిపాడని వార్తలు వస్తున్నాయి. కాగా దీనిపై జక్కన్న నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. మరోవైపు రాజమౌళి కొడుకు కార్తికేయ కూడా ఇప్పటికే నవోమి స్కాట్‌ను ఇన్‌స్టాలో ఫాలో అవుతుండ దంతో ఈ రూమర్స్ నిజం అయ్యేలా కనిపిస్తున్నాయి, ఇక నవోమి స్కాట్ విషయా నికి వస్తే.. ఇంగ్లాడులో పుట్టిన భారత సంతతికి చెందిన మహిళ. నవోమి అమ్మ ఉషా స్కాట్ గుజరాతీ నుంచి ఇంగ్లాండుకు వలస వెళ్లింది. సినిమాల విషయానికి వస్తే.. అల్లాద్దిన్, విజర్డ్స్,ఛార్లీస్ ఎంజెల్స్,స్మైల్ వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది నవోమి.

# పుష్ప 2 ట్రైలర్.. అసలైన ఆయుధం రెడీ!




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న బిగ్ బడ్జెట్ పాన్ ఇండియా సినిమా "పుష్ప 2: ది రూల్" కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ భారీ సినిమా ట్రైలర్ ను ఎప్పుడు విడుదల చేస్తారు అనే విషయంలో అనేక రకాల గాసిప్స్ పుట్టుకొచ్చాయి. ఇక ఫైనల్ గా ఒక పవర్ఫుల్ పోస్టర్ తో విడుదల తేదీని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. పుష్ప సినిమాకు అసలైన ఆయుధం ట్రైలర్ అనే చెప్పాలి. ట్రైలర్ కంటెంట్ తో ఎట్రాక్ట్ చేయగలిగితే ఓపెనింగ్స్ 250 కోట్లు దాటే అవకాశం ఉంటుంది. అయితే దర్శకుడు సుక్కు ఫ్యాన్స్ అంచనాలకు తగ్గట్టుగానే ట్రైలర్ ను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇక నవంబర్ 17న సాయంత్రం 6:03 గంటలకు ట్రైలర్ విడుదల కానుంది. ఈ ప్రత్యేక సందర్భాన్ని ఘనంగా జరిపేందుకు బిహార్‌లోని పాట్నా నగరంలో భారీ ఈవెంట్ ఏర్పాటు చేయనున్నారు. పోస్టర్ విషయానికి వస్తే, ఇందులో అల్లు అర్జున్ తన పుష్పరాజ్ క్యారెక్టర్‌లో మెస్మరైజ్ చేస్తున్నాడు. బ్యాక్‌గ్రౌండ్‌లో భారీ కంటైనర్ యార్డ్ మధ్యలో అల్లు అర్జున్, గంభీరమైన లుక్‌తో, తుపాకీ భుజాన వేసుకొని వస్తున్న పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ స్టైల్, మేకోవర్, పోస్టర్‌లో చూపించిన విజువల్ కారణంగా ట్రైలర్ పై అంచనాలు మరింత పెరిగాయి. పుష్పరాజ్ పాత్రలో అల్లు అర్జున్ తన అభిమానులకు మరోసారి ఊరమాస్ లుక్‌ను అందించనున్నారు.
మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న పుష్ప 2 సినిమా డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తొలి భాగం "పుష్ప: ది రైజ్" బ్లాక్ బస్టర్‌గా నిలవడంతో రెండో భాగం పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సారి పుష్పరాజ్ పాత్రలో రాజకీయ అంశాలు, పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో నెక్స్ట్ లెవెల్ ఎంటర్టైన్మెంట్‌ని అందించనున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ ట్రైలర్ విడుదల అవుతుందనే వార్తతోనే అభిమానుల్లో ఉత్సాహం మరింతగా పెరిగింది. మైత్రి మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా 350 కోట్ల భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో అల్లు అర్జున్‌తో పాటు రష్మిక మందన్న, ఫహద్ ఫాసిల్, అనసూయ భరద్వాజ్ వంటి స్టార్ కాస్ట్ నటిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించడంతో పాటలు, నేపథ్య సంగీతం ప్రేక్షకులను మరింత ఆకట్టుకోనున్నాయి. ఇక ఈ ట్రైలర్ పుష్పరాజ్ క్యారెక్టర్‌ను కొత్త కోణంలో చూపించనుందట. డిసెంబర్ 5న సినిమా విడుదలకు ముందుగానే నవంబర్ 17న విడుదలయ్యే ఈ ట్రైలర్ ప్రేక్షకుల అంచనాలను పెంచేలా ఉండబోతోందని అభిమానులు భావిస్తున్నారు. అయితే సినిమాకు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించే విషయంలో మార్పులు జరిగినట్లు ఇటీవల టాక్ వచ్చిన విషయం తెలిసిందే. దేవి శ్రీ ప్రసాద్ ను కాదని తమన్ చేతికి ఆ బాధ్యత అప్పగించారని టాక్. ఇక ట్రైలర్ కు కూడా తమన్ ఉండనున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఫైనల్ గా ట్రైలర్ తో ఈ వర్క్ పై ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. మరి తమన్ ఏ స్థాయిలో ఆకట్టుకుంటాడో చూడాలి.

## పుష్ప 2 ట్రైలర్.. అసలైన ఆయుధం రెడీ!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న బిగ్ బడ్జెట్ పాన్ ఇండియా సినిమా "పుష్ప 2: ది రూల్" కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ భారీ సినిమా ట్రైలర్ ను ఎప్పుడు విడుదల చేస్తారు అనే విషయంలో అనేక రకాల గాసిప్స్ పుట్టుకొచ్చాయి. ఇక ఫైనల్ గా ఒక పవర్ఫుల్ పోస్టర్ తో విడుదల తేదీని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. పుష్ప సినిమాకు అసలైన ఆయుధం ట్రైలర్ అనే చెప్పాలి. ట్రైలర్ కంటెంట్ తో ఎట్రాక్ట్ చేయగలిగితే ఓపెనింగ్స్ 250 కోట్లు దాటే అవకాశం ఉంటుంది.



## దర్శకుడు రామ్ గోపాల్ వర్మపై కేసు నమోదు

టాలీవుడ్ వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మపై కేసు నమోదు అయ్యింది. ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం పోలీస్ స్టేషన్‌లో ఐటీ చట్టం కింద వర్మపై కేసు నమోదు చేశారు పోలీసులు.
వ్యూహం సినిమా సమయంలో టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, నారా బ్రాహ్మణిలను కించపరిచేలా రామ్ గోపాల్ వర్మ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినందుకు గాను మద్దిపాడు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి రామలింగం ఈ కేసును పెట్టాడు. ఇక రామలింగం ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు వర్మపై కేసు నమోదు చేశారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# ది షీల్డ్ సఫల స్వీయరక్షణ శిక్షణ శిబిరం

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి , తెలంగాణ పత్రిక నవంబర్ 11**:రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని త్రివర్ణ సంకల్ప శక్తి సంస్థ, ది షీల్డ్ కాంబాట్ టాక్టికల్ స్వీయరక్షణ శిక్షణ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గీతానగర్‌లో బాలికలకు స్వీయరక్షణ శిక్షణ శిబిరం నిర్వహించారు. బాలికలకు వారి భద్రత, శ్రేయస్సును నిర్ధారించేందుకు అవసరమైన నైపుణ్యాలను అందించడం ఈ శిబిరం లక్ష్యం.శిక్షణ ప్రధానాంశాలు:- స్వీయరక్షణ శారీరక అంశాలు- పరిస్థితి ప్రతిచర్య శిక్షణ- కేస్ స్టడీస్, దృశ్యాల ఆధారిత శిక్షణ- భావోద్వేగ స్వీయరక్షణ- సైబర్ భద్రత ప్రావీణ్యం- అత్యాచార, మోసపూరిత వ్యవహారాల నుంచి రక్షణ పద్ధతులు- బాలల అప?శిక్షణ ఇచ్చినవారు:ఎన్. సంతోష్ కుమార్, వ్యవస్థాపకుడు మరియు చీఫ్ ఇన్‌స్ట్రక్టర్, ది షీల్డ్ కాంబాట్ టాక్టికల్ స్వీయరక్షణ శిక్షణ సంస్థ- శిక్షణ సహాయకులు:- బి. పవన్ కుమార్- ఎల్. శ్రీకాంత్- బి. ప్రవీణ్ కుమార్- ఎం. కోటేశ్- వి. రాకేశ్- దిలీప్- సౌమ్యనిర్వాహకుడు:- కీసరి. నాగరాజు, వ్యవస్థాపకుడు, త్రివర్ణ సంకల్ప శక్తి సంస్థముఖ్య అతిథులుగా జిందం కళావతి చక్రపాణి ,మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కావూరి. అనిత , సీనియర్ నేత చంద్రకళ , ఇల్లంతకుంట మహిళ కాంగ్రెస్ ఉపధ్యక్షురాలు కీసరి .సుజాత పాల్గొన్నారు.బిఉద్దేశ్యం:బివిద్యార్థులకు వారి స్వీయరక్షణకు అవసరమైన నైపుణ్యాలను అందించడం, వారి విశ్వాసాన్ని పెంపొందించడం మరియు భద్రత మరియు అవగాహన సంస్కృతిని ప్రోత్సహించడం ఈ శిక్షణ లక్ష్యం. శారీరక, భావోద్వేగ మరియు సైబర్ ఆధారిత హాని వంటి వివిధ ముప్పులను పరిష్కరించడానికి శిక్షణ రూపొందించబడింది.ప్రతిస్పందన:విద్యార్థుల నుంచి ఈ శిక్షణ శిబిరానికి అద్భుతమైన స్పందన లభించింది. విద్యార్థులు శిక్షణ సెషన్లలో చురుకుగా పాల్గొన్నారు. నిర్వాహకులు మరియు శిక్షకుల నైపుణ్యం మరియు నిబద్ధతకు ప్రశంసలు కురిపించారు.ఉదహరింపు:"విద్యార్థులకు స్వీయరక్షణ నైపుణ్యాలను అందించడానికి, వారి భద్రత మరియు శ్రేయస్సును నిర్ధారించడానికి మేము నిబద్ధులమై ఉన్నాము. ఈ శిక్షణకు తోడ్పడిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గీతానగర్ ప్రిన్సిపాల్ శారద గారికి, ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు. భవిష్యత్తులో ఇలాంటి శిక్షణ శిబిరాలను నిర్వహించడానికి మేము ఆశిస్తున్నాము." -కీసరి. నాగరాజు, వ్యవస్థాపకుడు,త్రివర్ణ సంకల్ప శక్తి సంస్థ%ళి8919488226ి%ఎన్. సంతోష్ కుమార్,వ్యవస్థాపకుడు మరియు చీఫ్ ఇన్‌స్ట్రక్టర్,ది షీల్డ్ కాంబాట్ టాక్టికల్ స్వీయరక్షణ శిక్షణ సంస్థ%ళి8019133771ి




## హోప్స్ ఫర్ లైఫ్ ఆధ్వర్యంలో డిక్షనరీల వితరణ




**పాలకుర్తి,నవంబర్11 (తెలంగాణ పత్రిక)**:జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గ్రామ జడ్పిహెచ్ఎస్ నందు హోప్స్ ఫర్ లైఫ్ స్వచ్ఛంద సంస్థ వల్లె రాజిరెడ్డి ప్రతినిధి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు శైలజ చేతుల మీదుగా 8 ,9 పదవ తరగతి విద్యార్థులకు డిక్షనరీలను అందజేశారు వచ్చే సంవత్సరం పిల్లలు చక్కగా చదివినట్లయితే ఆరో తరగతి బాగా చదివే విద్యార్థులకు కూడ మరింత స్టడీ మెటీరియల్ ఇస్తామని హోప్ ఫర్ లైఫ్ ప్రతినిధి రాజిరెడ్డి విద్యార్థులకు తెలిపారు

## అధికారి మారిన...పేరు మారెలే..!




**తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి:** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి కొన్ని రోజుల క్రితం బదిలీపై వెళ్లిన యాదగిరి. నూతన పంచాయతీ కార్యదర్శి గా బలరాం వీధిలో చేరారు. బదిలీ అయిన సెక్రెటరీ యాదగిరి పేరు మాత్రమే బోర్డులో ఉంది. అధికారులు మారినా వారి పేరుమీద ఉన్న బోర్డులు మాత్రం మార్చలేదు. దీంతో పిట్లం గ్రామపంచాయతీ కార్యాలయంలోకి వివిధ పని నిమిత్తం వచ్చే వారు అధికారులు అందుబాటులో లేని సమయంలో అక్కడే ఉన్న నేమ్ బోర్డులో అధికారికి ఫోన్ చేస్తున్నారు.

ఒకవేళ స్పందించినా తాము వేరే మండలానికి బదిలీపై వచ్చామని సమాచారం ఇస్తున్నారు. ఈనేపథ్యంలో ఎవరికి చెప్పాలో అర్థంకాక గ్రామ ప్రజలు ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహించిన యాదగిరి కొన్ని రోజుల క్రితం బదిలీపై వెళ్లారు. అయినా గ్రామపంచాయతీ కార్యాలయంలో మాత్రం వారి పేర్లతోనే నేమ్ బోర్డులు దర్శనమిస్తుండటం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నేమ్‌బోర్డులో పేర్లు మార్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# దేశానికి రోల్ మోడల్ గా విద్య వ్యవస్థ

**గంగాధర మైనార్టీ గురుకుల పాఠశాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు**

**-ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**గంగాధర టౌన్, నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)** :కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మదుర నగర్ లో గల మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం హాజరయ్యారు. అనంతరం మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆజాద్ గొప్ప విద్యావేత్త, లౌకికవాది, పిల్లలతో కూడిన జీవితాన్ని గడిపిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. 34 ఏండ్ల వయస్సులోనే భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికై, మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంటి వారితో పనిచేసి వారి మన్ననలు అందుకున్న మహోన్నత వ్యక్తి మౌలానా అబ్దుల్ కలాం ఆజాదని కొనియాడారు. గత ప్రభుత్వ%శీ%లో గురుకుల పాఠశాలలను స్థాపించి అద్దె భవనాల్లో అసౌకర్యాల మధ్య నిర్వహించారని, గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారి బంగారు భవిష్యత్తు కోసం 40 శాతం డైట్ చార్జీలను పెంచిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు.గత 10 ఏళ్లలో అప్పటి బీఆర్ఎస్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిందని, తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విద్యా వ్యవస్థను పర్యవేక్షిస్తూ నిర్వీర్యమైన విద్యావ్యవస్థను తిరిగి గాడిలో పెట్టడానికి కృషి చేస్తున్నారని అన్నారు. విద్య వ్యవస్థను దేశానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దడానికి సీఎం




రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దమ్మని రాము, ఎంఆర్ఓ అనుపమ, ఎంపీఓ జనార్ధన్ రెడ్డి, ఎస్సై జి. నరేందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల వెనకబడిన ప్రాంతాల నిరుపేదల అభ్యున్నతికి అధికారులు చిత్త శుద్ధితో కృషి చేయాలి

**- వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి కోసం నీతి ఆయోగ్ సంపూర్ణత అభియాన్ కార్యక్రమం**

**-కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్...**





ములుగుజిల్లా నవంబర్11 తెలంగాణ పత్రిక (ములుగు జిల్లా ప్రతినిధి) మారుమూల వెనకబడిన ప్రాంతాల నిరుపేదల అభ్యున్నతికి అధికారులు చిత్త శుద్ధితో కృషి చేయాలని, 2028 సంవత్సరం నాటికి ఆర్థిక ప్రగతిలో భారత్ మూడో స్థానంలో ఉండే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయమంత్రి, బండి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం ములుగు జిల్లా పర్యటనలో భాగంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ గారికి, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఎస్పి శబరిష్,ఐటిడిఏ పి.ఓ.చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ ఎన్. వెంకటేష్ లు పూల మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్,**పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.** అక్కడ నుండి బయలు దేరి కలెక్టరేట్ సమావేశ మందిరంలో కేంద్ర హెూం వ్యవహారాలశాఖ సహాయ మంత్రి బండిసంజయ్ కుమార్ సంపూర్ణత అభియాన్ కార్యక్రమంపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి పై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ఇచ్చారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ద్వారా జరుగుతున్న అభివృద్ధిని వివరించి సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ, రామప్ప గురించి వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జిల్లాలో ఉన్న వెనుకబడిన మండలం కన్నాయిగూడెంలో నీతి సూచికలను జూలై నుంచి సెప్టెంబర్ వరకు జరిగిన సంపూర్ణత అభియన్ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నా రు. నీతి అయోగ్ జిల్లాలో సూచించిన ఆరు ఇండికేటర్లను మరియు మండలంలో సూచించిన ఇండికేటర్ లను పురోగతి వాటిఅమలు లోఎదురవుతున్న సమస్యల గురించి అధికారులకు అడిగి తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ దేశ సమగ్ర అభివృద్ధి కోసం సంక్షేమ ఫలాలు అందరికీ అందించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. 2018 సంవత్సరంలో భారతదేశం ఆర్థిక ప్రగతిలో 11వ స్థానంలో ఉండేదని ప్రస్తుతం ఐదవ స్థానానికి చేరిందని,2028 సంవత్సరానికి మూడవ స్థానానికి తీసుకురావాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. దానిలో భాగంగానే దేశవ్యాప్తంగా నీతి ఆయోగ్ ద్వారా సంపూర్ణత అభియాన్ కార్యక్రమానికి చేపట్టడం జరిగిందని తెలిపారు. దేశంలోని వెనుకబడ్డ ప్రాంతాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం తీసుకురావడం జరిగిందని తెలిపారు. సంపూర్ణత అభియాన్ లో భాగంగా ముఖ్యంగా వెనుకబడ్డ ప్రాంతాలలో కనీస అవసరాలు విద్య, వైద్యం, ఆరోగ్యం , పారిశుధ్యం అంశాలలో అభివృద్ధికి మొదటగా2018సంవత్సరంలో దేశవ్యాప్తంగా 112 జిల్లాలను ప్రామాణికంగా తీసుకొని అమలు చేయడం జరిగినదని తెలిపారు. తదుపరి 2023 సంవత్సరం లో దేశవ్యాప్తంగా 500 ప్రత్యేక బ్లాక్ లను గుర్తించి ఆ ప్రాంతాలలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 10 బ్లాక్ లను ఎంచుకోవడం జరిగిందని, అందులో భాగంగానే ములుగు జిల్లాలోని కన్నాయిగూడెం మండలాన్ని ఎంచుకోవడం జరిగిందని ఆరు ప్రామాణిక అంశాలుగా తీసుకొని లక్ష్యాన్ని ఏ మేరకు చేరుకోవడంలో ఎలాంటి అవాంతరాలు తలెత్తుతున్నాయి తదితర అంశాల ను తెలుసు కోవడం కోసమే ఈరోజు ములుగు జిల్లాకు రావడం జరిగిందని పేర్కొన్నారు. సంపూర్ణత అభియాన్ కార్యక్రమంపై పూర్తిస్థాయిలో అందరికీ అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. మళ్లీ త్వరలోనే సంపూర్ణత అభియాన్ కార్యక్రమంపై సమీక్ష సమావేశం పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు ప్రాంతం మొదటి స్థానంలో నిలిచేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. అనంతరంవెంకటాపూర్ మండలంలోనీ లింగాపూర్ గ్రామం నంది పహాడ్ గుత్తి కాయ గూడెంలో సి ఎస్ ఆర్ నిధులతో అభివృద్ధి చేయబడిన స్వచ్ఛమైన తాగునీటి కోసం బోర్‌వెల్, వాటర్ ట్యాంక్, కమ్యూనిటీ టాయిలెట్లు, కమ్యూనిటీ షెడ్, కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, కేంద్ర హెూం వ్యవహారాల శాఖ పి.ఎస్. ఆంధ్ర వంశి ఐఎఎస్,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి. ఓ. చిత్ర మిశ్రా లతొ కలసి పరిశీలించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంను సందర్శించి చిన్న పిల్లలకు అన్న ప్రసన, గర్భిణీ స్త్రీలకుశ్రీమంతం,విద్యార్థులకు అక్షరాభ్యాసం చేశారు. కేంద్ర మంత్రి ప్రజలతో సూచిక అమలు వివరాలను తెలుసుకున్నారు. 12 సూచికలైన విద్య, వైద్యం, వ్యవసాయం పౌష్టికా హారం, సామాజిక అభివృద్ధి రంగలో లో భాగంగా ప్రతి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, ప్రతి సెకండరీ పాఠశాలలో విద్యుత్ కనెక్షన్, వైద్యంలో గర్భిణీ నమోదు మొదటి మూడు నెలలలో బిపి మరియు డయాబెటిస్ స్క్రీనింగ్, చిన్నపిల్లల టీకాల విషయం గురించి ఆరా తీశారు. వ్యవసాయ రంగంలో రైతులకు సాయిల్ హెల్త్ కార్డ్స్ పంపిణీ, సామాజిక అభివృద్ధిలో ప్రతి మహిళా సంఘానికి లోన్ల పంపిణీ, జిల్లా మరియు మండలము పౌష్టికాహారంలో ఐసీడీఎస్ నమోదైనప్రతి గర్భిణీ పౌష్టికాహారం అందించాలని సంపూర్ణత అభియాన్ ముఖ్య ఉద్దేశం, ప్రతి చిట్టచివర ఉన్న అభివృద్ధికి దూరంగా ఉన్నా ప్రదేశాలలో నివసిస్తున్న ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని నీతి అయోగ్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రోగ్రాం గురించి ఆరా తీశారు. సంపూర్ణత ముఖ్య ఉద్దేశం 100% నీతి ఆయోగ్ సూచించిన ఇండికేటర్లను ప్రతి చివరి వ్యక్తికి అందేలా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. లింగాపూర్ గ్రామంలో రైతులతో మరియు మహిళా స్వయం సంఘాలతో గర్భిణి స్త్రీలతో వారికి కేంద్రం నుంచి మరియు రాష్ట్రం నుంచి అందుతున్న పథకాల గురించి చర్చించారు.జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ జిల్లా లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఫలితం గా మాతృ మరణాల రేట్, శిశు మరణాల రేటు తగ్గాయని పేర్కొన్నారు. సమ్మక్క, సారలమ్మ యూనివర్సిటీ తరగతులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ముందుకు పోతున్నామని తెలిపారు. రాష్ట్రంలో జిల్లాను అన్ని రంగాల్లో ముందు ఉంచేందుకు అధికారులు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి, పి.ఎస్.లను శాలువా తో కలక్టర్ సత్కరించారు. ఆదివాసీ చిత్రాలకు సంబంధించిన జ్ఞాపకాలను బహూకరించారు.

# చిన్న పత్రికల ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టాలి - ఎన్.యు.జె.జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని

**- తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ కామారెడ్డి జిల్లా కమిటీ ఎన్నిక**

**- జిల్లా అధ్యక్షుడిగా సీనియార్ పాత్రికేయుడు బో కల వేణు**

**- ప్రధాన కార్యదర్శి గా రావుల పల్లి మధు**

**- జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా కాంబ్లే బాలాజీ**

**- తెలంగాణ మీడియా పాలసీ ప్రకటించాలి**

**- తెలంగాణ ప్రెస్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**

**- జర్నలిస్టుల సంక్షేమ పథకాలు ప్రభుత్వమే ప్రత్యక్షంగా ఇవ్వాలి**




కామారెడ్డి, నవంబర్ 11(తెలంగాణ పత్రిక): రాష్ట్రావిర్భావం కోసం అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోషించిన చిన్న పత్రికలు (స్థానిక పత్రికల) సమస్యల పై ప్రభుత్వం వెంటనే స్పందించి గత ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టి ఋణభారంతో బ్రతుకులీడుస్తున్న పాత్రికేయులను ఆదుకోవాలని జాతీయ జర్నలిస్ట్ యూనియన్ (ఎన్. యు. జె. (ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ కామారెడ్డి జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్రం ప్రధాన కార్యదర్శి శ్రీ తోకల అనిల్ కుమార్ అధ్యకతన సోమవారం రోజున జిల్లా కేంద్రంలో జరిగినది. ఈ కార్యక్రమానికి ఎన్. యు. జె.జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ప్రజాస్వామ్య విలువలు కాపాడడం లోనూ అలాగే ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకురావడమే కాకుండా వాటి పరిష్కారానికి కూడా కృషి చేస్తున్న చిన్న పత్రికల పరిస్థితి చాలా దయనీయంగా ఉందన్నారు. గత ప్రభుత్వం ఎన్నో ప్రమాణాలు చేసినప్పటికీ ఒక్కటి అమలుకు నోచు కోలేదని వందలాది చిన్న పత్రికలు ఎమ్పనెల్మెంట్ లేక ప్రభత్వ ప్రకటనలు రాకపోవడంతో ఆయా పత్రికల యాజమాన్యాలు దుర్భర పరిస్థితి ఎరుకొంటున్నాయని వీటిగురించి అన్నీ విషయాలు స్పష్టంగా తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే వీటిని ఆదుకొని తెలంగాణ అస్తిత్వాన్ని నిలబెట్టాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే పట్టించుకుని, ఆర్థిక సహాయ ప్యాకేజీలను ప్రకటించాలని ఆయన కోరారు. అలాగే తెలంగాణ మీడియా పాలిసినీ ప్రకటిండం, తెలంగాణ ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఇంకా, తెలంగాణ భూమి పుత్రులైన పాత్రికేయులకు మాత్రమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు తమ జీవితాన్ని పత్రికా రంగానికి అంకితం చేసి, ప్రజల గొంతుకగా నిలుస్తున్నారన్నారు.అలాగే జర్నలిస్టు స్కీమ్ లలో యూనియన్ల పాత్రను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టి. ఎస్. జె. యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ తోకల అనిల్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న యూనియన్లు జర్నలిస్టు ల సంక్షేమం కోసం కాకుండా తమ వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితమయ్యాని అలా కాకుండా తాము ఒక ప్రత్యామ్నాయ జర్నలిస్టు ఉద్యమ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బాపిరెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు కామారెడ్డి జిల్లా కమిటీ :

జిల్లా అధ్యక్షుడిగా బోకల వేణు, ఉపాధ్యక్షులుగా నిస్సి సామ్ సన్ , కుంటోళ్ల యాదయ్య, సాయిబాబా, ప్రధాన కార్యదర్శిగా రావులపల్లి మధు, సంయుక్త కార్యదర్శిగా బాలవంతుల శ్రావణ్ , కోశాధికారి గా సాంకే నారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా కాంబ్లే బాలాజీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏం. డి. ఇలియాస్, సంయుక్త కార్యదర్శిగా సీనియర్ పాత్రికేయులు కౌసర్ అలీ ఎన్నికయ్యారు.

## ప్రభుత్వ జూనియర్, మైనార్టీ కళాశాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం



తెలంగాణ పత్రికకోటగిరి. నవంబర్ 11. కోటగిరి మండల కేంద్రంలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాల ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి మౌలానా అబ్దుల్‌కలామ్ ఆజాద్ పుట్టినరోజు సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటమన్నారు. పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కైసర్ పాషా అధ్యాపకులు ప్రమోద్ దత్తాత్రి తెలంగాణ మైనార్టీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మహమ్మద్ ముబీన్, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ లో అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



నర్సాపూర్ ప్రతినిధి నవంబర్:11తెలంగాణ దినపత్రిక :సోమవారం తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజీ బాయ్స్-1 నర్సాపూర్‌లో జాతీయ మైనారిటీలు దినోత్సవం, విద్యా దినోత్సవం, మరియు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో అతిథులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వం, మరియు చిత్ర కళా పోటీలు నిర్వహించబడ్డాయి. విజేతలకు అతిథులు బహుమతులు అందించారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తల్లిదండ్రులు మరియు అతిథులు చేసిన ఏర్పాట్లతో సంతోషం వ్యక్తం చేశారు.

## స్క్రాప్ గోదాం లో అగ్ని ప్రమాదం



శంషాబాద్ ప్రతినిధి,నవంబర్ 11, తెలంగాణ పత్రిక..అత్తాపూర్ ఎంఎం పహాడీ లో అగ్ని ప్రమాదం జరిగింది.స్క్రాప్ గోదాం లోఒక్కసారిగా మంటలు చెలరేగాయి.స్థానిక ప్రజలు మంటలను చూసి పరుగులు తీశారు. తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని రెండు ఫైర్ ఇంజన్ ల సహాయం తో మంటలను ఆర్పీ వేశారు.షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి ఉండవచ్చని స్థానిక ప్రజలు తెలిపారు. సంఘటన స్థలంలో ఎవరికి హాని జరగకపోవడం తో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



తొగుట నవంబర్ 11, (తెలంగాణ పత్రిక):తొగుట మండల కేంద్రానికి సమీపంలో సోమవారం జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో ఒకరు గాయపడ్డారు. వివరాలు ఇలావున్నాయి. తొగుట మండలం గుడికందుల గ్రామానికి చెందిన నాయిని శంకర్ తన ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఎదురుగా వచ్చిన కారు ద్విచక్ర వాహనం పెద్దమ్మ ఆలయం వద్ద ఢీకొన్నాయి. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న నాయిని శంకర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు బాధితున్ని ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు.

## మంట కలిసిన మానవత్వం

చిన్నకోడూర్. తెలంగాణ పత్రిక. నవంబర్. 11 సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం, చిన్నకోడూరు గ్రామంలో అవమానమయ ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే చిన్నకోడూరు గ్రామంలో. వంగ కిష్టవ అనే వృద్ధురాలు. 90.సంవత్సరాలు.మృతి చెందింది. వంగ కిష్టవకు ముగ్గురు కుమారులు,ఒక కుమార్తె కలదు కిష్టవ ఆరోగ్యంగా ఉన్నప్పుడు రెండో కుమారుడు, రాజేశం తల్లి పై ఉన్న ఆస్తి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. ఆస్తి పంపకాల విషయంలో మిగతా ఇద్దరు కుమారుల మధ్య తలెత్తిన వివాదం నేపథ్యంలో ఆస్తిని మూడు భాగాలుగా చేయాలని మృతదేహాన్ని ఇంట్లోనే వదిలి నోటరీ ఆఫీసుకు బయలుదేరిన కుమారులు. గ్రామంలో పెద్దమనుషుల సమక్షంలో తీర్మానం చేసి ఆస్తిని మూడు విభాలుగా విభజించి పంపకాలు జరిపారు. ఈ ఘటనపై చిన్న కోడూరు గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు

# విప్లవ పోరులో వీరుడు

### - సమాంతర ప్రభుత్వం నడిపిన ధీరుడు. ప్రజా పోరులో అమరుడు.
### - ఆశయంతో ఉద్యమాన్ని నడిపిన ఎల్లారెడ్డి పేట విప్లవ వీరుడు
### - పీపుల్స్ వార్ కామ్రేడ్ దొంత మార్కండి అలియాస్ శంకర్



**ప్రత్యేక కథనం.**

**ఎల్లారెడ్డిపేట,తెలంగాణపత్రిక నవంబర్ 11 :**అది 1980 వ దశాబ్దం. పీపుల్స్ వార్ పార్టీ సిరిసిల్ల ప్రాంతంలో అప్పుడప్పుడే ఊపిరి పోసుకున్న తరుణం.భూస్వామ్య వ్యతిరేక ఉద్యమం ,రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న విప్లవ పార్టీలు. కొండపల్లి సీతారామయ్య నేతృత్వంలో ఏర్పడ్డ పీపుల్స్ వార్ పార్టీ మావోయిజం సిద్ధాంతంతో సాయుధ పోరాటాన్ని చేపట్టి రాజ్యానికి వ్యతిరేకంగా ఉద్యమాలను నడిపింది. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వానికి వ్యతిరేఖంగా తుపాకులతో సాయుధ దళాలను ఏర్పాటు చేసి సమరం సాగించింది. దట్టమైన అటవీ ప్రాంతాన్ని షెల్టర్ జోన్ లుగా ఏర్పాటు చేసుకొని నాడు గ్రామాలలో భూస్వాములు, పోలీసుల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడుతూ ప్రజలకు అండగా నిలిచింది.గ్రామాల్లో సానుభూతి పరులను,మిలిటెంట్లను,కొరియర్లను ఏర్పాటు చేసుకొని బలోపేతం అయిన పీపుల్స్ వార్ పార్టీ దళనాయకులు పోలీసుల కంట పడకుండాసాయుదులయి గ్రామాల్లో సంచరిస్తూ ప్రజలను చైతన్య పరిచారు. విప్లవ గీతలతో యువకులను ఆకర్షిస్తూ తమ ఉద్యమంలో ఎందరో యువకులను చేర్చుకొనడం మొదలు పెట్టారు.తద్వారా పీపుల్స్ వార్ పార్టీ బలోపేతం అయింది. రాత్రి వేళలో ఎవరికి కనబడకుండా సంచరిస్తూ గ్రామాల్లోదోపిడి దారుల,భూస్వాముల అరాచకాలకు తమ సానుభూతి పరుల ద్వారా తెలుసుకొనేందుకు సంచరించే నైట్ లైట్లు నక్సలైట్లు గా మారారు. వారినే అన్నలుగా ప్రజలు పిలుచుకున్నారు. పీపుల్స్ వార్ పార్టీ కార్య కలాపాలకు ఆకర్షితులు అవుతూ అనేక మంది యువకులు నక్సలైట్ ఉద్యమంలో చేరారు. అదే బాటలో ఎల్లారెడ్డి పేటకు చెందిన పద్మశాలి యువకుడు దొంత మార్కండేయ కూడా పీపుల్స్ వార్ పార్టీలో కార్యకర్తగా చేరి ఉద్యమాన్ని బలోపేతం చేశాడు.ఆయన నడిపిన పోరాటం తోఅన్నలు అంటేనే ప్రజల కు బలమయిన నమ్మకాన్ని కలిగించింది.తమకు అండగా నిలబడి పోరాటం చేస్తారన్న విశ్వాసం ప్రజల్లో బలపడింది. పీపుల్స్ వార్ పార్టీ ఉద్యమములో ఉత్తర తెలంగాణ కార్యదర్శి స్థాయికి ఎదిగిన దొంత మార్కండేయ అలియాస్ శంకర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో చదువుతున్న సమయంలో జరిగిన చిన్న సంఘటన ఆయనను ఉద్యమ బాట పట్టించింది. నారాయణపూర్ గ్రామానికి చెందిన పయిల్వాన్ వారు అనే ముస్లిం యువకులకు ఆయనకు జరిగిన గొడవ కారణం అయింది. అదే సమయంలో సిరిసిల్ల ప్రాంతంలో పీపుల్స్ వార్ పార్టీ దళ నాయకుడుగానరసింహారెడ్డి పనిచేస్తున్నాడు.దొంత మార్కండేయ తెగువ చూసిన పీపుల్స్ వార్ నేతలు ఆయనను పార్టీలోకి చేర్చుకున్నారు.పార్టీ సిద్ధాంతం నచ్చిన మార్కండేయ ఎవరికి చెప్పకుండా ఉద్యమంలోకి వెళ్ళాడు.అనేక ఏళ్లపాటు ఆయన ఎక్కడ ఉన్నది తెలియలేదు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆయనకు అన్న, అక్క, అమ్మ వుండేది.కనిపించకుండా పొయిన కొడుకు జాడ కొరకు తల్లడిల్లిన కుటుంబ సభ్యులకు దొంత మార్కండేయ పీపుల్స్ వార్ పార్టీలో నిజామాబాద్ జిల్లా కార్యదర్శి స్థాయికి ఎదిగే వరకు ఎవరికి తెలియదు. ఉద్యమ బాట పట్టిన నాయకుడుగా కుటుంబాన్ని మరిచి ప్రజా పోరాటంలో నిలబడ్డాడు. అణగారిన వర్గాల ప్రజలే ఆయన కుటుంబ సభ్యులు అయ్యారు. ఆయన పేరు పార్టీలో శంకర్ అయింది.నిజామాబాద్ జిల్లా పీపుల్స్ వార్ కార్యదర్శిగా పనిచేస్తున్న శంకర్ నేతృత్వంలో కామారెడ్డి,ఎల్లారెడ్డి, సిర్నాపల్లి, బీమ్గల్ ,బాన్సువాడ దళాలతో పాటు సిరిసిల్ల దళం కూడా శంకర్ నాయకత్వ పరిధిలోనే వుండేది. 1987నుండి 1992 వరకు పీపుల్స్ వార్ పార్టీ పై ప్రభుత్వం తీవ్ర నిర్భందం అమలు చేసింది. పీపుల్స్ వార్ పార్టీ తెలంగాణాలో కొన్ని జిల్లాలలో సమాంతర ప్రభుత్వాన్ని నడిపే స్థాయికి చేరింది.పీపుల్స్ వార్ పార్టీనిజామాబాద్ జిల్లా కార్యదర్శి శంకర్ వ్యూహం జిల్లా పోలీసులను,ప్రభుత్వాన్ని గడ గడ లాడించిన సందర్భాలు వున్నాయి.అప్పటి జిల్లా ఎస్ పి మీనా కుశంకర్ వ్యూహం కంటిమీద కునుకు లేకుండా చేసింది.శంకర్ ను టార్గెట్ చేసిన ఎస్ పి ఇచ్చిన ఆదేశాలతో జిల్లా పోలీస్ అధికారులు అనేక ప్రాంతాల్లో జరిగిన ఎన్కౌంటర్ ల నుండి తప్పించుకున్న శంకర్ ఉత్తర తెలంగాణ స్థాయి కార్యదర్శిగా ప్రమోట్ అయ్యారు. శంకర్ నేతృత్వంలో సిరిసిల్ల ప్రాంత దళనాయకులుగా చిన్నన్న, మదు బలమయిన నాయకులుగా పనిచేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో చెన్నారెడ్డి ముఖ్య మంత్రిగా వున్న సమయంలో పీపుల్స్ వార్ పార్టీ పై నిషేధం ఎత్తివేసి స్వేచ్ఛ నివ్వడం తో పార్టీ మరింత బలపడింది. అదే సమయంలో శంకర్ ఎల్లారెడ్డి పేట ప్రాంతంలోని పలు గ్రామాలలో తన దళాలతో సాయుదులుగా సంచరిస్తూ యువకులను పార్టీల్లోకిచేర్చుకున్నారు. ఎల్లారెడ్డి పేట మండలంలోని అనేక మంది యువకులు దొంత మార్కండేయ అలియాస్ శంకర్ సిద్ధాంతాలు,ఆశయాలు నచ్చి పార్టీలో చేరారు.అంతరం ముఖ్యమంత్రి అయిన జనార్దన్ రెడ్డి ,వై ఎస్ రాజశేఖర రెడ్డి లు పీపుల్స్ వార్ పార్టీపై ఉక్కు పాదం మోపారు.ఉత్తర తెలంగాణ కార్యదర్శి హెూదాలో పనిచేస్తున్న సమయంలోనే దొంత మార్కండేయ అలియాస్ శంకర్ నిజామాబాద్ పట్టణంలోని వినాయక నగర్ లో ఎన్కౌంటర్ లో మరణించారు. అనంతరం 2004 సెప్టెంబర్ 21 న పీపుల్స్ వార్ పార్టీ మావోయిస్టు పార్టీగా ఆవిర్భవించింది.సుదీర్ఘ కాలం పాటు పీపుల్స్ వార్ పార్టీలో వివిధ హెూదాల్లో పనిచేసిన శంకర్ నిజాయతీ, నిశ్వర్తత ను ప్రజలు కీర్తించారు. గ్రామంలోని గాంధీ విగ్రహం వద్దనున్న పూరిల్లు కూలింది తల్లి ,అక్క చనిపోయారు. అయినా ఆయన పేరు చెరిగిపోలేదు .ప్రజల గుండెల్లో నిజాయతీ పరుడయిన పీపుల్స్ వార్ నేతగా నిలిచాడు. నాడు ఏమి లేకుండావున్న కొందరు ఆయన అనుచరులు, సానుభూతి పరులు,కొరియర్లు నేడునాయకులు గా మారి మండలములో ఆధిపత్యం చెలాయిస్తున్నారు. నాడు అరణ్యంలో వున్న నక్సలైట్లు ప్రజల కొరకు పాటు పడ్డారు.నేడు జనారణ్యంలోకి వచ్చి నాయకులు గా స్వార్ధంతో వారి బాగుకే పనిచేస్తున్నారు. బాగుపడ్డారు.ప్రజలను,ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారు.

**అప్పుడే బాగుండే.**

మండలంలోనిపీపుల్స్ వార్ పార్టీ,జనశక్తి పార్టీలు పని చేసిన సమయంలోనే సామాన్యుల పరిస్థితి బాగుండేదని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఎవరిని ఎవరు మోసం చేసుకొనే పరిస్థితి వుండేది కాదని,ఎవరిని ఎవరు దోసుకొనే పరిస్థితి వుండేది కాదని,భూ కబ్జాలు,బెదిరింపులు లేకుండా వుండేదని రాష్ట్రం వచ్చాక ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని వైట్ కాలర్ నేరాలు ఎక్కువయ్యాయని , భయపెట్టడం,దోచుకోవడం పెత్తనం,నియంతృత్వం తో ప్రజలు బాధలు పడవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నలు వుంటేనే బాగుండు అన్న అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేశారు.

## 15న సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు, తులసీ కళ్యాణం

### - ఈనెల 13 సాయంత్రంలోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలి

సిద్దిపేట, నవంబర్ 11 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట మండలం పుల్లూరు స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం లో సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు, తులసీ కళ్యాణం జరుగుతాయని పుల్లూరు బండ స్వయం భూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్ర వంశపారంపర్య అర్చకులు కలకుంట్ల రంగాచార్య, పొడిచేటి రామకృష్ణ, పుల్లూరు దేవస్థాన కమిటీ చైర్మన్ పుల్లూరు కనకయ్య, గ్రామ నాయకులు కుమ్మరి రాములు, గరిపల్లి వెంకటి, జెల్ల సుధాకర్, ఒగ్గు మురళి, ఒగ్గు రాములు, జీకురు పరమేశ్వర్,ఒగ్గు యాదగిరి, మొలుగు కనకయ్య, బర్మ రామ చంద్రం, రాకేష్, భాను, కృష్ణ, కృష్ణమూర్తి శర్మ, విజయ్ కుమార్ తదితరులు కలిసి కార్యక్రమ కరపత్రాన్ని విడుదల చేశారు. స్వయం భూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రమైన పుల్లూరు బండపై గత 20 సంవత్సరాలుగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేయడం జరుగుతున్నాదని తెలిపారు. పవిత్రమైన కార్తీక పౌర్ణమి పర్వదినం ఈ వ్రతాలు జరుగుతాయని చెప్పారు. వ్రతాల్లో పాల్గొనాలనుకునే దంపతులు 301 రూపాయలు చెల్లించి దేవస్థాన అర్చకుల వద్ద రసీదు పొందాలని చెప్పారు. వ్రతాల్లో పాల్గొనే దంపతులకు, భక్తులకు అన్న ప్రసాదం అందజేస్తామని చెప్పారు. ఈ నెల 13 సాయంత్రంలోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని వారు కోరారు. కార్తీక పౌర్ణమి రోజు ఉదయం 10 గంటలకు వ్రతాలు ప్రారంభం అవుతాయని.. వ్రతాల అనంతరం తులసీ దామోదర కల్యానం జరుగుతుందని తెలిపారు.



## బాధిత కుటుంభాలకు అండగా ఉంటాను

### దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

తొగుట, నవంబర్ 11, (తెలంగాణ పత్రిక):భాధిత కుటుంభాలకు అండగా ఉంటామని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రా మంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన చిక్కుడు నర్సింలు కుటుంబ సభ్యులను, కాన్గల్ గ్రామానికి చెందిన మెడికే యాదయ్య ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి, మాజీ ఎంపీపీ గాంధారి లతానరేందర్ రెడ్డి. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కస్వామి, మాజీ ఎంపిటిసి పిట్ల సత్తయ్య నాయకులు బూస నిరంజన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, బషీర్, లింగాల కృష్ణ, చిక్కుడు ఉప్పలయ్య, స్వామి, బ్రెక%శీ%ల స్వామి, గోపాల్, పంది రాజు, ప్రవీణ్, అన్సర్, పిట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 11 (తెలంగాణ పత్రిక):ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగులో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 77 ఫిర్యాదులు, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు మైనారిటీ సంక్షేమ శాఖ వారి అధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతి వేడుకలు సమావేశ మందిరంలో నిర్వహించగా జిల్లా కలెక్టర్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి గా ఆయన సుదీర్ఘ కాలం పని చేశారని ఆయన ఆశించిన విధంగా దేశీయ విద్యరంగాన్ని వికసింపచేయడానికి గట్టి చర్యలు అవసరమని తెలిపారు. ఈకార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, వివిధ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదంలో గాయపడిన పార్టీ నాయకుడిని పరామర్శించిన రామడుగు సింగిల్ విండో చైర్మన్



గంగాధర , నవంబర్ 11 (తెలంగాణ పత్రిక) :గంగాధర మండలం సర్వారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు కరబూజ తిరుపతి గౌడ్ ఇటీవల ప్రమాదంలో గాయపడగా సోమవారం రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు వారి నివాసంలో పరామర్శించారు .వారి వెంట గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలగౌడ్ ఉన్నారు.

## నాగుల మహేందర్ కుటుంబాన్ని పరామర్శించిన టియుడబ్ల్యూజె ఐజేయు నాయకులు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- గూడూరు తెలంగాణ గళం రిపోర్టర్ పెరమండ్ల శ్రీనివాస్ బామ్మర్ది, నాగుల మహేందర్ ఇటీవల కాలంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టియు డబ్ల్యూజె ( ఐజేయు) గూడూరు మండల కమిటీ ఆధ్వర్యంలో, సోమవారం గూడూరు ఎస్సీ కాలనీలో మహేందర్ కుటుంబానికి అరకింట బియ్యం అందజేసి, పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె( ఐ జేయు) గూడూరు మండల అధ్యక్షులు గుగ్రపు యాకాంబ్రం, జిల్లా ఉపాధ్యక్షులు ముక్తవరం సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు బూరుగు నవనీత్, గంధసిరి రవీందర్, భీమగాని యాదగిరి, పానుగంటి అజయ్, యాకయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 11-11-2024జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసిన నూతనంగా నియామకం అయినా జగిత్యాల జిల్లా డిఎమ్‌ఎచ్‌ఓజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసంలో నూతనంగా డిఎమ్‌ఎచ్‌ఓ గా నియమితులు అయి బాధ్యతలు స్వీకరించిన డా.ప్రమోద్ కుమార్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు...

# హనుమకొండ ఫాతిమా నగర్ లో సోనా బార్ మరియు రెస్టారెంట్ ప్రారంభం








హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)హనుమకొండ జిల్లా ఫాతిమా నగర్ 100 ఫీట్ రోడ్డు లో మేనేజ్మెంట్ డైరెక్టర్స్ కొయ్యడ శ్రీనివాస్, రంగు శ్రీధర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సోనాబార్ %�read% రెస్టారెంట్ ను మేనేజ్మెంట్ డైరెక్టర్స్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజ్మెంట్ డైరెక్టర్స్ శ్రీనివాస్, శ్రీధర్ మాట్లాడుతూ.. విశాలమైన ప్రదేశంలో, ఆహ్లాద ప్రదేశంలో సోనా బార్ ను ఏర్పాటు చేశామని, నాణ్యమైన, రుచికరమైన ఫుడ్ అందించడం సోనా బార్ %�read% రెస్టారెంట్ ప్రత్యేకత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, స్నేహితులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై దాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణం కావద్దు: తొగుట ఇన్స్పెక్టర్ లతీఫ్



తొగుట, నవంబర్ 11, (తెలంగాణ పత్రిక): తొగుట మండల పరిది లోని పెద్దమసాన్పల్లి గ్రామ శివారులో గల తారు రోడ్డుపై కొంతమంది రైతులు వరి ధాన్యం అరబోశారు. ధాన్యం ఆరబోసిన వారితో సోమవారం తొగుట సర్కిల్ ఇన్స్పెక్టర్ లాతీఫ్, సబ్ ఇన్స్పెక్టర్ రవికాంత్ రావులు మాట్లాడి సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం ఆరపోస్తే దాని వల్ల జరిగే ప్రమాదాల గురించి అవగాహనా కల్పించారు. ఇక నుండి ఎవరు కూడా రోడ్లపై ధాన్యాన్ని ఆరపోయవద్దని సూచించారు. కార్యక్రమం లో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నాగార్జున, సిబ్బంది పాల్గొన్నారు.

## భరతనాట్యంలో రానిస్తున్న భూమా సోహిత



తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 11: సూర్యాపేట జిల్లా మట్టంపల్లి మండలం యన్ సి యల్ కు చెందిన భూమా దస్తగిరి ధనలక్ష్మి ల కుమార్తె చిన్నారి సోహిత వయస్సు (6)సంవత్సరాలు ఈరోజు మేళ్లచెర్వు లో భరతనాట్య ఉత్సవాలలోఅద్భుతంగా రాణించింది. ఇంత చిన్న వయస్సులో ఇంత గొప్పగా చేయడం ఆశ్చర్యకరంగా ఉందని పలువురు ప్రశంసలతో కొనియాడారు వారి తల్లిదండ్రులను ప్రోత్సాహించారు

## సుల్తాన్ పూర్ గ్రామంలో పశు వైద్య శిబిరం- డాక్టర్ ఝాన్సీ

ఎలిగేడు, నవంబర్11, (తెలంగాణ పత్రిక)- సుల్తాన్ పూర్ గ్రామంలో సోమవారం రోజున కరీంనగర్ పశుగణన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎలిగేడు మండల పశువైద్య అధికారి డాక్టర్ ఝాన్సీ మాట్లాడుతూ ఇందులో భాగంగా 302 పశువులకు గాలి కుంట వ్యాధి నిరోధిక టీకాలు, కృత్రిమ గర్భధారణ03, గర్భకోస వ్యాధి చికిత్సలు 15, నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు ఎంపీడీవో భాస్కరరావు, పశు వైద్యాధికారి డాక్టర్ ఝాన్సీ, సూపర్వైజర్ జానీ, గోపాలమిత్ర సమ్మయ్య, అసిస్టెంట్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.




# చనిపోయిన తండ్రిపై మమకారంతో విగ్రహం ఏర్పాటు చేసుకున్న కుమారుడు

**- ప్రధాన రహదారి పక్కన 3లక్షల రూపాయలతో విగ్రహం ఏర్పాటు..**

**- ఊరంతా పిలిచి భోజనాలు..- ఆదర్శంగా నిలుస్తున్న ఎనగందుల అజయ్..**





చిగురుమామిడి,నవంబర్11(తెలంగాణ పత్రిక):తమను విడిచి కానరాని లోకాలకు వెళ్లిన తండ్రి జ్ఞాపకార్థం గుడిని నిర్మించాడు తనయుడు.కనిపెంచిన తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో చేర్పిస్తున్న నేటి సమాజంలో ఇలాంటి కొడుకు,కుటుంబం ఉండటం చాలా అరుదు.అనారోగ్యంతో 21,11,2023న మృతి చెందిన తండ్రికి గుర్తుగా విగ్రహం తయారు చేయించి%ొ%ఓ గుడి కట్టి పూజలు చేసేందుకు సిద్ధమయ్యారు ఆ కుటుంబ సభ్యులు.లోకాన్ని విడిచి వెళ్ళిన తండ్రిపై మమకారంతో ఆయన ఎప్పుడూ కళ్ళముందే కదలాడే విధంగా కుమారుడు చనిపోయిన తండ్రిని గుర్తు చేసుకుంటూ విగ్రహాన్ని తయారు చేయించుకొని తన వ్యవసాయ పొలం వద్ద ప్రధాన రహదారి పక్కన నిర్మించుకోవడం అందర్నీ ఆకర్షిస్తోంది.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన ఎనగందుల అజయ్- శ్రీవాణి, కూతురు అనుష-శ్రీకాంత్,భార్య స్వరూపలు ఎనగందుల అశోక్(45) జ్ఞాపకార్థం విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారు.దాదాపు మూడు లక్షల రూపాయల వరకు ఖర్చు చేసి స్లాబ్ వేసి అందులో విగ్రహాన్ని ఏర్పాటు చేసి విగ్రహాన్ని ఆవిష్కరించి,అక్కడ అందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు.తన తండ్రి అశోక్ సజీవంగా నిల్చున్నరానే విధంగా సహజత్వం ఉట్టి పడేలా విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు.ప్రతిరోజు విగ్రహంలో తన తండ్రిని చూసుకుంటానని, తన తండ్రి విగ్రహం పొలం ముందు ఉండటం వలన తమ పంటకు ఒక రక్షకుడిలా,తమతో ఆయన ఆత్మ సజీవంగా ఉన్నట్టు అనుభూతి కలుగుతుందని కుమారుడు అజయ్ తెలిపారు.వాహనదారులు, గ్రామస్తులు విగ్రహాన్ని ఆసక్తిగా చూస్తున్నారన్నారు.తల్లిదండ్రులను రోడ్లపై వదిలేస్తున్న బిడ్డలు ఉన్న ఈ రోజుల్లో, తండ్రి చనిపోయిన ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం అందరిని ఆలోచింప చేస్తోంది.తండ్రి కుమారుడి ప్రేమానురాగాలకు ప్రతీకగా ఈ విగ్రహం నిలుస్తోంది.

# ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

## సబ్ కలెక్టర్ కిరణమ్మాయి



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సబ్ కలెక్టర్ కిరణఅమ్మాయి సర్వే ఎన్యుమ రేటర్లను ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైన నేపథ్యంలో సోమవారం సబ్ కలెక్టర్ పిట్లం మండలం పరిధిలొ పర్యటించి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను పర్యవేక్షించి వివరాల సేకరణలో ఏమైన ఇబ్బందులు కలుగు తున్నాయా అని ఎన్యుమరేటర్లను అడిగి తెలు సుకుని ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లకు, ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ సర్వేలో భాగంగా ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు ఇంటింటికీ స్టిక్కరింగ్ వేయడం పూర్తి చేశామని శనివారం నుంచి ప్రభుత్వం నిర్దేశించిన పారంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను ప్రతి కుటుంబం నుంచి సేకరించి నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎన్యుమరేటర్లు ఎలాంటి పొరపాట్లు చేయకుండ జాగ్రత్తగా వివరాలను పొందు పర్చాలన్నారు. దాదాపు 57కు పైగా అంశాల్లో వివరాలను నమోదు చేయవల్సి ఉన్నందున ఎన్యుమ రేటర్కు ఒక సహాయకు లను నియమించుకుంటే బాగుంటదని సూచిం చారు. ప్రతి ఒక్క బ్లాక్కు ఒక ప్రత్యేక ఎన్యుమ రేటర్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని స్థాయిలు స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో తిరు గుతూ సర్వేలో ఏమైన ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావా లని తెలియచేశారు. నమోదు చేసిన వివరాలను గోప్యంగా ఉందా లని, నమోదు చేసిన వివరాలను ప్రతి ఎన్యుమ రేటర్ వారికి కేటాయించిన కేంద్రాల్లో డేటా ఎంట్రీ సిబ్బంది ద్వార ఎటువంటి పొరపాటు లేకుండ ఆన్లైన్లో నిర్థిష్ట సమయంలో నమోదు చేయించాలన్నారు. ఈ సర్వే వలన ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా రూపొందించటానికి అవకాశం ఉందని, ప్రతి ఒక్కరు ఆధార్, రేషన్కార్డులు, పట్టాదార్ పాస్ పుస్తకం తదితర వివరాలను తమ వద్ద ఉంచు కుని సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్లకు అందించి వివరాలను నమోదు చేయించుకోవా లని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పత్తి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించండి

## - కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-11-తెలంగాణ పత్రిక:- సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పత్తి కొనుగోళ్ల పై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తో కలిసి ఆమె వ్యవసాయ మార్కెటింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లాలో కొనుగోలు చేసిన పత్తికి సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పత్తి పంటను అమ్మిన వెంటనే నిర్దేశించిన సమయంలోపు రైతుల ఖాతాలలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి తేమ శాతంపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు విస్తృత అవగాహన కల్పించి అధిక లాభాలు పొందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రోజువారీగా సేకరించిన పత్తికి సంబంధించిన వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. పత్తి పంటను విక్రయించడానికి వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మార్కెట్ యార్డులలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈసమావేశంలో మార్కెటింగ్ ఏడీ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, మార్కెటింగ్ కార్యదర్శులు అజాం అలి, దుండా నాయక్, పుడ్యా నాయక్, గంగన్న, చంద్రశేఖర్ నాయక్, వెంకటేశ్వర్లు, వ్యవసాయ, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖానకు సుస్తి

**- పల్లె దవాఖానా వైపు కన్నెత్తి చూడని డాక్టర్లు..!!**

**- మొద్దు నిద్రలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు..!**

**- వైద్యుల కోసం ఎదురుచూస్తున్న పల్లె ప్రజలు.!**




మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 11: తెలంగాణ పత్రిక :సామాన్యుడికి మెరుగైన వైద్య సేవలు దించాలని సదుద్దేశంతో ప్రభుత్వం టేక్మాల్ మండలంలో గ్రామీణ ప్రాంతాల్లో పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసింది కానీ అందుకు భిన్నంగా ప్రజలకు వైద్యం అందించే పల్లె దవఖాన డ్యూటీ డాక్టర్లు దుమ్మాలు కొట్టడంతో గ్రామీణ ప్రాంత పల్లె దవాఖానాలకు సుస్తి వచ్చిందని స్థానికులు మండిపడుతున్నారు. మండలంలో 8 పల్లె దవఖానాలను ప్రభుత్వ ఏర్పాటు చేయగా 7 మంది డాక్టర్లను వైద్య ఆరో గ్యశాఖ నియమించింది. మండలంలోని ఏ ఒక్క ఏ ఒక్క పల్లె దవా ఖానా తెరుచుకోకపోవడం విస్మయానికి గురి చేసింది. ప్రతి రోజు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు తప్పనిసరిగా గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలని కానీ సోమవారం మండలంలోని సూరంపల్లి ఎల్పుగొండ పల్లె దవఖానా లకు తాళంమే నిదర్శనం. ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ వైద్యుల నిర్లక్ష్యానికి నిదర్శనం. ప్రజాధనాన్ని జీతభత్య రూపకంగా తీసుకుంటున్న డాక్టర్లు విధులకు హాజరు కాకుండా కాలయాపన చేస్తూ విధులకు హాజరు కావడం లేదని గ్రామాల్లోని ప్రజలు స్థానికులు పలు సంఘాల నాయకులు అంటున్నారు. పల్లె దవాఖానాలో ఉండవలసిన ఏఎన్ఎం ఆశ వర్కర్లు కూడా మచ్చుకైనా కనిపించకపోవడం శోచనీయమని ప్రజలు యువజన సంఘాల నాయకులు అంటున్నారు. ఓవైపు ప్రభుత్వం సామాన్యుడికి వైద్యం అందించే దిశగా అడుగులు వేస్తుంటే కొందరు పల్లె దవఖాన డాక్టర్లు దుమ్మాలతో ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖలో నెలకొన్న మూస ఉరవడిని ప్రక్షాళన చేసి కార్పొరేట్ స్థాయికి మించి ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తుంటే పల్లె దవఖాన డాక్టర్లు మాత్రం తమకేమీ పట్టినట్లు వ్యవహరిస్తున్నారు. అనారోగ్యాలతో పల్లె దవాఖానకు వచ్చే ప్రజలు డాక్టర్లు సరైన టైమ్ కు రాక అనేక అవస్థలు పడుతున్నారు. సూరంపల్లి ఏల్పుగొండ గ్రామాలలో ఏర్పాటు చేసిన పల్లె దవఖానాను గత వారం రోజుల నుండి తెరవడం లేదు దానికి ప్రత్యేక సాక్ష్యం పల్లె దవాఖానాలకు తాళమే నిదర్శనం అని గ్రామస్తులు యువజన సంఘాల నాయకులు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నంత అధికారులు స్పందించి పల్లె దవఖాన డాక్టర్లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై స్థానిక ప్రభుత్వ వైద్యాధికారిని పల్లెదవనకు డాక్టర్ రావడంలేదని కనీసం ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు లేరని వివరణ కోరగా విచారణ చేసి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## సిరిసిల్ల: గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 17 ఫిర్యాదులు స్వీకరణ



సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 11:సిరిసిల్ల: గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 17 ఫిర్యాదులు స్వీకరణబాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమమని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ప్రజల వద్ద నుండి స్వీకరించి ప్రతి ఫిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. 17 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు.

# మద్యానికి బానిసై వ్యక్తి బలవన్మరణం...



నిర్మల్ జిల్లా లోకేశ్వరం నవంబర్ 11 (తెలంగాణ పత్రిక) మద్యా నికి బానిసై ఒక వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన సోమవారం లోకేశ్వరం మండలంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గొడిసెర గ్రామానికి చెందిన కసిరి బీరన్న (34) గత రెండు సంవత్సరాలు నుండి మద్యానికి బానిసైయ్యాడని ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన పాత ఇంట్లో తాడుతో ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు.సాయంత్రం ఐదు గంటల సమయంలో మృతుని అన్న కసిరి భూమన్న తన గొర్రెల కోసం పాత ఇంటికి వెళ్లగా తన తమ్ముడు నైలాన్ త్రాడుతో ఉరి వేసుకొని వేలాడుతూ కనిపించటంతో విషయం కుటుంబ సభ్యులకు తెలిపాడు. మృతుడు మద్యానికి బానిసై జీవితం మీద విరక్తి చెంది ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయాడని, మృతునికి ఒక కొడుకు ఒక కూతురు కలరని మృతుని భార్య గంగామణి ఫిర్యాదు మేరకు లోకేశ్వరం ఎస్ఐ అశోక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కు సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గురుదాస్



తెలంగాణ పత్రిక నవంబర్ 11రాయికోడ్ మండల కేంద్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య కు సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గురుదాస్ సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ నాయకుడు నుండి మండల నాయకుడు మండల నాయకుడు మండల ఎంపీపీగా నుండి జడ్పిటిసిగా ఇటీవలనే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా గురుదాసు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ జ్ఞానేశ్వర్ యువ నాయకులు ఏ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# కోళ్ల ఫాం గోడకూలి ఇద్దరు కార్మికులు మృతి



నవంబర్ 11 తెలంగాణ పత్రిక చిన్నశంకరంపేట: ప్రమాదవశాస్తు కోళ్ల ఫారం గోడ కూలి ఇద్దరు కార్మికులు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలంలోని కామారం తండా పంచాయతీ పరిధిలో కోళ్ల ఫారం నిర్మిస్తుండగా అకస్మాత్తుగా గోడకూలి ఇద్దరు కార్మికులు మృతి చెందారు. బూతులు జార?ండ్ కు చెందిన రఖీవాల, అసిక్కుల్ షేక్ గా గుర్తించారు. మృతదేహాలను రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

## గోదాం- కొనుగోలు కేంద్రం కలెక్టర్ విజిట్

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 11:ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, మార్కెట్ యార్డ్ గోదాం ను జిల్లా పాలనాధికారి స్థానిక తహసిల్దార్ కోనిచింతల రాజుల రాజుతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ గోదాం లలో ఎంత మేరకు ధాన్యం నిలువ చేయవచ్చో చూశారు. కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షాలకు ధాన్యం తడువకుండా ఉ ండేందుకు తగిన ఏర్పాట్ల కోసం ఏమేం కావాలో అవన్నీ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ చెప్పారు.

## డోర్ పగులగొట్టి ఆమ్ప్లిఫైర్ దొంగిలించిన వ్యక్తి అరెస్ట్




కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 11. తెలంగాణ పత్రికఈనెల 4వ తేదీన మాచారెడ్డి మండల కేంద్రం ఘనపూర్(ఎం) గ్రామంలో అంబేద్కర్ సంఘం డోర్ పగలగొట్టి అందులో ఉన్న సౌండ్ సిస్టం కు సంబం ధించినఆమ్ప్లిఫైర్ సుమారు 30000/- విలువ గల దానిని దొంగలుచుకుపోయారని అంబేద్కర్ సంఘం ప్రెసిడెంట్ సతీష్ దరఖాస్తు చేయగా, సోమవారం వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఆమ్ప్లిఫైర్ దొంగిలించిన వ్యక్తి నీ పట్టుకొని అట్టి ఆమ్ప్లిఫైర్ అతని వద్ద నుండి రికవరీ చేసి అతనిని రిమాండ్ కి పంపనైనది. అట్టి దొంగతనం చేసిన వ్యక్తి సిరికొండ అజయ్ /రంజిత్ (26) గ్రామం ఘన్పూర్ చెందిన వ్యక్తిగా గుర్తించి రిమాండ్కు పంపడమైనదని స్థానిక ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## కలెక్టర్ సారు కల్వర్టు నిర్మించండి:-బాలసాని లెనిన్



సుల్తానాబాద్, నవంబర్-11 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి మండలం, కొత్తపల్లి గ్రామంలోని తెనుగుపల్లి చిన్న వాగుపై కల్వర్టు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజావాణి కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు వినతి పత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, కొత్తపల్లి గ్రామ నివాసి బాలసాని లెనిన్. ఈ సందర్భంగా బాలసాని లెనిన్ మాట్లాడుతూ, కల్వర్టు నిర్మించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో కలవేన శ్రీనివాస్ కలవేన మహేష్, బొబ్బిలి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో నూతన మున్సిపల్ కమిషనర్ కు ఘన సన్మానం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 11 (తెలంగాణ పత్రిక):- జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన గద్దె రాజును సోమవారం క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపి, మొక్కను బహుకరించారు. అదేవిధంగా మున్సిపల్ నూతన మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన టి స్వామి ని సైతం శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధి లోని ప్రజలకు, కార్మికులకు నిరంతరం సేవలు అందించాలని, కార్మికులకు చిన్న చితక సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ గద్దె రాజు సానుకూలంగా స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దూలం శ్రీనివాస్, మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసర్ల రాజలింగు, క్యాతనపల్లి మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు ఎం మహేందర్, కార్యదర్శి ఐలన్న, నాయకులు రమేష్, తిరుపతి, రాజు, రాజయ్య లు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేసిన ఆర్ఎంపీలు

లక్షటిపేట, నవంబర్ 11, తెలంగాణ పత్రిక: మంచిర్యాల జిల్లా లక్షటిపేట మండలం జెండా వెంకటాపూర్ గ్రామంలో గ్రామీణ వైద్యుడు లచ్చిరెడ్డి అకాల మరణం చెందిన విషయం తెలిసి, రాష్ట్ర నాయకులు పంగమల్లేషం, మిట్టపల్లి రాజమౌళి, బెజ్జంకీ రవీందర్, డి మనోహర్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు, దాసి రాజమల్లు, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు దొంతుల మొండయ్య, కోటి రెడ్డి వెల్గటూర్ మండల మాజీ అధ్యక్షులు, లక్షెట్టిపెట్ మండల గౌరవ అధ్యక్షులు రామచందర్, అధ్యక్షులు, రమేష్, ఉపాధ్యక్షులు రాజలింగు, సత్యనారాయణ. మేము అందరం కలిసి మంచిర్యాల జిల్లా లక్షిపెట్ మండలం జెండా వెంకటాపూర్ లో వారి ఇంటికి వెళ్లి లచ్చి రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగడసానుభూతి తెలుపుతూ.. ఆ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ ఆర్థిక సహాయం అందించడం జరిగింది.



## మహబూబాబాద్ జిల్లాలో నఖిలీలను అరికట్టాలి

మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 11( తెలంగాణ పత్రిక): మహబూబాబాద్ జిల్లాలో ఇటీవల కొంతమంది కనీసం సంస్థ ఐడీ కార్డు,అక్రీడిటేషన్ లేకుండా వాహనాలపై ప్రెస్ స్టికర్లు అంటించుకొని,ప్రజలను,అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తున్న సంఘటనలు తమ దృష్టికి వచ్చిందని కొందరు మహబూబాబాద్ జర్నలిస్టులు ఎస్పీ రామ్నాథ్ కేకన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా అనేక గ్రూప్ లు ఏర్పాటు చేసి అందులో కూడా వర్కింగ్ జర్నలిస్టులను భాగస్వామ్యం చేసి,ఇక్కడ జర్నలిస్టులే లేని ప్రచురితం కాని ఆన్లైన్ పత్రికలకు అధికారులపై తప్పుడు సమాచారం ఇస్తూ స్వప్రయోజనాల కోసం జిల్లా అధికారులను,మండల స్థాయి,గ్రామ స్థాయి వరకూ ఎవరినీ వదలకుండా ఆర్థికంగా,సామాజికంగా బ్లాక్ మెయిల్ చేస్తూ



గ్రూప్ లలో తప్పుడు ప్రచారం చేస్తూ ఏదోఒక విధంగా లబ్ధి పొందుతూ జర్నలిస్టు విలువలను దిగజార్చుతూ పబ్బం గడుపుతున్న కొంతమంది నఖిలీలపై వారి క్రిమినల్ నేపథ్యంపై పూర్తి వివరాలు సేకరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ని కలసి వినతిపత్రం సమర్పించిన జిల్లా జర్నలిస్టులు.

## గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి. ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ

ఏటూర్ నాగారం నవంబర్11 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: ఈరోజు సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ప్రాజెక్ట్ అధికారి. చిత్ర మిశ్ర ఐటిడిఏ ఏటూరునాగారం ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (13) దరఖాస్తులను .కే. భీమ్ రావ్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐ.టీ.డీ.ఏ ఏటూర్ నాగారం కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది.

1.బ్రాహ్మణ పల్లి గ్రామం మంగపేట మండలం ములుగు జిల్లా కి చెందినా కే.చేరన్ తండ్రి చిలక రావు గురండే ఆపరేషన్ అయినందున ఆర్థిక సహాయం ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.

2.ఆకుల వారి ఘనపురం గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందిన బద్దుల సమ్మక్క భర్త ముత్తయ్య నాకు ఉపాది కల్పించుట గూర్చి -3.మరిపెడ గ్రామం మాధవ రావు పల్లి మండలం ములుగు జిల్లా కి చెందిన వారు డిప్యుటేషన్ గూర్చి. 4.పులిశే బాలకృష్ణ తుడం దెబ్బ ఎస్టీ కలియని ఎక్స్ రోడ్ పీవో బంగ్లా దగ్గర కరెంటు (3) స్థంబాలు వేయించి వీధి లైట్లు మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.

5.పోడెం శోభన్ డివిజన్ అధ్యక్షులు ములుగు జిల్లా సర్వాయి గ్రామం లో సారలమ్మ గుడి కి రంగులు వేయుట పరిసరాలు శుభ్రం చేయుట నీటి సౌకర్యం కలిపించుట మరియు త్రీ ఫేస్ కరెంట్ లైన్ ఏర్పాటు చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.

6.పోడెం శోభన్ డివిజన్ అధ్యక్షులు ములుగు జిల్లా బుట్టాయిగూడెం గ్రామము నుండి సర్వాయి గ్రామము వరకు రోడ్డు మరమత్తు చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.

7.ఆకులవారి ఘనపురం గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా బండ రామా దేవి భర్త రవీందర్ హెచ్ ఎన్ టిసి, లేదా ఐటిడిఎ లో ఉపాది కల్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.

8.ఆకులవారి ఘనపురం గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా నగవాత్ లక్ష్మి భర్త పర్తి నాయక్ గర్దిన్ పని ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.

9.వాడగూడెం గ్రామం మంగాపేట మండలం ములుగు జిల్లా కి చెందినా మది సతీష్ తండ్రి పేరు సత్యం 7.00 గల భూమిలో ఫామాయిల్ మొక్కలు మంజూరు చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.



10.బీరెల్లి గ్రామం తాడ్వాయి మండలం ములుగు జిల్లా కి చెందినా అన్నోతు బద్రు తండ్రి బాల్య జి.సి.సి. డీలర్ కాంట్రాక్ట్ సేల్స్ మెన్ గా పని చేయుచున్నాను జి.సి.సి. నర్సంపేట బ్రాంచ్ ఆఫీస్ కు ట్రాన్స్ఫర్ చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.

11.మామిడిగూడెం గ్రామ మంగపేట మండలం ములుగు జిల్లా కి చెందినా జెజ్జరి వెంకటమ్మ భర్త సమ్మయ్య గిరివికాసం క్రింద బోరు వెల్ మంజూరు చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.

12.వాడగూడెం గ్రామం మంగపేట మండలం ములుగు జిల్లా కి చెందినా మడి సతీష్ తండ్రి గిరివికాసం క్రింద అటవీ హక్కుల భూమి లో బోరువేల్ మంజూరు చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.

13.చుంచు పల్లి గ్రామం మంగపేట మండలం ములుగు జిల్లా కి చెందినా కుర్సం స్వప్న తండ్రి నరసింగ రావు విద్యా సంస్థ లో ఉపాది కల్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.

ఈ కార్యక్రమంలో వై.పోచం డిప్యూటి డైరెక్టర్ ఐ.టి.డి.ఏ.ఏటూర్ నాగారం. శ్రీ.డా.కే.క్రాంతి కుమార్ డిప్యూటీ డిఎం హెచ్ఓ , .అనిల్ డిటి (ఎస్డీసి) ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం , ఎమ్.సురేష్ బాబు స్టాటిస్టికల్ ఆఫీసర్ ఎస్వో ఐ.టి.డి.ఏ.ఏటూర్ నాగారం .ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆర్.ఐ.టి.ఐ. ఏటూర్ నాగారం కొండల్ రావ్ జే.డి.ఎం ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం కిరణ్ కృష్ణా రావ్ సీనియర్ అసిస్టెంట్/ లైజన్ ఆఫీసర్ లీగల్ సెల్ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం .ప్రభాకర్ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం మరియు కే.ప్రభాకర్ పెస కో %-% ఆర్డినేటర్ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం,మరియు ఇతర సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

## గౌడ్స్ ఎస్టి హెూదాను కావాలనుకోవడం రాజ్యాంగ విరుద్ధం

### జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి



వెంకటాపురం,(తెలంగాణ పత్రిక) నవంబర్ 11 :గిరిజనేతరులైన గౌడ్స్ ఏజెన్సీ ప్రాంతాల్లో ఎస్టీ హెూదా కావాలనుకోవడం విడ్డూరమని గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ఎద్దేవా చేశారు. సోమవారం వెంకటాపురం మండల వ్యాప్తంగా ఆదివాసీ గ్రామాలను విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా కమ్మరిగూడెం గ్రామంలో ఆదివాసి పెద్దలతో యువతతో సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా పూనెం సాయి ప్రసంగిస్తూ, గిరిజనేతరులు (నాన్ ట్రైబ్)అయిన గౌడ్స్ ఎస్టీలుగా గుర్తించమని అడగడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన మండిపడ్డారు,1950 జనవరి 26న రాష్ట్రపతి షెడ్యూల్ ఆదిమ తెగలను గుర్తించి రాజ్యాంగంలో ఆదిమా తెగల కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించారని ఆయన గుర్తు చేశారు. ఏజెన్సీలోకి వలస వచ్చిన గౌడ్స్ కులస్తులను కుల గణన నమోదులో బిసి,బీ గానే నమోదు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో జీవించే నైతిక హక్కు వలస గిరిజనేతరులకు ఏమాత్రం లేదని ఆయన అన్నారు. ఆదివాసి ప్రాంతానికి బతుకుదెరువు కోసం ఏజెన్సీలోకి వలస వచ్చిన గౌడులను తిరిగి మైదాన ప్రాంతానికి తరలించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన స్వార్థం కోసం 1976 సంవత్సరంలో బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చి ఆదివాసులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని ఇప్పుడు మరల గౌడులను ఎస్టీలలో కలపాలని ఈ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన మండిపడ్డారు. గిరిజన పాలకిమండలి ఆమోదం లేకుండా ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకోకూడదని ఆయన గుర్తు చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతం గిరిజన చట్టాలను నిర్వీర్యం చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టుతుందని, ఆదివాసి సమాజం మేలుకొలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన గుర్తు చేశారు. మన చట్టాలు మన జీవోలు కాపాడుకునే దిశగా యువత ఉద్యమాల్లో ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో పర్శిక మోహనరావు, పూనెం రవి,పర్శిక సూరి బాబు,గణపతి ఉన్నారు,

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఘన సన్మానం

వెల్దుర్తి నవంబర్: 11 తెలంగాణ పత్రిక:ఎస్ జి ఎఫ్ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సోమవారం పాఠశాల అధ్యాపకులు పలు పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు అభినందించారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల పరిధిలోని మానేపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నందిని ఎస్ జి ఎఫ్ అండర్ 14వ విభాగంలో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన నందిని కి మానేపల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందం 5000 రూపాయలు ప్రోత్సాహక నగదు బహుమతి అందజేశారు . అనంతరం రాష్ట్ర స్థాయికి ఎంపికైన నందిని, శివాని,లను పిఈటి సంతోష్ కుమార్ లను మాజీ ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మంచి ప్రతిభ కనబరిచి పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మానేపల్లి పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నంత శిఖరాలకు అధిరోహిస్తారని ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని స్వరూప నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ యాదగిరి, ఎంఎన్ ఓ సీతారాం, మానేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కౌనల్య, వెల్దుర్తి ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య, ఏ ఏ పి సి చైర్మన్ వసంత, మాజీ ఎస్ఎంఎస్ చైర్మన్ దాసరి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నరేందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కార్యకర్తలకు అండగా ఉంట

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన సందర్భంగా సన్మాన

తెలంగాణ పత్రిక నవంబర్ 11రాయికోడ్ కార్యకర్తలకు అండగా ఉంటాన్ని సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గొల్ల అంజయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని నాగ్వార్ గ్రామంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన సందర్భంగా సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ.... మారుమూల గ్రామంలో వెనుకబడిన తరగతిలో గొల్ల కులంలో జన్మించి లాయర్ వృత్తిని కొనసాగిస్తూ.. కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించినందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులతో జిల్లాస్థాయిపదవి దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. తమ గ్రామం మండలంలోని గ్రామాల ప్రజలకు ఏ విధమైన సమస్యలు ఉన్న కార్యకర్తలకు ఎల్లప్పుడూ వెన్నంటి ఉండి పార్టీకి సేవ చేయడం అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సిద్ధన్న పాటిల్ ,తాజా మాజీ జెడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్ పార్టీ సీనియర్ నాయకులు బసవరాజ్ పాటిల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏసయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింలు, యూత్ అధ్యక్షులు ప్రభాకర్, మాజీ సర్పంచ్లు కేదార్నాథ్ పాటిల్,సతీష్, మండల నాయకులు సతీష్ పులకర్ణి, బాలయ్య, బాసిద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ , కృష్ణ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కేదార్నాథ్ పటేల్ ఏసప్ప మాజీ వైస్ చైర్మన్ మహంకాళి సొసైటీ చైర్మన్ నాగిశెట్టి పటేల్ సొసైటీ డైరెక్టర్లు శీను వివిధ గ్రామాల సర్పంచులు నవీన్ పండరి సతీష్ నరేష్ లక్ష్మణ్ మారుతి రావు పటేల్ కాశీనాథ్ పటేల్ ఎంపీటీసీలు కృష్ణ ప్రజాప్రతినిధులు కలిసి సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీపాల్ రెడ్డి అలిగే ప్రవీణ్ దత్తు బాలయ్య రఫిక్ రాజు నాగయ్య లక్ష్మయ్యతదితరులు పాల్గొన్నారు.

## నూగూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం ముగ్గురికి పరిస్థితి విషమం



వెంకటాపురం( తెలంగాణ పత్రిక) నవంబర్ 11 : ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు సమీపంలో సోమవారం సాయంత్రం ద్విచక్ర వాహనం పై వెళుతున్న ముగ్గురు యువకులు అదుపుతప్పి క్రింద పడ్డారు ఈ ప్రమాదంలో వారికి తలకు బలమైన గాయాలయ్యాయి. అయితే . క్షత గాత్రులు వారి పేర్లు గ్రామం పేర్లు చెప్పలేకపోతున్నారు. వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఏటూరు నాగారం, ప్రభుత్వ వైద్యశాల తరలించారు అక్కడ నుండి ములుగు ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తున్నట్లు సమాచారం. ఈ ప్రమాదంపై క్షత గాత్రుల పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## సమగ్ర కుటుంబ సర్వేపై సైబర్ నేరగాళ్ల కన్ను

### రూరల్ సీఐ సర్వయ్య.. ఎస్సై మురళీధర్ రాజ్



కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 11( తెలంగాణ పత్రిక):సర్వే పేరుతో వచ్చే ఫోన్ కాల్స్,మెసేజ్‌లను ఎట్టిపరిస్థితుల్లో నమ్మవద్దనీ,రాష్ట్ర వ్యాప్తంగా జరిగే కుటుంబ సర్వే లో బాగంగా నేరుగా అధికారులే ఇంటికి వస్తారు తప్ప ఫోన్ లో ఎవరు సంప్రదించరనీ,కాబట్టి ఇట్టి విషయాన్నీ ప్రజలు గమనించి అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య తెలిపారు. కేసముద్రం పోలీసు కార్యాలయంలో జరిగిన పత్రికా సమా వేశంలో ఎస్సై మురళీధర్ రాజ్ కలిసి ప్రజలకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే పేరుతో అలాంటి ఫోన్‌కాల్స్,మెసేజ్‌లు వస్తే బాధితులు వెంటనే 1930 కి కాల్ చేయగలరనీ సూచించారు. కొంతమంది సర్వే చేస్తున్నామని ఆధార్,పాన్ తదితర పత్రాలు పంపాలని,లేకపోతే తాము పంపించే లింక్ క్లిక్ చేసి వివరాలు నమోదు చేసుకోవాలని నమ్మించి మోసాలకు పాల్పడుతూ వాట్సప్‌కు వెబ్ లింక్‌లు,ఏపీకే లింక్‌లు పంపిస్తారు కావున అట్టి లింకులపై జాగ్రత్తగా ఉండగలరు. అలాగే ఎలాంటి ఆన్ లైన్ మోసాలు జరిగినా కూడా వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయగలను ఈ సందర్భంగా కోరారు.

## ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను స్వాగతిస్తున్నాం

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుదర్శన్



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను స్వాగతిస్తున్నాం అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాముని సుదర్శన్ నేత అన్నారు. సోమవారం ఆయన స్థానిక పిట్లం మార్కెట్ యార్డులో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాజకీయ దురుద్దేశంతో కొందరు సర్వేపై అపోహలు సృష్టిస్తున్నారన్నారు. బీసీ లు ఎలాంటి అపోహలకు గురి కాకుండా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి నీలకంటి సంతోష్, జుక్కల్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆకుల లక్ష్మణ్ యాదవ్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి రాజేందర్ మండల ఉపాధ్యక్షులు బాబాగౌడ్ యూత్ అధ్యక్షులు కాటేపల్లి హనుమన్లు మండల సోషల్ మీడియా ఇంచార్జ్ అఫ్రోజ్, సీనియర్ బీసీ నాయకులు మరగల దయానంద్, చిప్ప శివ,గూడ నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# వ్యాపార సంస్థల అభివృద్ధికి కృషి చేయాలి

**చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులచే ప్రమాణ స్వీకారం**

**ముఖ్యఅతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే హనుమండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి**




**పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)**బీమహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని, చాంబర్ ఆఫ్ కామర్స్ గత అక్టోబర్ నెలలో ఎన్నికలు జరగగా అధ్యక్షుడిగా గెలుపొందిన మచ్చ సురేష్ వారి టీం సభ్యులను నేడు తొర్రూరు డివిజన్ కేంద్రంలోని మహబూబాబాద్ కు వెళ్లే మార్గంలో ఆర్ఎస్ లక్ష్మీ గార్డెన్ వెంకటలక్ష్మి బాయిల్డ్ రైస్ మిల్ యందు, చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలలో గెలుపొందిన వారిచే ప్రమాణ స్వీకారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు హనుమండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఉన్న ప్రతి వ్యాపారస్తులు వారి వారి వ్యాపారాలను చూసుకోవడమే తప్ప ఇతరుల విషయాలలో జోక్యం చేసుకోకుండా ఉంటారు అని అభినందించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ వారికి కావలసిన మా వంతు సహాయాన్ని ప్రభుత్వం చే అందించేందుకు కృషి చేయడమే కాకుండా తోరూరు పట్టణ కేంద్రంలో వ్యాపారస్తులకు మా ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్, మాట్లాడుతూ నేడు, మా చాంబర్ ఆఫ్ కామర్స్ ఈ స్థాయికి ఎదిగిందంటే వ్యాపారులందరి సహాయ సహకారాలు మరియు తొర్రూరు పట్టణ రాజకీయ పుర ప్రముఖులచే ఈ స్థాయికి ఎదిగిందని అన్నారు. ఒకనాడు 1979లో మర్చంట్ వేల్ పేరుగా ఉన్న మా సంస్థ ఇటుక ఇటుక ను పేరుస్తూ నేడు ఈ స్థాయికి రావడం, చాలా అభినందనీయమని అన్నారు.మా చాంబర్ ఆఫ్ కామర్స్ రాజకీయ పార్టీలకు అతీతంగా ఉంటుందని రాజకీయ పార్టీలకు మా చాంబర్ ఆఫ్ కామర్స్ కు ఎలాంటి సంబంధం లేదు అని అన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ కు ప్రభుత్వం చే కొన్ని నిధులు కేటాయించాలని మా వ్యాపార అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వారి వంతు సహకారాన్ని అందించాలని కోరారు.ఇప్పటివరకు మా సంస్థ 70 లక్షల రూపాయల నిధులను సమకూర్చుకుంది అని మచ్చ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి చాంబర్ ఆఫ్ కామర్స్ టీం సభ్యులు అభినందనలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో,పిఎస్సిఎస్ చైర్మన్ కాకిరాలహరి ప్రసాద్, బి రవీందర్ రెడ్డి, తోరూర్ మున్సిపల్ చైర్మన్, మంగళపల్లి రామచంద్రయ్య, తొర్రూర్ ఆర్డీవో జి గణేష్ , తొర్రూరు డిఎస్పి, కృష్ణ కిషోర్ మున్సిపల్ కమిషనర్, శాంత కుమార్, మాజీ ఛాంబర్ ఆఫ్ కామర్స్, అధ్యక్షులు, బిజ్జాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గణనపై ఫోన్ కాల్స్-అప్రమత్తంగా ఉండాలి

**ఎస్సై మురళీధర్ రాజు**



**( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 11:**ప్రభుత్వం కులగణ న చేపట్టిన దృష్ట్యా సర్వే పేరుతో వచ్చే ఫోన్ కాల్స్-మెసేజ్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజు సోమవారం ప్రజలకు సూచించారు. అధికారులు నేరుగా తమ ఇళ్లకు వచ్చి గణన చేపడుతారన్నారు. సైబర్ నేరగాళ్లు సర్వే పేరుతో ఆధార్,పాన్ కార్డ్ వాట్సాప్ లో పంపమని, లేనిపక్షంలో తాము పంపించే లింకులపై క్లిక్ చేసి వివరాలు నమోదు చేసుకోవాలని నమ్మించి మోసాలకు పాల్పడతారని హెచ్చరించారు.తమ ఫోన్ లకు సమగ్ర గణనపై కాల్ చేసినా,మెసేజ్లు పంపిన తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు.

## అనుమానాస్పదంగా ఒకరు మృతి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 11. తెలంగాణ పత్రిక**రామారెడ్డి గ్రామానికి చెందిన భవానిపేట రాజయ్య(77)కులము మున్నూరు కాపు ఆదివారం రాత్రి మృతుని పొలం కౌలుకు చేసుకుంటున్నా కన్నాపూర్ తండాకు చెందిన భావ్ సింగ్ తో కలిసి కొనుగోలు కేంద్రం వద్ద వరి కుప్పలు చేసి ఆ తర్వాత కన్నాపూర్ లోని బావ్ సింగ్ ఇంటి ముందర అరుగు పై కూర్చొని తింటుండగా రాజయ్యకు చాతి నొప్పి రావడం వలన అక్కడి కి అక్కడే మృతిచెందాడని స్థానికుల సమాచారం.మృతుడి భార్య భవానిపేట్ బాల్ నర్సవ్వ ఫిర్యాదు చేయగా ఏఎస్ఐ రవీందర్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మహిళల రక్షణ, భద్రత కోసమే పోలీసులు

**మహిళలెవరు భయపడకండి, ధైర్యంగా ఉండండి**

**సమస్యలపై పోలీసులను సంప్రదించండి**

**రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 11 (తెలంగాణ పత్రిక):-** మహిళ రక్షణ బద్ధత కోసమే పోలీసులు ఉన్నారని మహిళలు భయపడకుండా ధైర్యంగా ఉంటూ సమస్యలపై పోలీసులను సంప్రదించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉమెన్స్ సేఫ్టీ వింగ్ వారిచే రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం విభాగానికి జారీ చేయబడిన టీజింగ్, ర్యాగింగ్, వర్క్ ప్లేస్ హరాస్మెంట్, సోషల్ మీడియా హరాస్మెంట్, తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి తదితర వాటిపై అవగాహన కల్పించేందుకు వాల్ పోస్టర్లను సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి, షీ టీం సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి మాట్లాడుతూ, మహిళలు ఎవరైనా ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్, స్నాప్ చాట్, టెలిగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులకు, లైంగిక వేధింపులకు గురిచేసిన, బ్లాక్మెయిల్ చేసిన, మహిళలు పని చేస్తున్న ప్రదేశాలలో ఎవరైనా మహిళల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించిన వెంటనే షీ టీం ను సంప్రదించాలని సూచించారు. మహిళలు పని చేసే ప్రదేశాల్లో స్వేచ్ఛగా, సురక్షితంగా పనిచేయడం మహిళా ఉద్యోగిగా అది వారి హక్కు అని తెలిపారు. పిల్లలు, విద్యార్థినిలు, యువతులు, మహిళల రక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యమని, ఎవరైనా ఎవరి వలనైనా ఇబ్బందులకు గురైతే, భయపడకుండా ధైర్యంగా ఉండి, వెంటనే డయల్ 100, స్థానిక పోలీస్ అధికారులకు, రామగుండం పోలీస్ కమిషనర్ షీ టీం వాట్సాప్ నెంబర్ 6303923700, ఫేస్బుక్ ఐడీ షీటీం రామగుండం, ట్విట్టర్ ఐడి షీటీంఆర్జిఎం, ఇంస్టాగ్రామ్ ఐడి షీటీంఆర్జీఎం ల ద్వారా సైతం సంప్రదించాలని సూచించారు. తల్లిదండ్రులు రోజు కాసేపు వారి



పిల్లలతో మాట్లాడి, సరదాగా వారికి సమయం కేటాయించాలని, సమాజంలో మంచి చెడుల గురించి అర్థమయ్యేలా వారికి వివరించాలన్నారు. అదేవిధంగా పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, మంచిర్యాల జోన్ షీ టీం ఇంచార్జ్ ఎస్ఐ హేమ, పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పరిధిలోని షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మం నగరం మూడో డివిజన్ కార్పొరేటర్ మల్లీద్ జగన్ దశదిన కర్మ లో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుడు దాసరి శ్రీనివాస్"



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 11):-ఖమ్మంలో పట్టణం మూడవ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్ దశ దిన కర్మకు హాజరైన తెలంగాణ ఉద్యమకారుడు దాసరి శ్రీనివాస్ , జగన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ మరణం అత్యంత బాధాకరమని, వారు ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు జమ్మి వీరబాబు, కామా ప్రభాకర్ పాల్గొన్నారు..

# నిబద్ధతతో కష్టపడేవారికే స్థానిక ఎన్నికల్లో టికెట్లు

**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-11 (తెలంగాణ పత్రిక):** పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అధ్యక్షతన సోమవారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్దపల్లి నియోజకవర్గ మున్సిపాలిటీ, మండల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మాట్లాడుతూ,కార్యకర్తలు నిజాయితీగా పార్టీ కోసం కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఏదో ఒక అసంతృప్తి, ఏదో కోల్పోయాం అనే భావం నాయకుల్లో కార్యకర్తలలో ఉందని,దేశ రాజకీయాల్లోనే ఒక ప్రభలమైన శక్తిగా బీఆర్ఎస్ పార్టీ, దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని అరుదైన ఖ్యాతి గౌరవం బీఆర్ఎస్ సొంతం అని అన్నారు.స్వలాభం కోసం వచ్చిన వారే, పార్టీ విడిచి పోయారని వారికోసం బాధపడే అవసరం లేదన్నారు.బీఆర్ఎస్ పార్టీలో లక్షల మంది కార్యకర్తలు ఉన్నారని, బిఆర్ఎస్ పార్టీ ఉద్యమం నుంచి పుట్టిన పార్టీ అని అన్నారు.నిజాయితీతో నిబద్ధతతో పార్టీ కోసం కష్టపడేవారికే స్థానిక ఎన్నికల్లో టికెట్లు ఉంటాయన్నారు.రానున్న రోజులు బిఆర్ఎస్ పార్టీవే అని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్ రెడ్డి భాష ప్రవర్తన పద్ధతి ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.తెలంగాణ ప్రజా పరిపాలన నడుస్త లేదని,దోపిడీ పరిపాలన నడుస్తోందని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో ప్రజలు తరిమి కొట్టే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, మాజీ జెడ్పీటీసీ గంట రాములు, మాజీ ఎంపీపీలు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# ఎస్సారెస్పీ ప్రభుత్వ భూములను కాపాడాలని అడిషనల్ కలెక్టర్ వినతి

**హుజురాబాద్ నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)**ఎస్సారెస్పీ ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ...కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ యువజన కాంగ్రెస్ నేత టేకుల శ్రావణ్ వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .హుజురాబాద్ పట్టణ నడిబొడ్డున సైదాపూర్ రోడ్డులో గల ఎస్సారెస్పీ ప్రభుత్వ భూమిని కొంత మంది ఆక్రమించుకొని పలు నిర్మాణాలు చేపడుతున్నారని ఎస్సారెస్పీ డివిజన్ (1) పరిధిలో గల ప్రభుత్వ భూమి ఎడమ,కుడి కాలువకు ఇరువైపులా భూములు కబ్జా చేసి యదేచ్ఛగా మున్సిపల్ కార్యాలయం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారని ఇదంతా జరుగుతున్న మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదని అన్నారు ఇట్టి విషయమై హుజురాబాద్ ఆర్ డి ఓ ఫిర్యాదు చేసినట్టు అడిషనల్ కలెక్టర్ దృష్టి కి తీసుకువెళ్ళినట్టు తెలిపారు ఎస్సారెస్పీ ఎడమ,కుడి వైపుల కొన్ని ఎకరాలు అక్రమించుకున్నారని అట్టి ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై తగు చర్యలు తీసుకొని అట్టి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటే ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుందని అన్నారు ఇట్టి విషయమై హుజురాబాద్ ఆర్ డి ఓ ఫిర్యాదు చేసినట్టు అడిషనల్ కలెక్టర్ దృష్టి కి తీసుకువెళ్ళినట్టు తెలిపారు తప్పకుండా ఈ విషయం పై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.



# ప్రభుత్వ భూమి కబ్జాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**-ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రభుత్వ భూమిని ధరణి లో ఎక్కించిన అధికారులు**

**తెలంగాణ భూముల పరిరక్షణ సమితి అద్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్**



**తెలంగాణ పత్రిక, నవంబర్ నల్లగొండ 11:**నల్గొండ జిల్లా చింతపల్లి మండలం తక్కపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 189 లో గల ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు ఎలాంటి ఆధారాలు లేకుండా ధరణిలో ఎక్కించారు అని గూటం ముత్తయ్య తెలంగాణ భూముల పరిరక్షణ సమితి అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్ ఆధ్వర్యంలో సోమవారం రోజు నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా తెలంగాణ భూముల పరిరక్షణ సమితి అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్ మాట్లడుతూ గూటం ముత్తయ్య గత 70 సంవత్సరాల నుంచి ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని అన్నారు.ఇదే సర్వే నెంబర్ లో ఇస్లావత బుజ్జి 1-31గుంటల భూమిని కబ్జా చేసి పై అధికారులు,ప్రజా ప్రతినిధుల అండ దండలతో ఎలాంటి ఆధారాలు లేకుండా తప్పుగా తన పేరు పై నమోదు చేసుకోవడం జరిగింది అన్నారు.అంతే కాకుండా రెవిన్యూ అధికారులు గూటం ముత్తయ్య కబ్జాలో,కాస్తు కాలంలో లేరని నోటీసులు పంపించి తప్పుడు నివేదికను పై అధికారులకి పంపించడం జరిగింది. ఈ విషయంలో కలెక్టర్ పూర్తిగా దర్యాప్తు చేసి ఎలాంటి ఆధారాలు లేకుండా ధరణిలో తప్పుగా నమోదు చేయబడిన ఇస్లవత్ బుజ్జి పేరు మీద ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 189/18 అ లో ఉన్న 1-31గుంటల భూమిని ధరణి నుండి తొలగించి వారికి సహకరించిన ప్రభుత్వ అధికారుల పై చట్టపరమైన చర్యలు తీసుకొని గూటం ముత్తయ్య కి న్యాయం చేయాలని ఈ సందర్భంగా తెలంగాణ భూముల పరిరక్షణ సమితి అద్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్ కలెక్టర్ నికోరారు. ఇట్టి విషయంలో గూటం ముత్తయ్య కి న్యాయం చేయని యెడల తెలంగాణ భూముల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్షకు పూనుకుంటామని ఈ సందర్భంగా ప్రవీణ్ అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కమిటీ సభ్యులు చిన్నోల శ్రీకాంత్,భూ బాధితులు గూటం ముత్తయ్య,గూటం సుజాత పాల్గొన్నారు.



# అందరికీ ఆదర్శం మౌలానా అబ్దుల్ కలాం

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్ నవంబర్ 11, తెలంగాణ పత్రిక** భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆచరించిన జీవితం అందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం అబుల్ కలాం జయంతి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా ఎన్నో వినూత్న సంస్కరణలతో విశిష్ట సేవలు అందించాలని, విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు కృషి చేశారని తెలిపారు. దేశంలో విద్యారంగ అభివృద్ధికి అహర్నిశలు పాటు పడ్డారని, దేశానికి ఆజాద్ అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత..

తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి:ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు పిట్లం ఎస్ఐ రాజు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు. బిచ్కుంద మండలం పుల్కల్ నుంచి పిట్లం మండలంలో మద్యల చెరువు గ్రామం మీదుగా ఆదివారం రాత్రి రెండు గంటల సమయంలో ఇసుకను తరలిస్తుండగా పోలీసులు ట్రాక్టర్‌ను ఆపి ఇసుక తరలింపునకు అనుమతి పత్రాలు చూయించాలని అడిగారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండటంతో పట్టుకుని పిట్లం పోలీసస్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.



# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 11( తెలంగాణ పత్రిక)**సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నైనాల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ను సందర్శించారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ గోడౌన్లను పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కొనసాగించాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని రవాణా చేయు విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, రైతులకు ఆన్లైన్ విధానం ద్వారా డబ్బులు పడేందుకు తగున ఏర్పాటు చేయాలని సూచించారు. సన్నధాన్యం, దొడ్డు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వేరువేరుగా ఏర్పాటు చేయడం జరిగిందని అందుకు తగిన విధంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు.ప్రభుత్వ సూచనల మేరకు మాయిశ్చర్ చూసి ధాన్యాన్ని సేకరించాలని, తగినన్ని గన్ని సంచులు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్యాడీ క్లీనర్స్, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు



త్రాగునీరు, విద్యుత్తు, మరుగుదొడ్ల, సదుపాయం కల్పించాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులకు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డి.ఎం.సివిల్ సప్లై కృష్ణవేణి ఎంపీడీవో ఉదయశ్రీ, డిప్యూటీ తాసిల్దార్ ఎర్రయ్య, రాజ్తో కలిసి ప్రత్యేకసైనా మార్కెట్ ప్రత్యేకశ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం మూడు రకాల చేపపిల్లల పంపిణీ

## మత్స్యకారుల అభివృద్ధికి మరింత కృషి చేస్తాం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





**కొడిమ్యాల ప్రతినిధి నవంబర్ 11. (తెలంగాణ పత్రిక)**కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం మత్స్యాశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న చేప పిల్లల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్స్యకారులకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశ్యం ప్రభుత్వం ఇట్టి మహోత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఈరోజు 3 రకాల చేపలను మైసమ్మ చెరువులో విడుదల చేశాం అని తెలిపారు, రాబోవు రోజుల్లో మత్స్యకారుల అభివృద్ధి మరింత కృషి చేస్తాం అన్నారు ఈ కార్యక్రమంలోమండలకాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరీ నారాయణ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, నాయకులు గుడి మల్లిఖార్జున్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,పర్లపల్లి ప్రసాద్, చంద్రమోహన్ రెడ్డి, ముమ్మాడి స్వామీ,సురుగు శ్రీనివాస్,వినోద్ రెడ్డి,అజయ్ గౌడ్,మహంకాళి గంగారాజాం, రాగం శంకర్,రాజనర్సు,గోల్కొండ రాజు మహేష్,రంజిత్, శ్రీను, సాయి,కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.

# ది రాజేష్ ఫౌండేషన్ విశ్వ ప్రగామి ట్రస్ట్ ఆధ్వర్యంలో వయోజన విద్యా సెంటర్లు

**ఎల్లారెడ్డి పేట, తెలంగాణ పత్రిక నవంబర్ 11 :** ది రాజేష్ ఫౌండేషన్ విశ్వ ప్రగామి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పేట మండలంలోని 5 గ్రామాలలో వయోజన విద్యా సెంటర్లను ప్రారంభించడం జరిగిందని ది రాజేష్ విశ్వ ప్రగమీ ట్రస్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుమ్మరి రాజేష్ తెలిపారు. ఈ ట్రస్ట్ ద్వారా చదువు నేర్చుకోవడానికి కావల్సిన పరికరాలు బోర్డు, పలకలు, లైట్స్, ఆరోగ్యానికి సంబంధించిన మొక్కలు, పుస్తకాలు ట్రస్ట్ సహకారంతో పంపిణీ చేయడం జరిగింది. స్థానికంగా ఉన్న ది రాజేష్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుమ్మరి రాజేష్ మాట్లాడుతూ విశ్వ ప్రగమీ ట్రస్ట్ సేవలను కొనియాడారు. ఈ సామాజిక సేవ సంస్థ ద్వారా 5 గ్రామాలలో వయోజన విద్యా అభివృధి జరుగుతుంది నిరుపేద కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ట్రస్ట్ సేవల ద్వారా సామాజిక, ఆర్థిక,




ఆరోగ్య, ఉద్యోగ రంగాల్లో అభివృద్ధి చెందుతారు అని సంస్థ ప్రతినిధి రాజు అన్నారు. ఈవెనింగ్ కార్యక్రమంలో పాస్టర్ బత్తుల యేసుదాసు గిద్యోను దేవానంద్ లు తదితరులు పాల్గొన్నారు,

# తెలంగాణ ప్రభుత్వం మూడు రకాల చేపపిల్లల పంపిణీ

## మత్స్యకారుల అభివృద్ధికి మరింత కృషి చేస్తాం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**కొడిమ్యాల ప్రతినిధి నవంబర్ 11. (తెలంగాణ పత్రిక)**కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం మత్స్యాశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న చేప పిల్లల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్స్యకారులకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశ్యం ప్రభుత్వం ఇట్టి మహోత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఈరోజు 3 రకాల చేపలను మైసమ్మ చెరువులో విడుదల చేశాం అని తెలిపారు, రాబోవు రోజుల్లో మత్స్యకారుల అభివృద్ధి మరింత కృషి చేస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరీ నారాయణ గౌడ్,మార్కెట్ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, నాయకులు గుడి మల్లిఖార్జున్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,పర్లపల్లి ప్రసాద్, చంద్రమోహన్ రెడ్డి, ముమ్మాడి స్వామీ,సురుగు శ్రీనివాస్,వినోద్ రెడ్డి,అజయ్ గౌడ్,మహంకాళి గంగారాజాం, రాగం శంకర్,రాజనర్సు,గోల్కొండ రాజు మహేష్,రంజిత్, శ్రీను, సాయి,కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.

# వెజిటేరియన్లు అయిన పిల్లలకు ప్రొటీన్ ఎలా? ఎలాంటి ఆహారం పెట్టాలి?

పిల్లల ఎదుగుదలకు ప్రొటీన్ చాలా అవసరం. కానీ శాకాహారులకు సాధారణ ఆహారంలో అది సరిపడినంత దొరకడం కష్టం అంటారు కదా! మరి వెజిటేరియన్లు అయిన పిల్లలు చక్కగా ఎదగాలంటే ఎలాంటి ఆహారం పెట్టాలి. జీడిపప్పు, బాదం లాంటి ఖరీదైనవి కాకుండా మామూలు ఆహారం తినేవాళ్లకు కూడా సరిపోయేలా ఏమైనా పదార్థాలు ఉన్నాయా? తెలుపగలరు. నిర్మాణంలోనూ, దాని పనితీరులోనూ ఇది కీలకపాత్ర పోషిస్తుంది. మన శరీరంలోని సగానికిపైగా ప్రొటీన్ కండరం రూపంలో మిగతాది ఎముక, మజ్జ, చర్మాల్లో ఉంటుంది. 20 దాకా అమైనో యాసిడ్ల సమ్మేళనంగా ఇది తయారైక్కని పౌష్టికాహారం పిల్లల ఎదుగుదలకు అత్యావశ్యకం. అందులోనూ శరీర నిర్మాణానికి ప్రొటీన్ చాలా అవసరం. ప్రతి కణంతే, అందులో 9 ముఖ్యమైన వాటిని మనం ఆహారం ద్వారా తీసుకోవలసిందే. సాధారణంగా మాంసంలో దొరికే ప్రొటీన్‌లో ఇవన్నీ ఉంటాయి. శరీరం దాన్ని బాగా శోషించుకుంటుంది కూడా. కానీ



శాకాహారం విషయంలో ఇలా ఉండదు.

# సీసీఎల్ ప్రొడక్ట్స్‌కు తగ్గిన లాభాలు...

ఇన్‌స్టెంట్ కాఫీ తయారీ సంస్థ అయిన సీసీఎల్ ప్రోడక్ట్స్ గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికానికి కన్సాలిడేటెడ్ ఖాతాల ప్రకారం రూ. 730కోట్ల ఆదాయాన్ని, రూ. 65.22 కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది. త్రైమాసిక ఈపీఎస్ రూ. 4.90గా నమోదైంది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో ఆదాయం రూ. 522 కోట్లు, నికరలాభం రూ. 85.29 కోట్లుగా నమోదయ్యాయి. దీంతో పోలిస్తే ప్రస్తుత నాలుగో త్రైమాసికంలో ఆదాయం పెరిగినప్పటికీ నికరలాభం తగ్గడం గమనార్హం. గత ఆర్థిక సంవత్సరం (2023-24) పూర్తి కాలానికి సీసీఎల్ ప్రోడక్ట్స్ ఆదాయంరూ. 2,660 కోట్లు కాగా, దీనిపై రూ. 250 కోట్ల నికరలాభం, రూ. 18.80ఈపీఎస్ నమోదయ్యాయి. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో ఆదాయం రూ. 2,074 కోట్లు, నికరలాభం రూ. 283 కోట్లు, ఈపీఎస్ రూ. 21.35గా ఉన్నాయి. గత ఆర్థిక



సంవత్సరం నాలుగో త్రైమాసికంలో, పూర్తి ఆర్థిక సంవత్సరంలో ఆదాయం పెరిగినప్పటికీ, నికరలాభం

# పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం





**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 11 తెలంగాణ పత్రిక**నిజామాబాద్ జిల్లా వర్ని మండలంలోని హుమ్నాపూర్, పాతవర్ని గ్రామాల్లో ఆటోలో తిరిగుతూ ప్రజల నుంచి రేషన్ బియ్యం కొనుగోలు స్తున్నారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తే పీడీ యాక్టు ఉన్నప్పటికీ స్మగ్లర్లు మాత్రం దందా కొనసాగిస్తూనే ఉన్నారు. పీడీ యాక్టు నమోదు చేస్తే జైలు నుంచి బయటపడే అవకాశం లేకపోయినప్పటికీ దందా మాత్రం ఆపడం లేదు. పేదలకు చెందవలసిన బియ్యం పక్కదారి పట్టిస్తూ బియ్యం స్మగ్లర్లు లక్షలు గడిస్తున్నారు.

# అనుమానాస్పదంగా ఒకరు మృతి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 11. తెలంగాణ పత్రిక**రామారెడ్డి గ్రామానికి చెందిన భవానిపేట రాజయ్య(77)కులము మున్నూరు కాపు ఆదివారం రాత్రి మృతుని పొలం కౌలుకు చేసుకుంటున్నా కన్నాపూర్ తండాకు చెందిన భావ్ సింగ్ తో కలిసి కొనుగోలు కేంద్రం వద్ద వరి కుప్పలు చేసి ఆ తర్వాత కన్నాపూర్ లోని బావ్ సింగ్ ఇంటి ముందర అరుగు పై కూర్చొని తింటుండగా రాజయ్యకు చాతి నొప్పి రావడం వలన అక్కడి కి అక్కడే మృతిచెందాడని స్థానికుల సమాచారం.మృతుడి భార్య భవానిపేట్ బాల్ నర్సవ్వ ఫిర్యాదు చేయగా ఏఎస్ఐ రవీందర్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్ కలెక్టరేట్ నవంబర్ 11 తెలంగాణ పత్రిక:** భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యారంగంలో ఎన్నో వినూత్న ఆవిష్కరణలతో విద్యాభివృద్ధికి కృషి చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరితో కలిసి హాజరై ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ విద్యా వ్యవస్థకు ఆజాద్ అందించిన సేవలను గౌరవించుకుంటూ ఆజాద్ జయంతి రోజున జాతీయ విద్యా దినోత్సవం, జాతీయ మైనార్టీ దినోత్సవాలను జరుపుకుంటున్నామని తెలిపారు. విద్యావ్యవస్థను పటిష్టం చేస్తూ ఐ.ఐ.టి.లు, పాఠశాలలు, విశ్వవిద్యాలయాల స్థాపనకు విశేష కృషి చేశారని, జాతిపిత మహాత్మాగాంధీవెంట నడిచిన ముఖ్యులలో ఒకరైన ఆజాద్ 35 సం. ల వయస్సులోనే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పదవి నిర్వహించారని అన్నారు. హిందూ-ముస్లిం మధ్య శాంతియుతంగా



ఒకతాటిపైకి తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషించారని అన్నారు. మహనీయుల ఆచరించి చూపిన సన్మార్గాలను యువత అనుసరిస్తూ దేశాభివృద్ధికి దోహదపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమతులాహారంతో ఆరోగ్యానికి మేలు..

ఆహారానికి సంబంధించి మనలో ఎన్నో అపోహలున్నాయి. గుడ్డు తింటే ఆరోగ్యానికి మేలని కొందరు చెబుతుంటే ఎగ్‌తో కొలెస్ట్రాల్ పెరుగుతుందని మరికొందరు చెబుతుంటారు.గుడ్డులో అధిక ప్రొటీన్‌తో ఆరోగ్యానికి మేలని కానీ పరిమితంగా తీసుకుంటే మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. ఆహారంలో మంచీ, చెడు అంటూ ఉండవని ఏమైనా మితంగా, సమతూకంతో సమతులాహారం తీసుకోవాలని న్యూట్రిషనిస్ట్ మామి అగర్వాల్ సూచిస్తున్నారు. ఇన్‌స్టాగ్రాంలో తన లేటెస్ట్ వీడియోలో ఆహారానికి సంబంధించిన అపోహలను క్లియర్ చేసే వివరాలను ఆమె పంచుకున్నారు. ఈ వీడియోలో నాలుగు ఆహార పదార్థాల గురించి ఆమె ప్రస్తావించారు. పోషకాలతో కూడిన నెయ్యిని సూపర్ ఫుడ్‌గా చెబుతుంటారు. అయితే మోతాదు మించితే మంచి ఆహారమైనా చెడుగా మారుతుంది. నెయ్యిని అధికంగా వేడి చేస్తే అనారోగ్యకర పదార్థాలు పేరుకుపోయే ప్రమాదం ఉంది. నెయ్యిని డీప్ ఫ్రై చేయకుండా ఆహారం రుచి కోసం ఓ టేబుల్ స్పూన్ వాడటం మేలని, మితంగా దీన్ని తీసుకుంటే ఆరోగ్యానికి మేలు చేస్తుందని మామి అగర్వాల్ చెబుతున్నారు. ఇక రోజువారీ ఆహారంలో భాగమైన రైస్‌ను పూర్తిగా దూరం పెట్టాల్సిన అవసరం లేదు. బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరగకుండా ప్రొటీన్, ఫైబర్‌తో బ్యాలెన్స్ చేసేలా చూసుకోవాలి. రైస్‌ను పరిమితంగా తీసుకుంటే ఆరోగ్యానికి జరిగే హాని ఏమీ లేదని చెప్పారు. ఇక ప్రొబయాటిక్స్,యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉండే పచ్చళ్లను కూడా పరిమిత మోతాదులో తీసుకోవచ్చు. వీటిలో సోడియం అధికంగా ఉండటంతో మితంగా తినడం మేలని ఆమె సూచిస్తున్నారు. ఇక కొబ్బరి కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుందని, ఇందులో ఉండే ఆరోగ్యకర కొవ్వులు, ఎంసీటీలు మంచివని పేర్కొన్నారు. ఇందులో పోషకాలు అధికంగా ఉన్నా క్యాలరీలు కూడా ఎక్కువే కావడంతో దీన్ని మితంగా తీసుకోవాలి.



# ఫైబర్ అధికంగా ఉండే ఆహార పదార్థాలివే..!

ఆహారంలో తగినంత ఫైబర్ తీసుకోవడం ద్వారా జీర్ణక్రియ సాఫీగా సాగడంతో పాటు మలబద్ధకం నివారించవచ్చు. ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఇక ఫైబర్ పుష్కలంగా ఉండే ఆహార పదార్థాల విషయానికి వస్తే ఓట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఓట్స్‌లో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ లెవెల్స్‌ను నియంత్రించడంతో పాటు బ్లడ్ షుగర్‌ను కంట్రోల్ చేస్తుంది. ఓట్స్ తరచూ తీసుకోవడం ద్వారా హృద్రోగ ముప్పును తగ్గించవచ్చు. ఫైబర్ అధికంగా ఉండే పప్పు ధాన్యాలు క్రమం తప్పకుండా తీసుకోవాలి. పప్పు ధాన్యాలు తింటే ప్రేవుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. పప్పు ధాన్యాల్లో ఉండే ఫైబర్ మలబద్ధకాన్ని నివారించి, ఆరోగ్యకర జీర్ణవ్యవస్థకు ఊతమిస్తుంది. చియా గింజల్లో కూడా ఫైబర్ అధికంగా ఉండటంతో వీటిని తీసుకోవడం ద్వారా బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గడంతో పాటు అధిక బరువు సమస్యను అధిగమించవచ్చు. వీటిలో ఉండే ఫైబర్ షుగర్, కొలెస్ట్రాల్ రక్తంలోకి వెళ్లే ప్రక్రియ నిదానమవుతుంది.



ఇది జీవక్రియల ఆరోగ్యాన్ని మెయింటైన్ చేయడంలో కీలకంగా పనిచేస్తుంది. ఇక ఫైబర్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను పరిశీలిస్తే.. ఓట్స్ పప్పు ధాన్యాలు చియా సీడ్స్ అవకాడో బెర్రీస్- బ్రకోలిజి క్వినోవా- బాదం స్వీట్ పొటాటో యాపిల్

# ఈ డ్రింక్‌తో అసిడిటీకి చెక్



మలబద్ధకం, అసిడిటీ, మూత్రనాళ ఇబ్బందులు, ఇమ్యూనిటీ ఇబ్బందులు వంటివి సహజంగా అన్ని వయసుల వారినీ వేధిస్తుంటాయి. మలబద్ధకం దీర్ఘకాలం కొనసాగితే కడుపుబ్బరం వంటి సమస్యలు తలెత్తి రోజువారీ పనుల్లో సమస్యలు ఎదురవుతుంటాయి. అసిడిటీ తరచూ గుండెలో మంట, అజీర్తి వంటి అనారోగ్యాలకూ దారితీస్తుంది. రోగనిరోధక వ్యవస్థ బలహీనమై పలు ఇన్ఫెక్షన్లు, అస్వస్థతల బారినపడే ముప్పు అధికమవుతుంది. ఇక మందుల వాడకం, విస్తృత చికిత్సల జోలికి వెళ్లకుండానే మన వంటింటిలో లభ్యమయ్యే పదార్థాలతో సులభంగా అసిడిటీ బారినుంచి తప్పించుకోవచ్చని న్యూట్రిషనిస్ట్ పాలక్ నగ్పాల్ చెప్పుకొచ్చారు.

# వికలాంగుల పెన్షన్ 6 వేలు ఇవ్వాలి

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో చెప్పిన విధంగా 6 వేల రూపాయలు ఇవ్వాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.సోమవారం కాప్రా పట్టణ వికలాంగుల సమాఖ్య ఆధ్వర్యంలో కాప్రా మునిసిపల్ కార్యాలయం నుండి ఈసీఐఎల్ చౌరస్తా వరకు జరిగిన ర్యాలీ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని వారికి మద్దతు తెలిపారు. వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని అలాగే మెట్రో ల్లో వికలాంగుల పాసులు అనుమతించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హౌసింగ్ బోర్డు మిర్పెట్ కార్పొరేటర్ ప్రభుదాస్ వికలంగుల సమాఖ్య ప్రతినిధులు బాబు జానీ



కుంటి అంజి, లక్ష్మి, చంద్ర శేఖర్, పాండు నాయక్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# ఆహా కిచెన్స్ హెూటల్ ను ప్రారంభించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 11(తెలంగాణ పత్రిక)చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ రిలయన్స్ సూపర్ మార్కెట్ పక్కన ఏర్పాటు చేసిన ఆహా కిచెన్స్ నూతన హెూటలను ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ హెూటల్ యువ యజమానులు చైతన్య ,మురళి నీ అభినందిస్తూ ప్రభుత్వ ఉద్యోగాల గురించి వేచి చూడకుండా స్వయం ఉపాధి ఏర్పరచుకున్నందుకు అభినందిస్తూ నాణ్యమైన తిను పదార్థాలను సరసమైన ధరలో ప్రజలకు అందించాలని, ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూసుకోవాలని కొనియాడారు,కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మొదలగువారు పాల్గొన్నారు,



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

పాలకుర్తి నవంబర్11(తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండలంలోని పెద్దతండ (బి), అయ్యంగార్ పల్లి గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ (రెవిన్యూ) సోమవారం పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా నెంబర్ లు కేటాయించి, దాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని సూచించారు. నిర్లక్ష్యం వహించిన సెంటర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ రాకేష్, తదితరులు ఉన్నారు.



# పేకాట శిబిరంపై దాడి...

పాలకుర్తి నవంబర్11 (తెలంగాణ పత్రిక ): పాలకుర్తి మండల కేంద్రంలోని విష్ణుపురం గ్రామ సమీపంలో అనంతరెడ్డి ఇంటి ముందు చెట్ల మధ్యలో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం రాగా పాలకుర్తి ఎస్ ఐ పవన్ కుమార్ వారి సిబ్బంది వెళ్లి మూడు ముక్కల పేకాట ఆడుతున్న 8 మంది వ్యక్తులను పట్టుకోవడం జరిగింది. పోలీసు వారిని చూసి ఒక వ్యక్తి పారిపోవడం జరిగింది.3300 రూపాయలను స్వాధీనం చేసుకోవడం జరిగింది .పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సోమిరెడ్డి కానిస్టేబుల్ సంపత్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.



# పలు బాధిత కుటుంభాలకు పరామర్శ అండగ ఉంట

**- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

దుబ్బాక ప్రతినిధి,నవంబర్11 (తెలంగాణ పత్రిక):తోగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో ఇటీవలె అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందిన చిక్కుడు నర్సీంలు.కాన్గల్ గ్రామానికి చెందిన మెడికే యాదయ్య ఆత్మహత్యతో మృతి చెందగా వారి కుటుంబాలను సోమవారం దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పరమర్శించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ చెరుకు విజయ రెడ్డి.మాజీ ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్క%శీ% స్వామి, మాజీ ఎంపిటిసి పిట్ల సత్తయ్య, బూస నిరంజన్ రెడ్డి,



భూపాల్ రెడ్డి, బషీర్,లింగాల కృష్ణ, చిక్కుడుప్పలయ్య. స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులు సత్వరమే ప్రారంభమయ్యేలా చూడాలి

**నాచారం కార్పొరేటర్ సాయిజెన్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఉప్పల్నవంబర్ 11 (తెలంగాణ పత్రిక) నాచారం డివిజన్ కు కొత్తగా ఏ ఈ గా నియమితులైన కీర్తి మరియు కొత్తగా నాచారం డివిజన్ కు డి ఈ గా బాధ్యతలు చేపట్టిన బాలకృష్ణ లు నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలవడం జరిగింది. ఈ సందర్భంలో కార్పొరేటర్ అధికారులతో పలు అభివృద్ధి పనుల విషయమై చర్చించడం జరిగింది. ప్రధానంగా అంబేద్కర్ విగ్రహం వద్ద నున్న పాత బ్రిడ్జి స్థానంలో 94 లక్షల రూపాయలతో మంజూరైన కొత్త బ్రిడ్జి నిర్మాణ పనులు సత్వరమే ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. అలాగే అంబేద్కర్ నగర్ కార్తికేయ నగర్ మధ్యలో పోచమ్మ గుడి వద్ద ఉన్న పాత బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మాణానికి సుమారు 64 లక్షలు నిధులు మంజూరై సుమారు మూడు సంవత్సరాలు దాటింది ఆ పనులు కూడా సత్వరమే భారం ప్రారంభమయ్యేలా చూడాలని. అలాగే సరస్వతి నగర్ కాలనీలో పార్క్ డెవలప్మెంట్ కొరకు 16 లక్షల రూపాయలు మంజూరైన పనులు ప్రారంభించలేదని సత్వరమే పనులు ప్రారంభమయ్యేలా చూడాలని అలాగే



అంబేద్కర్ నగర్ యువజన సంఘం భవనం కూడా దాదాపు మూడు సంవత్సరాలు దాటిన ఇప్పటివరకు పండ్లు ప్రారంభించలేదని సత్వరమే పనులు ప్రారంభమయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఇవి కాకుండా రైతు బజార్లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం కొరకు అలాగే ఎర్రకుంట లోని హిందూ స్మశాన వాటికను వైకుంఠధామంగా తీర్చిదిద్దేందుకు అలాగే పలు రోడ్లు తదితర విషయాలపై చర్చించడం జరిగింది,ఈ కార్యక్రమంలో గ్రేటర్ బారాస నాయకులు సాయి జెన్ శేఖర్ వర్క్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమాల దిక్సూచి దుస్సా చేరాలు

**- పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో దుస్సా చేరాలు స్మారక సభ**

**- పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు,**

**- వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్**

నర్సంపేట నవంబర్ 11( తెలంగాణ పత్రిక ప్రతినిధి)దేశంలో కుల, మత, ఆర్థిక అసమానతలు లేని శాస్త్రీయ విద్య సాధన కోసం జరిగే పోరాటాలకు దుస్సా చేరాలు నేటికీ దిక్సూచిలా నిలుస్తున్నాడని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్ లు అన్నారు.సోమవారం నల్లబెల్లి మండలం మేడేపల్లి గ్రామంలో పి.డి.ఎస్.యు. విప్లవ విద్యార్థి అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని "భారీ విద్యార్థి ర్యాలీ" నిర్వహించి, విప్లవ విద్యార్థి నాయకుడైన "దుస్సా చేరాలు స్థూపంపై పి.డి.ఎస్.యు. బిగిపిడికిలి జెండా ఎగరవేసి,ఘనంగా నివాళులు అర్పించి, స్మారక సభ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బి. నరసింహారావు, అలువాల నరేష్ మాట్లాడుతూ... విద్య రంగ సమస్యలపై, విద్యార్థుల హక్కుల కోసం, శాస్త్రీయ విద్య,సమానత్వ సమాజ స్థాపన ధ్యేయంగా జరిగిన విద్యార్థి ఉద్యమంలో ప్రాణాలర్పించిన విప్లవ విద్యార్థి అమరవీరుల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య వ్యవస్థను ప్రైవేటు, కార్పొరేట్, పెట్టుబడిదారులకు అప్పజెప్పడం వలన నేడు విద్య రంగం పూర్తిగా వ్యాపారమయంగా మారి, పేదలకు అందని పరిస్థితి నెలకొందని అన్నారు. కేంద్రంలో మోడీ అనుసరిస్తున్న విద్యా కాషాయకరణ, మతోన్మాద ఫాసిజం వలన దేశ లౌకిక వ్యవస్థ, పౌరుల ప్రజాస్వామిక హక్కులు ప్రమాదంలో పడుతున్నాయన్నారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి నేటికీ విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా




విద్యారంగ అభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తున్నాడని తెలిపారు. దేశంలో నరేంద్ర మోడీ మత గణన చేస్తుంటే రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కులగణన చేపడుతు విద్యార్థులను ,అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని తీవ్రంగా ఆక్షేపించారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలపై పూర్తిస్థాయి గణన చేపట్టి, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారునేటి విద్యార్థులంతా విప్లవ విద్యార్థి అమరవీరులైన జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, దుస్సా చేరాలు, బొమ్మ సాంబయ్య రంగవల్లి మారోజు వీరన్న ల పోరాట స్ఫూర్తితో ఉద్యమించి ఉచితంగా నాణ్యతతో కూడిన శాస్త్రీయ,సమాన విద్యను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు పైండ్ల యాకయ్య, నాయకులు సురేష్, రాజు, రమేష్, నితిన్, అఖిల్, కృష్ణ, ప్రేమ్ కుమార్ ,సిద్ధార్థ, శ్వేత, అక్షర, మౌనిక, అఖిల, రమ్య, కావేరి, సంగీత ,అనూష తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని జన్మదిన వేడుకలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 11( తెలంగాణ పత్రిక)జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి సోమవారం జన్మదినోత్సవ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కలిసి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. అనంతరం వారి నివాసానికి వచ్చిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులతో కలిసి వారి నివాసం లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆమె అభివృద్ధిని ఆకాంక్షిస్తూ న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండారి నీలం రెడ్డి, జనుంపల్లి వెంకటేశ్వర్రెడ్డి,నాంపల్లి సుధాకర్ రెడ్డి, వంజరి ప్రవీణ్ , సురేందర్ రావు ,రాజేందర్ రెడ్డి, సంజీవరెడ్డి,దమ్మాయిగూడ మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, పాకాలరాజన్న,పెద్ది నాగరాజు,పెద్ది సీను డివిజన్ అధ్యక్షులు కేశెట్టి



ప్రసాద్, బలనర్సింహ, నాగేశ్వర్రెడ్డి టిఆర్ఎస్ నాయకులు గడ్డం రవి, తవిడబోయిన గిరిబాబు, వెంకటరెడ్డి,సత్తిరెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఫంక్షన్ హాల్ వినియోగంలోకి వచ్చేనా..!!

**- పేద, మధ్య తరగతి ప్రజలకు దూరం అవుతున్న ఫంక్షన్ హాల్**

**- గతంలో ఫంక్షన్ హాల్ నిర్మాణానికి తీవ్రంగా ప్రయత్నించిన మహిళా ప్రజాప్రతినిధి**

**- సరైన వసతులు లేక ఇబ్బందుల పాలవుతున్న పేద ప్రజలు**

**- పేదప్రజలకు పెళ్లిళ్లకు అద్దెల భారం**

**- జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి, అందుబాటులోకి తేవాలని కోరుతున్న గ్రామస్తులు**

కుకునూరుపల్లి, నవంబర్ 11,(తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి మండల కేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రభుత్వ ఫంక్షన్ హాల్ సరైన వసతులు లేక ప్రజలకు వినియోగంకాకుండా పోయింది. ఒక మహిళా ప్రజాప్రతినిధి తీవ్ర ఒత్తిడితో నాటి ఆర్థిక మంత్రి హరీష్ రావు సహకారంతో దాదాపు 90లక్షల రూపాయల ప్రజాధనంతో ఈ ఫంక్షన్ హాల్ నిర్మాణం జరిగింది. మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్ ఉన్నప్పటికీ పేద, మధ్యతరగతి ప్రజలు



ఇందులో సరైన సదుపాయాలు లేక ప్రైవేటు ఫంక్షన్ హాళ్ళలో పెళ్లిళు జరుపుకుంటున్నారు. 90లక్షల రూపాయలతో నిర్మించబడ్డ ఈ ఫంక్షన్ హాల్ సరియైన వంట సామాగ్రి, ఇతర నిర్వహణ సదుపాయాలు లేకపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇది పాలకుల వైఫల్యమా లేక అధికారుల వైఫల్యమా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇన్ని లక్షలు పెట్టి నిర్మించిన ప్రభుత్వ ఫంక్షన్ హాల్ నిరుపయోగంగా ఉండిపోవడంతో ప్రజా ధనం వృథా అయిపోయిందని గ్రామ ప్రజలు విస్మయానికి గురి అవుతున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు లేక, ఇబ్బంది పడ్తున్న గ్రామ ప్రజలకు అధికారులు అయినా తమకు ఆపన్న హస్తాలు అందించి నిరూపయోగంలో ఉన్న ప్రభుత్వ ఫంక్షన్ హాల్ ను ఉపయోగంలోకి తెచ్చి ప్రైవేటు ఫంక్షన్ హాళ్ళ ఫీజుల బెడద నుండి అధికారులు కాపాడుతారేమోనని ప్రజలు వేయి కన్నులతో ఎదురు చూస్తున్నారు.

# దుర్గ మల్లేశ్వర సత్యనారాయణపురం ముఖద్వారం ప్రారంభం, తుంగతుర్తి రవి

నర్సంపేట నవంబర్ 11( తెలంగాణ పత్రిక ప్రతినిధి) జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సాయిరెడ్డిపల్లి గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో జాతీయ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. యాదగిరి వారి ఆధ్వర్యంలో కొన్ని పండ్ల మొక్కలు పూల మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధం చదువు ఒకటే అన్నారు మంచి వాతావరణం అందించడానికి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. అట్లాగే స్వాతంత్ర్య సమరయోధులు భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రివర్యులు భారతరత్న శ్రీ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా



ఆ మహనీయునికి వన ప్రేమికుడు సమ్మయ్య ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. వివేక్ కే. వెంకటేశ్వర్లు ఏ. గీత మరియు అంగన్వాడి టీచర్ సునీత విద్యార్థులు పాల్గొన్నారు

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి, కార్యవర్గ సభ్యుల ఎన్నిక



వేములవాడ. తెలంగాణ పత్రిక. నవంబర్ 11. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధికార ప్రతినిధి గా కోరుట్ల రమేష్, కార్యవర్గ సభ్యులు గా గాజుల మోహన్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్బంగా రాజన్న సిరిసిల్ల బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు మ్యాకల పర్శరాములు మాట్లాడుతూ బీసీ ల కు విద్య, ఉద్యోగాల్లో, జరుగుతున్న అన్యాయాన్ని ప్రతి ఒక్కరు ప్రశ్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బిల్లా వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శి భైరవేణి గోపి గౌడ్, జిల్లా కార్యదర్శులు ఎడ్ల నరేందర్, సిలువేణి మల్లేశం, బీసీ సంఘం నాయకులు అరుణ్ తేజ చారి, పెద్దోళ్ల బాలయ్య, షార్పొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలు కొనసాగిస్తాం...

- మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందిబి
- విద్యా వ్యవస్థను బలోపేతం చేసి,మత సామ్రస్యత కోసం పోరాడిన గొప్ప మహనీయుడు బిమౌలానా అబ్దుల్ కలాం ఆజాద్
- పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు హనుమా%శీ%డ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి





పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)బీతొర్రూర్ పట్టణంలోని తెలంగాణ మైనారిటీ సాంఘిక సంక్షేమ పాఠశాలలో,స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ కేంద్రమంత్రి %ఱ%భారతరత్న మౌలానా అబ్దుల్ కలా%శీ% ఆజాద్ ?????? వ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని,మహనీయునికి ఘనంగా పుష్పాంజలి ఘటించి, జాతీయ విద్య, మైనారిటీల సంక్షేమ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు హనుమా%శీ%డ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డిమాట్లాడుతూ....భారత స్వాతంత్రం కోసం,దేశ భవిష్యత్తు కోసం,త్యాగాలు చేసిన మహనీయుల జీవితాలు చిరస్మరణీయమని,విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి, భావితరాలకు మార్గదర్శకుడిగా,ప్రపంచ దేశాలకు భారతదేశం దీటుగా ఉండేలా 60ఏళ్ల క్రితమే విద్యారంగాన్ని పటిష్టం చేసిన గొప్ప విజినరీ పర్సన్, జాతి గర్వించదగ్గ గొప్ప నాయకుడు మౌలానా అబ్దుల్ కలాం అని ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి అన్నారు,మత సామ్రాస్యం కోసం దేశంలో గొప్ప వియుత్నమైన రీతిలో పోరాటం చేసిన మహనీయుడు అని,మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని,మైనార్టీల ఆర్థిక ప్రమాణాలు పెంచడం లక్ష్యంగా ప్రభుత్వం భవిష్యత్తులో అనేక సంక్షేమాలను అమలు చేయబోతుందని,మహనీయుల ఆశయాలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పాఠశాల సిబ్బంది, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా తరలిస్తున్న నలుగురి అరెస్ట్

**-రెండు బైక్ లు స్వాధీనం**



హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)శాయంపేట మండలం సూర్య నాయక్ తండా శివారులో తెల్లవారు జామున రూట్ వాచ్ లో భాగంగా తనిఖీలు నిర్వహిస్తుండగా.., అక్రమంగా గుడుంబా తరలిస్తున్న నలుగురిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. వివరాలు కి వెళ్తే.. సూర్యనాయక్ తండా కు చెందిన మాలోత్ కొమురయ్య తండ్రి తుల్జా, మాలోత్ సమ్మక్క భర్త కొమురయ్య, జర్పుల రవీందర్ తండ్రి లచ్చు, జర్పుల కవిత భర్త రవీందర్ అనే నలుగురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రెండు బైక్ లు (48) లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ రూట్ వాచ్ లో ఎక్సైజ్ ఎస్సై జ్యోతి, కానిస్టేబుల్ అఖిల్ కుమార్ పాల్గొన్నారు.

## దుర్గ మల్లేశ్వర సత్యనారాయణపురం ముఖద్వారం ప్రారంభం, తుంగతుర్తి రవి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పర్వతపూర్ లోని సత్యనారాయణపురం రోడ్ నెంబర్ 12 లో గల దుర్గ మల్లేశ్వర స్వామి అలయ సత్యనారాయణపురం ముఖద్వార ప్రారంభోత్సవ కార్యక్రమానికి దాత బోడిగె ఉదయ్ రాజ్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి,మేయర్ , డిప్యూటీ మేయర్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, బోడిగె రాందాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ పిడిఎస్ రైస్ పట్టుకున్న పోలీసులు



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక నవంబర్ 11 తంగళ్ళపల్లి మండలం రామన్న పల్లె గ్రామంలో తంగళ్ళపల్లి ఎస్సై బి.రామ్మోహన్ ఆదేశాల మేరకు తంగళ్ళపల్లి పోలీసులు దాడులు నిర్వహించే క్రమంలో రామన్నపల్లి గ్రామంలో నివసిస్తున్న గంగెద్దుల మల్లయ్య ఇంటిలో అక్రమ పిడిఎస్ రైస్ నిల్వ ఉన్నాయని ఖచ్చితమైన సమాచారంతో సోదా నిర్వహించగా ఇంట్లో నిల్వ ఉంచిన 12 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఇట్టి సోదాల కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ ప్రశాంత్ గౌడ్, రామ్మోహన్ లు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోల్లు వేగవంతం చేయాలని

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 11. తెలంగాణ పత్రిక సోమవారం మినీ సమావేశ మందిరంలో పౌరసరఫరాలు, మార్కెటింగ్, తదితర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, కొనుగోళ్లు చేసిన ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీలు త్వరగా చేయాలని తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కొనుగోలు చేసిన ధాన్యం నకు త్వరగా చెల్లింపులు జరిగేలా చూడాలని తెలిపారు. టార్పాలిన్, గోనె సంచులు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నకు వచ్చిన ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో పత్తి కొనుగోళ్లు ప్రారంభం అయ్యా యని జిల్లా మార్కెటింగ్ అధికారిణి పి.రమ్య తెలిపారు. అలాగే సోయా పంట కొనుగోళ్లు కూడా ప్రారంభించడం జరిగిందని మార్క్ ఫెడ్ ఇన్చార్జి జిల్లా మేనేజర్ మహేష్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహా రావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, డి. పి. ఎం. రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం



వేములవాడ.తెలంగాణ పత్రిక.నవంబర్ 11. వేములవాడ పట్టణం లో నందీశ్వరా బంకెట్ హాల్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. బీసీ ల కు విద్య, ఉద్యోగాల్లో, రాజకీయ ల్లో జరుగుతున్న అన్యాయాన్ని గ్రామ గ్రామాల్లో బీసీ ల ను చైతన్యపరిచి బీసీ ఉద్యమం చేపట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రానున్న పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టి బీసీ బీసీ లకు విద్య, ఉద్యోగాల్లో, చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. త్వరలోనే మండల, గ్రామ కమిటీ లు వేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు బిల్లా వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శి భైరగోని గోపిగౌడ్, జిల్లా కార్యదర్శులు ఎడ్ల నరేందర్, సిలువేణి మల్లేశం, అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, జిల్లా నాయకులు అరుణ్ తేజ చారి,గాజుల మోహన్, పెద్దోళ్ల బాలు, షార్పొద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## దేవునూరు ముప్పారం శివారు రైతుల భూములకు హద్దుల నిర్ణయం



ధర్మసాగర్ నవంబర్ 11 ( తెలంగాణ పత్రిక): గత 20 సంవత్సరాలుగా ముప్పారం శివారులో గల రైతుల భూమిని అటవీ శాఖ వారు తమ ఆధీనంలో కలదంటూ అటవీ భూముల పరిరక్షణ తమ విధి అని రైతుల భూములను గత 20 సంవత్సరాలుగా సాగు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తూ వారిపై కేసులు పెట్టడం జరిగింది. కోర్టు ఆదేశాలతో జిల్లా కలెక్టర్ చొరవతో సర్వే నెంబర్ 213,214,215 ,216లో గల భూమిని సోమవారం రెవెన్యూ అధికారుల సమక్షంలో సర్వే నిర్వహించి రైతుల భూములకు హద్దులు నిర్ణయించడమైనది. ఎన్నో నాళ్ళ రైతుల హద్దుల భూ సమస్య అధికారులు తీర్చినందుకు రైతులు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ తాసిల్దార్ జి సదానందం ఆర్ ఐ అనిత ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి బిక్షపతి డి ఎఫ్ ఆర్ ఓ మోహన్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రతన్ లాల్ స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్టూడెంట్స్ కు టై-బెల్టులు వితరణ..



( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 11: మండల కేంద్రం ఇనుగుర్తి హైస్కూల్ బాలబాలికలకు అదే పాఠశాలలో 1981-82 10వ,తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సోమవారం బెల్ట్ లు వితరణ చేశారు. అనంతరం బిస్కెట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఎంఈఓ. రూపారాణి గారు, ఫిజికల్ డైరెక్టర్స్ కొమ్ము రాజేందర్,ప్రణయ్,యాకయ్య పూర్వ విద్యార్థులు వద్దిరాజు మోహన్,దార్ల రామ్మూర్తి,బత్తిని రాములు గౌడ్,గంజి తిరుపతిరెడ్డి,రామగిరి వెంకటేశ్వర్లు, రాజిరెడ్డి,సంగ శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యువత కొరకు నూతన శిక్షణ కేంద్రం

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





నస్పూర్, నవంబర్ 11, తెలంగాణ పత్రిక: జిల్లాలోని నిరుద్యోగ యువత కొరకు నూతన ఉపాధి కల్పన, శిక్షణ శాఖ అధునాతన శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ మున్సిపల్ పరిధిలో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తో కలిసి నూతన ఉపాధి కల్పన, శిక్షణ శాఖ అధునాతన శిక్షణ కేంద్రం భవన నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు పారిశ్రామిక రంగంలో వివిధ రకాల కోర్సులను అందించి నైపుణ్యత పెంపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, సంబంధిత అధికారులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## రంగవల్లి విజ్ఞాన కేంద్రంను ఉపయోగించుకోవాలి...

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



వేములవాడ, తెలంగాణ పత్రిక నవంబర్ 11:కామ్రేడ్ రంగవల్లి జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన రంగవల్లి విజ్ఞాన కేంద్రంను ప్రజలు ఉపయోగించుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.సోమవారం వేములవాడ నంది కమాన్ వద్ద నిర్మించిన రంగవల్లి విజ్ఞాన కేంద్రం ను ప్రభుత్వ విప్ శ్రీనివాస్, సిరిసిల్ల నియోజక వర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూనిఇం కాలం నుండి పోరాటం చేసిన గొప్ప మహిళ రంగవల్లి అని,దొరల పాలనకి వ్యతిరేకంగా పోరాటం చేశారు అని,రంగవల్లి అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. బూర్జువ, భూస్వాములకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసారు అని,సమాజంలో ఉన్న అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ, అదివాసి బిడ్డలకు అండగా నిలబడ్డారు అని అన్నారు.రంగవల్లి విద్యార్థి దశలోనే విద్యార్థి ఉద్యమాలలో పని చేశారు అని,ప్రగతి శీల సంఘంలో, విప్లవ పార్టీలో కొనసాగుతూ పేద ప్రజల కోసం అనేక పోరాటం చేసి గొప్ప వ్యక్తి రంగవల్లి అని అన్నారు

# అనుమతులు లేని కుళాయిలు ప్రధాన రహదారి ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి





ధర్మసాగర్ నవంబర్ 11(తెలంగాణ పత్రిక): అనుమతులు లేకుండా కుళాయిలు బిగిస్తూ ప్రధాన రహదారిని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ధర్మసాగర్ మండల కేంద్రంలోని 10 వ వార్డు స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ ప్రధాన రహదారి 10 వ వార్డు లో 5 వ తేదీన నల్లా రిపేరు ఉందని చల్లా శ్రీనివాస్ రెడ్డి బీటీ రోడ్డును ధ్వంసం చేశారు. స్థానికులు ఏమిటి అని అడగగా నల్లా రిపేర్ అని చెప్పారు. తదుపరి రోజు నల్లా వాల్ కోసం రోడ్డు మధ్యలో ప్రొక్లైన్ తో పెద్ద బిలం చేశారు. అనుమానం వచ్చిన స్థానికులు ఇది దేనికోసమని అడగగా వాల్ కోసం అని చెప్పారు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి పనిని ఆపి మీకు ఏమీ అనుమతులు ఉన్నాయి అని అడగగా వారు పని ఆపి వెళ్లిపోయారు. వెంటనే నల్ల కనెక్షన్ కోసం చల్లా శ్రీనివాస్ రెడ్డి తమ చుట్టూ పక్కా ఇండ్ల మొత్తం 6 గురు సభ్యుల పేరిట డబ్బు చెల్లించి రసీదులు తీసుకున్నారు. శనివారం రాత్రి 11 గంటల సమయంలో మరల ఆరు నల్లాలకు ఇద్దరు గ్రామ పంచాయతీ సిబ్బంది నల్లా కనెక్షన్లను ఇస్తుండగా స్థానికులు అడ్డుకోగా వారిని నల్లా యజమాని బూతు మాటలు తిడుతూ దుర్భాషలాడాడని స్థానిక మహిళా ఒకరు ఆవేదన వ్యక్తం చేశారు. అదే రాత్రి గ్రామపంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా వాళ్లకు పర్మిషన్లు ఉన్నాయని సమాధానం ఇచ్చారు. ముందుగా ఏ అనుమతులు లేకుండా రోడ్డుని ధ్వంసం చేసి గ్రామపంచాయతీ పర్మిషన్ తీసుకోకుండా తమ ఇష్టారాజ్యంగా కొందరు వ్యవహరిస్తున్నారని వారికి మద్దతుగా గ్రామపంచాయతీ సిబ్బంది కూడా సహకరిస్తున్నారని ఇదెక్కడి న్యాయమని సాధారణ ప్రజలకైతే ఒక నల్ల పర్మిషన్ తీసుకోవడానికి కనీసం వారం రోజుల నుండి పది రోజులు పడుతుందని అధికారం ఉందని కొందరు అధికార దుర్వినియోగం చేస్తే చూస్తూ ఊరుకోలేమని అందరికీ సమన్యాయం చేసేలా ఇంకొకసారి ఇలాంటి ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే పనులు చేయకుండా ఆర్ అండ్ బి గ్రామపంచాయతీ ఉన్నతాధికారులు అలా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు







నిర్మల్ జిల్లా ప్రతినిధి–నవంబర్–11–తెలంగాణ పత్రిక:– భారతరత్న, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఇతర జిల్లా అధికారులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశానికి అందించిన సేవలను వక్తలు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. 11 ఏళ్లు విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించి, జాతీయ విద్యా విధానం అమలు చేశారన్నారు. రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా, రాజకీయవేత్తగా అనేక సేవలందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి అబుల్ కలాం ఆజాద్ అని కీర్తించారు. ఆయన మైనార్టీ వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను సైతం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ద్వారా భవిష్యత్ తరాలకు మహనీయుల చరిత్రను అందించిన వారిమవుతామన్నారు. సేవలకు గుర్తింపుగా అబుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం నవంబర్ 11వ తేదీన ప్రభుత్వం జాతీయ విద్యాదినోత్సవం నిర్వహిస్తోందని అన్నారు. మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా జిల్లాలోని పాఠశాలల్లో వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించడంతోపాటు విజేతలకు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను మైనార్టీలు సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, సిపిఓ జీవరత్నం, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రాంగోపాల్, మెప్మా పీడీ సుభాష్, మైనారిటీ సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు మండల కేంద్రంలో నేటికీ ప్రారంభానికి నోచుకోని కొనుగోలు కేంద్రాలు

**- అవస్థలు పడుతున్న రైతులు, పట్టించుకోని ప్రభుత్వం, అధికారులు**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :– నవంబర్ 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– గూడూరు మండల కేంద్రంలో, నేటికీ కొనుగోలు కేంద్రాలు ఏ ఒక్కటి ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడంతో, మండల కేంద్రం, పరిధిలోని వివిధ గ్రామాల రైతులు నానావస్థలకు గురి అవుతున్నారు. వరిని కోసి, వడ్లను రోడ్లపై పోసి, వచ్చిరాని మబ్బులకు రైతులు భయపడి, వడ్లను నేర్పడం దగ్గరికి చేయడం, అనుదినం పరిపాటిగా మారింది. ఏ క్షణాన వర్షం పడుతుందో అని క్షణం క్షణం, భయం భయంతో. బిక్కుబిక్కుమంటున్న రైతులు. నేటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకుండా తాత్సారం చేస్తున్న ప్రభుత్వ అధికారులు, చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న ఉన్నతాధికారుల యంత్రాంగం. దీనిపై నేటికీ అధికారులకు దిశ నిర్దేశం చేయని, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ స్థానిక శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ లు అని, పలు విమర్శలు చేస్తున్నరాజకీయ నాయకులు,విశ్లేషకులు, గూడూరు మండల ప్రజలు. ఇప్పటికైనా తక్షణమే స్పందించి గూడూరు మండల కేంద్రంలో యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, రైతుల వద్దనున్న వరి ధాన్యాన్ని, త్వరితగతిన కాంటాలు పెట్టే విధంగా, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ చొరవ తీసుకొని, రైతులు అవస్థలు పడకుండా అన్ని విధాలుగా ఆదుకోవాలని గూడూరు మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# ఘనంగా శివ భక్త మార్కండేయ పూజలు



గంగాధర తెలంగాణ పత్రిక అక్టోబర్ 11: గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయంలో ఘనంగా గణపతి పూజ, రుద్రాభిషేకం, పాల పంచామృతంతో అభిషేకం, పూజలు శ్రీపతి నరసయ్య పురోహితులు ఆధ్వర్యంలో జరిపించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు రాస్తారోకో...



తెలంగాణ పత్రిక నవంబర్ 11 చిన్న శంకరంపేట కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి గత ఇరవై రోజులు అవుతున్న ధాన్యాన్ని తూకం వేసి కొనుగోలు చేయకపోవడంతో నిరసిస్తూ రైతులు సోమవారం మండలంలోని గవ్వలపల్లి చౌరస్తా చేగుంట – మెదక్ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. గంటపాటు రాస్తారోకోతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. రైతులు సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. చౌరస్తా వద్ద రాస్తారోకో చేస్తున్న రైతులకు మద్దతుగా ధర్నా రాస్తారోకో లో చిన్న శంకరంపేట బిజెపి మండల పార్టీ నాయకులు రైతులకు సంఘీభావం తెలిపి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు పోగుల రాజు మాట్లాడుతూ. మండలంలో ఎక్కడ కూడా సన్న రకం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులే దళారుల అవతారం ఎత్తి ధాన్యాన్ని తక్కువ ధరకే కొంటున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సన్న వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సన్న రకం ధాన్యానికి 500 బోనస్ ఇచ్చి ధాన్యాన్ని వరి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల పండించిన చివరి గింజవరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చి కొనుగోలు చేయక రైతులు నష్టపోతున్నారని అన్నారు. గత ఇరవై రోజుల నుండి రైతులు అరిగోసపడుతుంటే అధికారులకు ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా తుంగలో తొక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా ఇవ్వకుండా రైతులను మోసం చేసిందని రైతులు కష్టాలు ఇబ్బందులు పట్టించుకోకుండా రైతు వ్యతిరేక ప్రభుత్వంగా ఉందని ఆయన ఆరోపించారు రైతులుకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు.సంఘటన స్థలానికి శంకరంపేట పోలీసులు వచ్చి సివిల్ సప్లై అధికారులతో మాట్లాడటంతో ధర్నాను విరమించారు. ఈకార్యక్రమంలో నాయకులు నరేందర్, సురేష్ గౌడ్, నాగరాజు, శ్యామ్, శంకర్, రాజు కుమార్ మధు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులకు పరిహారం వెంటనే చెల్లించాలి





**- సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 11, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లాలో నిర్మించిన మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు రావల్సిన పరిహారం వెంటనే అందజేయాలని సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భూనిర్వాసితులు పలువురు మాట్లాడుతూ నిర్వాసితులకు రావల్సిన ఆర్అండ్ఆర్ ప్యాకేజీలు, డబుల్ బెడ్రూం ఇల్లు రిజిస్ట్రేషన్, ప్లాట్ల రిజిస్ట్రేషన్ వంటి సమస్యలను కలెక్టర్ కు తెలియజేయడం జరిగిందన్నారు. నిర్వాసితులను గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీకి తరలించి నాలుగు సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు స్మశాన వాటిక నిర్మాణం చేపట్టలేదని, వెంటనే స్మశాన వాటిక నిర్మాణం చేపట్టాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం వెంటనే మల్లన్న సాగర్ నిర్వాసితులకు రావల్సిన పరిహారాలను చెల్లించని యెడల కలెక్టర్ కార్యాలయంలో ధర్నాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సజ్జని కుమారి, సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు గూడెం పద్మా, గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగు కృష్ణ మల్లన్న సాగర్ భూ నిర్వాసితులు పాల్గొన్నారు

# నాగలింగేశ్వర స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**- ఆలయ కమిటీ చైర్మన్ - కేసర్ల సంజీవరెడ్డి**

ఎలిగేడు, నవంబర్11, (తెలంగాణ పత్రిక)– ఎలిగేడు మండల్ రాములపల్లి గ్రామంలోని శ్రీ నాగ లింగేశ్వర స్వామి ఆలయంలో, కార్తీక పౌర్ణమి శుక్రవారం రోజున సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు జరుపబడును అని ఆలయ కమిటీ చైర్మన్ కేసర్ల సంజీవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు నవంబర్ 15వ తేదీన శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొనే భక్తులు ఆలయ కమిటీ వారికి తెలియజేసి పేరు నమోదు చేసుకోవాలని పాల్గొనే భక్తులకు పూజకు కావలసిన సామాగ్రిని కలశం, మంగళహారతులు, బోరు తీయని కొబ్బరికాయ, పూజ సంబంధించిన బియ్యం, ఐదు కొబ్బరికాయలు, ఈ ఐదు వస్తువులు భక్తులు వెంట తెచ్చుకోవాలని కోరారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

నస్పూర్ కలెక్టరేట్, నవంబర్ 11, తెలంగాణ పత్రిక: ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్‌రావు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కోటపల్లి మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన చల్ల సత్తయ్య తనకు ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్డ్ భూమిని తనకు తెలియకుండా అక్రమంగా పట్టా మార్చుకుని రుణమాఫీ పొందిన విషయంపై సమగ విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నెన్నాల మండలం మెట్‌పల్లి గ్రామానికి చెందిన దుగుట వెంకటస్వామి తనకు గ్రామ శివారులో భూమి ఉందని, కొంతమంది అక్రమంగా తప్పుడు పత్రాలు సృష్టించి రైతుబంధు డబ్బులు పొందారని, ఈ విషయంపై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలానికి చెందిన వసుంధర మండల సమాఖ్య సభ్యులు జన్నారం ఆర్.టి.సి. బస్టాండ్ సమీపంలో గల ప్రభుత్వ భూమిలో అమ్మ క్యాంటీన్ నిర్వహించుకునేందుకు అనుమతించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం లంబడితండా (33) గ్రామానికి చెందిన బానోత్ ఈశ్వరి, కున్సోత్ మోతి, అజ్మీర రాజిలి, అజ్మీర జమున తమకు బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి శివారులో భూమి ఉందని, కె.కె.2 ఓపెన్ కాస్ట్ సర్వే సమయంలో తమ భూమి సర్వే చేయలేదని, ప్రస్తుతం సింగరేణి సంస్థ పైప్‌లైన్ వేయడంతో పంట నష్టం జరుగుతుందని, ఈ విషయమై తగు విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన ముత్యం మొగిలి తాను రిజిస్టర్ డాక్యుమెంట్ ద్వారా కొనుగోలు చేసిన భూమి ధరణి పోర్టల్‌లో తనకు విక్రయించిన వారి పేరిట చూపుతోందని, దీనిని అవకాశంగా తీసుకొని అతని కుమారుడు విరాసత్ చేయించుకున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. పి.డి.ఎస్.యు. విద్యార్థి సంఘం ప్రతినిధులు వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు, వార్డెన్లకు బయోమెట్రిక్ విధానం అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విద్యా దినోత్సవం...



రాయికల్ నవంబర్ 11(తెలంగాణ ప్రతిక):రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో లిజాతీయ విద్యా దినోత్సవం (నేషనల్ ఎడ్యుకేషన్ డే)ఘనంగా నిర్వహించారు.విద్యార్థినీ విద్యార్థులు అందరూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలను తమ తోటి విద్యార్థులకు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 11 న జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటారు . 1947 ఆగస్టు 15 నుండి ఫిబ్రవరి 2, 1958 వరకు పనిచేసిన స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రి “మౌలానా అబుల్ కలాం ఆజాద్” జయంతిని పురస్కరించుకుని ఈ రోజు ఆయన చేసిన అమూల్యమైన కృషికి నివాళులు అర్పిస్తూ, ఆయన చేసిన ముఖ్యమైన పాత్రను గుర్తుచేసుకుందాం. విద్య యొక్క ప్రాముఖ్యతను మనకు బోధిస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ మరియు ఉపాధ్యాయులు మహేష్, రంజిత్ , షారు, సంజన,శృతి, రజిత , ఇందుజా, స్రవంతి ,మనీషా, మమత, మాధవి తదితరులు పాల్గొన్నారు